సమావేశము - III
వాల్యూం - I
నెం. 7

వెల : రూ. 48-50
31 జూలై, 2024
బుధవారం

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభా సమక్షంలో ఉంచే పత్రాలు | ... | 01 |
| 2. | ప్రభుత్వ బిల్లులు : | ... | 01 |
| | 1. 2024, తెలంగాణ సివిల్ న్యాయస్థానాల ( సవరణ) బిల్లు | ... | 01 |
| | 2. 2024, తెలంగాణ శాసనముల (సంక్షిప్త పదముల మార్పు) బిల్లు | ... | 01 |
| | 3. 2024, తెలంగాణ ద్రవ్య వినిమయ బిల్లు ( నెం.2) | ... | 02 |
| | (2024 సంవత్సరపు ఎల్.ఎ. బిల్లు నెం.5) | | |
| 3. | వాయిదా ప్రతిపాదన | ... | 60 |

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహా చార్యులు |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. శ్రీనివాసులు<br>శ్రీమతి ఎస్. నాగమణి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి బి. ప్రమీల<br>శ్రీ ఎమ్. రఘుమారెడ్డి<br>శ్రీ ఎ. సుధాకర్<br>శ్రీ పి. శ్రీనివాస్<br>శ్రీమతి ఎ. పద్మాసిని<br>శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ<br>శ్రీ ఎన్. సుజిత్ కుమార్<br>శ్రీ కె. భాస్కర శ్రీనివాస్<br>శ్రీ సి.కె. వినోద్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ జి. రాజేశ్వర రెడ్డి |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (3వ శాసన సభ)

## (మూడవ సమావేశం – ఏడవ రోజు)

**బుధవారం, జూలై 31, 2024**

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**PAPERS LAID ON THE TABLE:**

**MR. SPEAKER**:- All the papers laid on the Table of the House.

1) A copy of the 7th Annual Report of the Telangana State Renewable Energy Development Corporation Limited, for the Year, 2020-21, as required under Section 394 of the Companies Act, 2013.

2) A copy in each of the 1st and 2nd Annual Reports of the Telangana State Handicrafts Development Corporation Limited, for the Years, 2015-2016 and 2016-2017 respectively, as required under Section 395 (1) (b) of the Companies Act, 2013, along with reasons for delay.

**GOVERNMENT BILLS**

**1. THE TELANGANA CIVIL COURTS (AMENDMENT) BILL, 2024.**

**MR.SPEAKER**:- I request the Minister for Legislative Affairs, on behalf of the Chief Minister, to move the Motion for leave to introduce the Telangana Civil Courts (Amendment) Bill, 2024.

**SRI D.SRIDHAR BABU**:- **(MINISTER FOR INORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER)** Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Civil Courts (Amendment) Bill, 2024."

**MR. SPEAKER**:- Motion moved. The question is:

"That the leave be granted to introduce the Telangana Civil Courts (Amendment) Bill, 2024."

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced

**2. THE TELANGANA LAWS (CHANGE OF ACRONYMS) BILL, 2024.**

**MR. SPEAKER**:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion for leave to introduce the Telangana Laws (Change of Acronyms) Bill, 2024.

**SRI D.SRIDHAR BABU**:- **(MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS)**

**(DEPUTIZING THE CHIEF MINISTER)** Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Laws (Change of Acronyms) Bill, 2024."

**MR. SPEAKER**:- Motion moved. The Question is:

"That the leave be granted to introduce the Telangana Laws (Change of Acronyms) Bill, 2024."

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

3. **THE TELANGANA APPROPRIATION (NO. 2) BILL, 2024 (L.A. BILL NO. 5 OF 2024)**

**MR. SPEAKER**:- I request the Deputy Chief Minister to introduce the Telangana Appropriation (No. 2) Bill, 2024.

**SRI MALLU BHATTI VIKRAMARKA, DEPUTY CHIEF MINISTER (FINANCE & PLANNING, ENERGY)**:- Speaker Sir, I beg to move:

"That the leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2024."

**MR. SPEAKER**:- Motion moved. The Question is:

"That the leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2024."

Those who are for the Motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

**MR. SPEAKER:-** I shall now request the Deputy Chief Minister to move the Motion for taking into Consideration the Telangana Appropriation (No.2) Bill, 2024.

**SRI MALLU BHATTI VIKRAMARKA, DEPUTY CHIEF MINISTER (FINANCE & PLANNING, ENERGY)**:- Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2024 be taken into Consideration".

**MR. SPEAKER**:- Motion moved. Now, discussion on the Consideration of the Bill.

**శ్రీ కె.తారక రామారావు (సిరిసిల్ల)**:- అధ్యక్షా, ముందుగా అప్రాప్రియేషన్ బిల్లుపై ప్రసంగించేందుకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు. మొదటిసారిగా ప్రతిపక్షనాయకుడిగా అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడుతున్నాను కాబట్టి, దయచేసి తమరు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ముందుగా పదేళ్ళ తెలంగాణ గురించి ప్రస్తావించే ముందు, పదేళ్ళ ముందున్న పరిస్థితులు కూడా ఒకసారి మననం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. 2014..,

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- (మైక్ లేకుండా) అధ్యక్షా, 1947లో ఉన్న పరిస్థితులను గుర్తు చేసుకోమనండి.

**శ్రీ కె.తారక రామారావు**:- అధ్యక్షా, 1947లో ఉన్న పరిస్థితులను గుర్తు చేసుకోమని అంటే చేసుకుంటాము. అంటే, మీలో మాట్లాడిన ప్రతి ఒక్కరూ రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారు. డెప్యూటీసిఎం కూడా చేస్తే ఎట్లా సార్? ట్రెజరీ బెంచెస్ నుండి ప్రతి సభ్యుడు మాట్లాడిన దాంట్లో గమనించింది ఏమిటంటే, గత ప్రభుత్వము, గత పదేళ్ళు గతం గతం అంటూ, పురావస్తు పరిశోధక శాఖ తవ్వినట్టు తవ్వుతూనే ఉన్నారు. మాకు కూడా తప్పదు. గౌరవనీయులు పెద్దలు భట్టి విక్రమార్క గారిని నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే, వారు ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. చక్కటి బడ్జెట్ వారు పెట్టామని అన్నారు. సంతోషం. అధ్యక్షా, వారు మరింత ఉన్నతిని సాధించాలని, తప్పకుండా ఆ కూర్చున్న కూర్చీలోంచి అవసరమైతే భవిష్యత్తులో ప్రక్క కూర్చీలోకి పోయే విధంగా, దేవుడు వారికి ఆ శక్తిని ఆ ఆశీర్వాదాన్ని ఇవ్వాలని మనసారా కోరుకుంటాను. మీరంటే నాకు ఆ గౌరవం ఉంది. మీరు ఇక్కడ కూడా చక్కగా అప్రాప్రియేషన్‌పై గతంలో కూడా

మాట్లాడారు. కాబట్టి వారికి అభినందనలు. పదేళ్ళ ముందు పరిస్థితులని నేను ఊరికే అనలేదు. ఎవరి మీదో విమర్శ చేయాలని కూడా చెప్పట్లేదు. ముఖ్యమంత్రి గారు కూడా మొన్న మాట్లాడినప్పుడు ఒక మాట అన్నారు. పదేళ్ళనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు జూన్ 4, 2014లో ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎట్లా ఉంది, ఒక అనిశ్చిత పరిస్థితి అని చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను.

ఆరోజుల్లో కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఒక ప్రజెంటేషన్ ఇచ్చి మరీ, ఒక కట్టె పట్టుకొని, అసలు తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ ఉండదని, మీరు దివాళ తీసిపోతారని, మొత్తం విద్యుత్పత్తి కేంద్రాలు అవతల ఉన్నాయని, మీరు ఏం చేస్తారు ఇక్కడ అంటూ, మొత్తం `చీకట్లతో నిండిపోతున్నది అనే విధంగా వారు మాట్లాడారు. ఇంకా కొంతమంది పెద్దలు మాట్లాడుతూ, ఈ రాష్ట్రానికి పెట్టుబడులే రావు, ఉన్న పెట్టుబడులే పోతాయి, కొత్త పెట్టుబడులు తెలంగాణకు ఎక్కడి నుండి వస్తాయనే ధోరణిలో మాట్లాడారు. అలాగే, శాంతి భద్రత విషయంలో చాలామంది మాట్లాడారు. ఆంధ్ర, తెలంగాణకు గొడవలు అవుతాయని, హిందూ, ముస్లింలకు గొడవలు అవుతాయని, తిరిగి నక్సలైట్ల రాజ్యం వస్తుందని రకరకాలుగా భయపెడుతూ, ఈ రాష్ట్రంలో ఉండే మనందరికీ, ఇక్కడ ఉండే నాయకత్వానికి పరిపాలన చేసే సత్తా ఉందా అనే మాట కూడా మాట్లాడారు.

**10.10 ఉ.** తెలంగాణ వాళ్ళకు పరిపాలన సామర్థ్యం ఉందా అని మాట్లాడిన రోజులు ఉన్నాయి. మిత్రులు వెంకట్ రెడ్డి గారు, మిగతా చాలా మంది మిత్రులందరం కూడా ఉద్యమంలో ఉన్నాము. ఈ మాటలన్నీ మనం కూడా విన్నాం. మాకు సామర్థ్యం ఉందని ఈ రోజు గర్వంగా చెప్పవచ్చు. ఎందుకుంటే, మీరు సభకిచ్చిన Socio-Economic Outlookలో చాలా చక్కగా కొన్ని విషయాలు చెప్పారు. భట్టి విక్రమార్క గారు గతంలో నేనిక్కడ కూర్చున్న స్థానంలో కూర్చునప్పుడు వారు కూడా చక్కటి ప్రసంగం చేశారు. మార్చి 15, 2022న వారు ప్రతి సంవత్సరం సంపద బాగా సృష్టిస్తున్న రాష్ట్రం, సంపద బాగా పెరుగుతున్న రాష్ట్రం కూడా మనది అని మాట్లాడారు. 'ఈ దేశాన్ని కోనా అతలాకుతలం చేసినప్పటికీ రాష్ట్ర ఉత్పత్తిలో ఎక్కడ తగ్గుబాటుకు కారణం కాకుండా ఈ రాష్ట్ర ప్రజానికం, రైతాంగం, శ్రామికులు ఈ మహమ్మారి దాడికి పెద్ద ఎత్తున తట్టుకొని ఈ రాష్ట్ర ఉత్పత్తులను, సంపదను పెంచడం జరిగిందని' భట్టి విక్రమార్క గారు ఆనాడు ఇక్కడ కూర్చున్నప్పుడు చెప్పిన మాటలు ఇవి. అక్కడ కూర్చోగానే ఏమవుతుందో కానీ స్వరం మారిపోతుంది, మాట కూడా మారింది. అయినప్పటికీ వారు ఏమి చెప్పినా, ఈ బుక్ వారిచ్చినదే. Telangana Socio-Economic Outlook లో అన్ని విషయాలు చాలా చక్కగా వివరంగా చెప్పారు. గౌరవ కొత్త సభ్యులందరూ దీనిని చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. (ఈ సందర్భంలో ఆ పుస్తకాన్ని సభకు చూపించారు) బడ్జెట్ స్పీచ్‌లో ఏమి చెప్పినా వాస్తవాలు బయటపడ్డాయి. In page No.3 Sir, Despite economic hurdles,the state strategic sectors continue to contribute to its economic dynamism, this resilience is bolstered by proactive Government policies that attract investments, stimulate employment and foster innovation.ఇది తెలంగాణ రాష్ట్రం యొక్క అభివృద్ధి గురించి మీ ప్రభుత్వమే ఈ Socio Economic Outlook లో చెప్పిన మాట. దానితో పాటు In Pg.No.15 Telangana's Gross State Domestic Product at current prices is Rs.14.64 lakh crores 2014వ సంవత్సరంలో ఉన్న 4లక్షల కోట్ల నుంచి మనరాష్ట్రసంపద రూ.14లక్షల 65వేల కోట్లకు ఎదిగిందని చెప్పి వారిచ్చిన Socio Economic Outlook లో చెప్పారు. In 2023-24, the percapita income at current prices in Telangana isRs 3.47 lakhs which is Rs. 1.64 lakhs higher than the National Per capita Income in 2023-24 which makes it the largest state with the highest Per capita income in the entire country. ఇది కూడా వారే

చెప్పారు. దానితోపాటు ఇంకొక మాట కూడా చెప్పారు. Over the years, 2014లో భారత దేశానికి తెలంగాణ యొక్క జిడిపి కాంట్రిబ్యూషన్ కేవలం 4.1% ఉంటే ఈ రోజు వారిచ్చిన Socio Economic Outlook ప్రకారం Telangana accounted for 5% of GDP in 2023-24 అంటే 4.1% నుంచి 5% తెలంగాణ జిడిపి పెరిగిందని చెప్పారు. భారతదేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో, సాకుతున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రమున్నది. మొన్న మా మిత్రులు శ్రీధర్ బాబు Telangana is a contributing State అని చెప్పారు. We are economic engine అని వారు కూడా చాలా చక్కగా చెప్పారు. ఎందుకంటే, రాష్ట్రం యొక్కపురోగతి విషయంలో వాస్తవాలు బయట పెట్టినందుకు, వాస్తవాలు చెప్పినందుకు నేను వారిని మనసారా అభినందిస్తున్నాను.

ఒకటి వాస్తవం. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ ఈరోజు ఉజ్వల తెలంగాణగా ఎదుగుతున్నది అన్న మాట వాస్తవం. దీనిలో ఎవరికి రెండో అభిప్రాయం ఉండాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు అయిపోయాయి. ఇంకా నాలుగున్నర సంవత్సరాల పాటు చక్కగా కలిసి మెలిసి పని చేసుకునే అవకాశం ఉన్నది. నేను వారిని మనస్ఫూర్తిగా, నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నాను. వయస్సులో చిన్న వాడిని కావచ్చు కానీ, నేను వారిని అభినందిస్తున్నాను, ఎందుకంటే, ఈ రోజు ప్రజలు మీకు అవకాశమిచ్చారు, మాకు అక్కడ కూర్చోవడానికి పది సంవత్సరాలు అవకాశమిచ్చారు. ఆ తరువాత డిసెంబర్ 3వ తేది నాడు పది సంవత్సరాలు ప్రభుత్వమిచ్చిన ప్రజలకు శతదా, సర్వదా రుణపడి ఉంటాం, వారికి ధన్యవాదాలు అని చెప్పడం జరిగింది.

అదే విధంగా, ఈ రోజు ప్రజలు మాకు కొత్త పాత్రనిచ్చారు. ఒక నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా, ఒక కన్‌స్ట్రక్టివ్ అపోజిషన్‌గా ఈ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీగా తప్పకుండా ఈ రాష్ట్ర బాగును, ప్రజల బాగును కోరుతూ మీరు తీసుకునే ప్రతి నిర్ణయానికి మా మద్దతు, మా స్వాగతం ఉంటుంది. కన్‌స్ట్రక్టివ్ నిర్ణయాలను తప్పకుండా స్వాగతిస్తాము. ఈ రోజు మీరు స్కిల్ యూనివర్సిటీ బిల్లు తెస్తున్నారు. దాన్ని తప్పకుండా స్వాగతిస్తాము. అదే రకంగా నేను వారికి చేసే విజ్ఞప్తి ఎంటంటే, దయచేసి Let us not indulge in politics and curse our own State. కానీ వాస్తవంగా అప్రాప్రియేషన్ విషయానికి వస్తే చాలా మాటలు చెప్పారు. కానీ బడ్జెట్ చూస్తే ఈ రోజు ఏముంది అధ్యక్షా, శుష్కప్రియాలు–శూన్య హస్తాలు, గ్యారంటీలకు టాటా – లంకె బిందల వేట, డిక్లరేషన్లు డీలా – డైవర్షన్ల మేళా, హామీ పత్రాలకు పాతర – శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బంధాలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శిస్తే కేసులు, ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు, ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందేమో అభయహస్తం–ఓట్లు పడ్డంక శూన్యహస్తం, మేనిఫెస్టోలో అరచేతుల్లో స్వర్గం, బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు, ఆరు అబద్ధాలతో కేవలం పొద్దున లెస్తే బట్ట కాల్చి మీదేసే పనులు ఇందులో కనబడ్డాయి. ఈ రోజు వారన్నారు దీవాళా తీసిన రాష్ట్రం, రాష్ట్రం ఒక క్యాన్సర్ పేషంట్ మాదిరిగా, ఎయిడ్స్ పేషంట్ మాదిరిగా అని మాట్లాడారు. ఇది సరైన పద్ధతి కాదు. మా మీద కోపం ఉంటే మాట్లాడండి, విమర్శించండి ఇబ్బంది లేదు. కానీ, రాష్ట్రాన్ని కర్స్ చేయడమనేది మనకు మంచిది కాదు. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ ఈ రోజు ఉజ్వల తెలంగాణగా ఎదిగిన మాట వాస్తవం. దాన్ని మనందరం కూడా అభినందిద్దాం. పది సంవత్సరాల ప్రస్థానంలో ఈ రోజు స్వరాష్ట్రం సొంత కాళ్ళ మీద నిలబడింది. విఫల రాష్ట్రమవుతుందని శాపనార్థాలు పెట్టిన వారందరి శాపాలు తట్టుకొని సవాళ్ళను అధిగమించి ఈ రోజు తెలంగాణ ఒకవిజయవంతమైన రాష్ట్రంగా సిరిసంపదలతో, భారతదేశం భాగ్య రేఖలు మార్చే అగ్రగామి రాష్ట్రాల సరసన నిలబడి ఉండడం తెలంగాణ బిడ్డలుగా మనందరికీ గర్వకారణం.

అధ్యక్షా, ఈ రోజు కొన్ని ప్రచారాలు జరుగుతున్నాయి. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసిందని ప్రచారం

చేస్తున్నారు. ఆస్తులు దండిగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ఉన్నదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిజంగా కూడా దురదృష్టకరం. మీరు చేస్తున్న ప్రచారం శుద్ధ తప్పని నేను చెప్పడం లేదు అధ్యక్షా. మీ Socio-Economic Outlook కే చెబుతుంది. ముఖ్యమంత్రి గారు మరియు ఉప ముఖ్యమంత్రి గారి ముఖ చిత్రాన్ని వేసిన Socio-Economic Outlook కే మీరు చేస్తున్న ప్రచారం శుద్ధ తప్పని చెబుతుంది. మీరు మాటలతో మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అంకెలు అబద్ధాలు ఆడవు. ఇవి నా సొంత కవిత్వం కాదు, ప్రభుత్వం యొక్క లెక్కలు కాదు, ఆర్‌బిఐ మరియు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ యొక్క గణాంకాలు నిజాలను కూడా నిగ్గు తేలుస్తున్నాయి. అధ్యక్షా నేను ఈ రోజు మీ ముందు ప్రజెంట్ చేస్తున్నాను. Socio-Economic Outlook లోనే పక్క పక్క పేజీల్లోనే పరస్పర విరుద్ధమైన వాస్తవ పరిస్థితులు బయట పెడుతున్నాయి. మీరు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారు. కానీ సత్యాల మీద ముసుగులేయ్యడం అంత సులభం కాదు అధ్యక్షా.

అధ్యక్షా, ఇప్పుడు నేను మీకు రెండు మూడు విషయాలు చెప్పాలి. ఈ రోజు డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ పరంగా తీసుకుంటే భారత దేశంలోనే మీరిచ్చిన Socio-Economic Outlook లోనే స్పష్టంగా ఉంది. Telangana is the top State in the country with 74% ఇది నాది కాదు, డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్‌లో అగ్రభాగాన ఉన్నామని Socio-Economic Outlook లో మీరే చెప్పారు. ఆర్‌బిఐ లెక్కలను మీరే ఇందులో కోట్ చేశారు. అధ్యక్షా, తరువాత ఇంకొక మాట చెప్పారు. మీరు ఇంకొక మాట చెప్పారు. జీతాలకు పైసలు లేవు, అప్పులు తీర్చడానికి అప్పులు తెస్తున్నాము, వడ్డీల భారం కూడా ఎక్కువైంది అని మీరు చెప్పారు. కానీ వాస్తమేంటంటే అధ్యక్షా, There is something called as committed expenditure, కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ అంటే ఏంటంటే ఆర్థిక మంత్రి గారికి పూర్తిగా తెలుసు. తెలిసి కూడా వారు సభను తప్పు దోవ పట్టించారు. కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ అంటే salaries, pensions and interest payments. ఈ మూడు కలిపితే కమిటెడ్ ఎక్స్‌పెండీచర్. ఈ విషయంలో వారి దృష్టికి, గౌరవ సభ్యుల దృష్టికి నేను తీసుకొచ్చేది ఏమంటే మనము చాలా స్పష్టంగా భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే చాలా చక్కటి పరిస్థితుల్లో ఉన్న మాట వాస్తవం. మీ ముందు నేను ప్రజెంట్ చేస్తాను. ఇది మీ బుకే కాబట్టి మీ బుక్‌లో నుంచే చెబుతాను. కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ విషయానికి వస్తే మనం ఈ రోజు ఏ రాష్ట్రాల సరసన ఉన్నాము. State wise development expenditure లో మనం అగ్రభాగాన ఉన్నామని, 74% డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ మీద ఖర్చు పెడుతున్నామని మీరే చెబుతున్నారు. అదే విధంగా కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ మనకు, అంటే ఒక్క రూపాయలో మీరు జీతాభత్యాలు, పెన్షన్లు మరియు వడ్డి చెల్లింపులకు 0.47 పైసలు పోతే, మిగిలిన 53 పైసలు ప్రభుత్వానికి డెవలప్‌మెంట్ చేయడానికి లభ్యంగా ఉన్నాయనేది మిగతా కమిటెడ్ ఎక్స్‌పెండీచర్‌లో కనబడుతున్నది. అంటే ఓవరాలుగా తీసుకుంటే మనం ఎక్కడున్నాము, ఈ రోజు భారత దేశంలో కేరళ చూస్తే ఒక్క రూపాయలో 0.87 పైసలు, హరియానా ఒక్క రూపాయలో 0.81 పైసలు, పంజాబ్‌లో ఒక్క రూపాయలో 0.79 పైసలు జీతాభత్యాలు, పెన్షన్లు మరియు వడ్డి చెల్లింపులకు పోతుంది. వెస్ట్ బెంగాల్‌లో 0.69 పైసలు, తమిళనాడులో 0.62 పైసలు, ఆంధ్రప్రదేశ్‌లో 0.61 పైసలు, మొన్నటి దాకా వారు పాలించిన రాజస్థాన్‌లో 0.59 పోతుంది. దేశ సగటు 0.56 పైసలు ఉంది.

**10.20 ఉ.** మొత్తంగా రూపాయి ఆదాయం వస్తే అందులో 56 పైసలు సగటు జాతీయ ఆదాయం సగటు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ కానీ తెలంగాణ సగటు ఎంత? అత్యల్పంగా ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ టాప్4లో ఉంది. దీన్ని మీరు తిమ్మిని బమ్మిని చేసే కార్యక్రమం చేస్తామంటే కుదరదు. నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు మాకు జీతాల కోసం, వడ్డీల కోసం, పైసలు చాలడం లేదనే మాట

వారు మాట్లాడుతున్నారు. నేను వారికి ఒక మాట విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు చేశారని నేను చెప్పాను. 47 పేజిలో సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్‌లో మీరే చెప్పారు. హైయ్యర్ ఫిస్కల్ స్ట్రెస్ ఉంది 47 ఉంది. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ దానివల్ల ఫిస్కల్ స్ట్రెస్ ఉంది కానీ 44వ పేజీలో మీరు చెప్పిన మాటలో డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌లో తెలంగాణ టాప్ ఇన్ ద కంట్రీ 74శాతమని మీరే చెబుతున్నారు. What is right? కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ తక్కువ ఉంది అయినా ఎక్కువ ఫిస్కల్ స్ట్రెస్ ఉందని మీరు చెప్పిన మాట కరెక్టా ? లేదా డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ 74 శాతంతో భారతదేశంలో హయ్యస్ట్ ఉన్నామని చెప్పిన మాట కరెక్టా? మీరు చెప్పాలి. నేను ఇంకొక మాట చెబుతాను మనకు రెవెన్యూ రిసీట్స్ నాలుగు రకాలు ఉంటాయి. Let me tell the entire House, especially there are new Members in the House. State owned taxesలో భారతదేశంలో ఈ రోజు 84శాతం ఎస్.ఓ.టిర్ తో అగ్రభాగాన ఉన్న రాష్ట్రం మొదటి మూడులో ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఎవరి మీదనో ఆధారపడకుండా ఇంకెవరి మీదనో.. అంటే కేంద్రప్రభుత్వం ఇవ్వలేదనో, యూనియన్ బడ్జెటులో రాలేదనో మనం బిత్తర పోకుండా, మన బ్రహ్మాండమైన S.O.T.R 84 శాతం ఉంది. నాలుగు కంపోనెంట్స్ ఉంటాయి రెవెన్యూ రీసీట్స్‌లో. మొదటిది State owned Tax receipts, రెండవది సెంట్రల్‌లో మనకు వచ్చే షేర్, మూడవది Non-Tax Revenue receipts, నాలుగవది... ఇంకొకటి ఉంటుంది. నాలుగు ఉంటాయి. ఈ రోజు 2014వ సంవత్సరంలో రెవెన్యూ రిసీట్స్ ఎంత , రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ ఎంత దాన్ని చూసుకుంటే దాన్నిబట్టి మన సర్‌ప్లస్ స్టేటా, మిగులు బడ్జెటు స్టేటా, లోటు బడ్జెటు స్టేటా తేలుతుంది. రెవెన్యూ రిసీట్స్ ఉంటాయి, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్స్ ఉంటాయి, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో ఏముంటాయి జీతాలు, భత్యాలు, అదేవిధంగా మన ఇంట్రెస్ట్‌లు దానితోబాటు సబ్సిడీలు కూడా ఉంటాయి. ఈ నాలుగు తీసివేస్తే అప్పుడు రెవెన్యూ సర్‌ప్లస్ ఎంత అనేది తెలుస్తుంది. మాటి మాటికి ఒక మాట అంటారు గౌరవ ఆర్థిక మంత్రిగారు, మిగులు బడ్జెటుతో మేము రాష్ట్రాన్ని అప్పచెప్పి పోతే అప్పుల కుప్ప చేశారు, అప్పులపాలు చేశారని అంటున్నారు. నేను ఒక మాట చెబుతాను I would like to set the record straight. In 2014 the revenue surplus was Rs. 369 Crores and in 2022-23 the revenue surplus was Rs.5,944 Crores. నిన్న మీరు పెట్టిన బడ్జెటులో కూడా రెవెన్యూ సర్‌ప్లస్ 297కోట్ల రూపాయలు అంటే మీరు 369 మరల కోట్ల రూపాయల రెవెన్యూ సర్‌ప్లస్‌తో అప్పచెప్పితే, మరలా మేము మీకు అప్పచెప్పినప్పుడు 5944 కోట్లరూపాయల రెవెన్యూ సర్‌ప్లస్‌తో అప్పచెప్పిన మాట వాస్తవం కాదా? రెవెన్యూ రిసీట్స్ మైనస్ రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కాదా? నేను చెప్పింది తప్పా? రాష్ట్రంఅప్పుల పాలైంది అప్పుల పాలైందంటారు. నిన్న ఒకమాటన్నారు ఆర్థిక శాఖామంత్రి గారు చాలా బాధాకరమైన విషయం. జీతాలు ఇవ్వడానికి కూడా మేము అప్పులు తెచ్చే పరిస్థితి ఉందన్నారు. మరి మీరు చెప్పిన లెక్కలు తప్పా మీరు చెప్పిన మాటలు తప్పా? మీరు చెప్పిన లెక్కలలో ఏం చెప్పారు రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో చూపించారు. శాలరీలు, పెన్షన్లు, సబ్సిడీలు, వడ్డీలు, అన్ని పోగా రూ.300కోట్ల సర్‌ప్లస్ ఉందని బడ్జెటులో చెప్పారు. కానీ ఇక్కడకు వచ్చి మాత్రం ఉపన్యాసంలో ఏం చెబుతున్నారు? జీతాలకోసం అప్పులు చేసే దౌర్భాగ్య పరిస్థితిలో రాష్ట్రం ఉందని చెప్పడం సభను తప్పుదోవ పట్టించేదిగా ఉందా లేదా దయచేసి వారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇంకొక మాట .... మీరు రిప్లైలో చెప్పండి. I am not saying anything wrong. I am saying everything in a Parliamentary way Sir. మేము ఇంకొక మాట చెప్పాలి...

( సభలో అంతరాయం )

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- నేను ఒకటే నిమిషం.. రెవెన్యూ రీసీట్,రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ గురించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మా

సమయమంతా రెవెన్యూ సర్ప్లస్‌తోనే ఉంది ఎటువంటి ఇబ్బంది లేదని చెబుతున్నారు. అంటే రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లన్నీ అద్భుతంగా ఉన్నాయి కరెక్టే. జీతాలన్ని రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లోనే సర్ప్లస్‌లోనే ఉన్నాయి కదా? అద్భుతంగా రెవెన్యూ రిసీట్‌లు ఉన్నప్పుడు 2021 వ సంవత్సరం నుండి 2023-24 వరకు మొదటి తారీఖున ఇవ్వవలసిన జీతాలు ఎందుకు 15వ తారీఖు,20 వ తారీఖు వరకు పెండింగ్ పెట్టుకుంటు వచ్చారు, దేనికోసం పెట్టారు ఎక్కడికి డైవర్ట్ చేశారు? ఇవన్నీ వాస్తవాలే కదా ?

**SRI K. TARAKA RAMA RAO**:- Yes, I agree with the Hon'ble Deputy Chief Minister. రిసీట్స్ బాగున్నాయి. మేము చెప్పిన మాట, ఏం చెప్పాము? కరోనా అనేది విశ్వ మానవాళి ఎన్నడూ ఎదుర్కోని ఒక ఉపద్రవం మనమందరం ఎదుర్కున్నాము. ఆ కరోనా సమయంలో .. మేము తెచ్చామా కరోనా? మీరు వినండి దయచేసి వినండి నేను సబ్జెక్టు మాట్లాడుతున్నాను నేను విమర్శ చేయడం లేదు 2019 డిసెంబర్ చివరలో కరోనా వచ్చింది అందుకే కొవిడ్ - 19 అంటాము. 2019 చివరలో వచ్చింది, 2020 మార్చిలో ఇండియాకు వచ్చింది. మొదటి కేసు హైదరాబాదు 2020 మార్చి 2వ తారీఖు నాడు వచ్చింది. అప్పటినుండి రెండు సంవత్సరాలు ఆర్థికంగా అతలాకుతలం అయినటువంటి పరిస్థితి అందుకే మీరు చూస్తే పరిస్థితి అప్పటి వరకూ జీతాలు మంచిగానే వచ్చినవి ఆ తరువాత కొంచెం... ఎక్కడ డైవర్ట్ చేశారని అన్నారు డెప్యూటీ సీఎం గారు. ఎక్కడ డైవర్ట్ చేశాం? మేము ఏమనుకున్నామంటే కరోనా అయినా, ఆర్థిక పరిస్థితైనా, ఆసరా పెన్షన్లు ఆగవద్దు, కళ్యాణ లక్ష్మి ఆగవద్దు, రైతుబంధు ఆగొద్దు, పేదవారికి, ఎస్.సి, ఎస్.టి డెవలప్‌మెంట్‌కు ఇచ్చే డబ్బులు ఆగొద్దు అని వాటిని డైవర్ట్ చేశాము కాబట్టి ఉద్యోగులకు నాలుగైదురోజులు జీతాలు కొంచెం లేటు అయ్యి ఉండొచ్చు. మేము ఒప్పుకుంటాం. మీరు కూడా దయచేసి గమనించుకోండి, సరిచేసుకోండి. ఈ రోజుకు కూడా నేను భట్టి విక్రమార్కగారిని నేను కోరుతున్నాను మిమ్మల్ని మీ డిపార్ట్‌మెంట్ తప్పుదోవ పట్టిస్తుంది. చాలా మంది చిరుద్యోగులకు జీతాలు రావడం లేదు. నిన్న హరీష్‌రావు గారు, సిర్పూరు ఎమ్మెల్యేలు ఏమి చెప్పారు? కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్స్ పది నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడ్డారు దయచేసి మీరు కూడా రివ్యూ చేసుకోండి. విమర్శ కోసం విమర్శ కాదు. దయచేసి ఈ విషయంలో వారిని ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. మొన్న మా శాసనసభ్యులు,పెద్దలు గౌరవ హరీష్ రావు గారు చెప్పారు అప్పు అప్పు అని ఊదర కొట్టొద్దని. మరల చెబుతున్నాను. అప్పులు రెవెన్యూ రిసీట్స్‌కు లోబడి ఉన్నాయి. రెవెన్యూ సర్ప్లస్ ఉన్నామంటే ఈ రోజు అప్పులు చేసే పరిస్థితి ఇవాళ జీతాల కోసమో, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కోసమో చేసే పరిస్థితి ఇప్పుడు లేదు. S.O.T.R లో సొంత వనరుల విషయంలో తెలంగాణ టాప్‌లో ఉంది. దయచేసి ఈవిధమైన ప్రచారం మానుకోండి.

రెండవది నికర అప్పు - వారు పదే పదే చెబుతున్నారు, 6 లక్షల 71 వేల కోట్ల రూపాయల అప్పు అని ఆర్థిక మంత్రిగారు చెబుతున్నారు, ముఖ్యమంత్రిగారేమో 7 వేల కోట్ల రూపాయల మిత్తి కడుతున్నామని వారు చెబుతున్నారు ఈ రకంగా దుష్ప్రచారం చేయడం, నేను అంకెలు చెబితే మీరు ఇబ్బంది పడుతారు. నామాట వినండి మీ సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్ రేషియోలోనే భిన్నంగా ఉంది దయచేసి చూసుకోండి ఎందుకంటే ఏం ప్రచురిస్తున్నారో, ఏం చేస్తున్నారో చూసుకొని మాట్లాడండి. ఎందుకంటే బయట పొలిటికల్‌గా మాట్లాడితే నడుస్తది కానీ హౌస్‌లో మాట్లాడితే నడువదు. ఇంకొక మాట వారికి నేను చెప్పాలి అప్పుల విషయంలో 6 లక్షల 71 వేల కోట్ల రూపాయాల అప్పు గురించి మొన్న హరీష్‌రావు గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఏవైతే ప్రభుత్వంకట్టే అవసరం లేని అప్పులున్నాయో, ఏవైతే గ్యారంటీలు మాత్రమే ఇచ్చి వాటిని కట్టే అవసరం లేని అప్పులున్నాయో అవన్నీ కూడా జమ చేసి , కూడేసి మా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ఎజెండాతో ప్రయత్నం చేస్తున్నారు. I will leave it

the wisdom of the Hon'ble Deputy Chief Minister. సరే ఎన్నికలు అయిపోయినవి తరువాత కూడా ప్రతిపక్షం మోడ్‌లో ఉండాల్సిన అవసరం లేదు. ఇంకా ఎన్నికల మోడ్‌లో ఉండాల్సిన అవసరం లేదు ప్రతిపక్షం మోడ్‌లో ఉండాల్సిన అవసరం లేదు, అయిపోయింది. ప్రజలు మీకు గవర్నమెంట్ ఇచ్చారు, చక్కగా ఐదేండ్లు నడపండి. మన రాష్ట్రాన్ని మీరే బదనాం చేస్తే వచ్చేదేమీ లేదు. రాష్ట్రం దివాళా తీసిందంటే ఒక్క హవాలా వ్యాపారి అయిన ఇక్కడకు పెట్టుబడి పెట్టడానికి వస్తారా అధ్యక్షా, దయచేసి రాష్ట్రాన్ని కర్స్ చేయడం ఆపండని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక మాట చెప్పాలి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

హవాలా వ్యాపారులు కోఠిలో ఉన్నారు మీవారిని అడగండి, తెలిసిన వాళ్లు మీదాంట్లోనే ఉన్నారు వారిని అడగండి బాగా చెబుతారు. మేము చేసిన నికర అప్పు మొన్ననే హరీష్‌రావు గారు చెప్పారు 3లక్షల 85వేల 340కోట్ల రూపాయలు మాత్రమే సభను, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయకండి. దయచేసి నేను గౌరవ ఆర్థిక మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పుడైనా కుటుంబ ఆస్తి అయినా, వ్యక్తిగత ఆస్తి అయినా, రాష్ట్ర సంపదైనా, అప్పులైనా రెండింటిని కలిపి చూస్తారు. మా స్పీకర్ గడ్డం ప్రసాద్‌గారంటే మనందరికి ఎంతో అభిమానం స్పీకర్ గారూ, మొన్న ఎన్నికల సమయంలో అఫిడవిట్‌లో ఎన్నికలలో పోటీ చేసేటపుడు మీరు అఫిడవిట్ ఇచ్చారు కదా ఏం ఇచ్చారు? అందులో ఆస్తులు చెప్పాము, అప్పులు చెప్పాము, నెట్ వర్త్ ఎంత ఉందనేది కూడా చెప్పాము. మరి ఎంత సేపు అప్పు అప్పు అని అరిచేవాళ్లు మరి తప్పకుండా గత ప్రభుత్వం ఇచ్చిన అప్పులతోబాటు ఆస్తులు ఏం ఇచ్చామనే విషయాన్ని కూడా చెప్పాలి కదా.

**10.30 ఉ.** ఎట్లా చూస్తారంటే, ప్రపంచ వ్యాప్తంగా ఎవరైనా అప్పు ఇవ్వాలంటేనే సంపద చూస్తేనే ఇస్తారు. సంపద లేకపోతే, పరపతి లేకపోతే, పతార లేకపోతే, పలుకుబడి లేకపోతే, కట్టే సత్తా లేకపోతే అప్పు ఎవరిస్తారు అధ్యక్షా? ఎప్పుడైనా ప్రపంచ వ్యాప్తంగా వాడే కొలమానం ఏమిటంటే, Debt : GSDP, GDP Ratio. అప్పు మరియు మన జిడిపి. జిడిపి అంటే సంపద యొక్క పరిమాణం. ఈ నిష్పత్తి చూడాలి అధ్యక్షా. ఈ నిష్పత్తిలో ఎక్కడున్నాము అధ్యక్షా మనం ఈ భారతదేశంలో. అధ్యక్షా, డెట్ జిఎస్‌డిపి రేషియో తీసుకుంటే, total outstanding liabilities తీసుకుంటే, తెలంగాణ 27.9శాతం. వారు చెప్పే ప్రకారం అయితే ఎన్ని రాష్ట్రాలు ఇబ్బందికరపరిస్థితుల్లో ఉన్నాయి? పెద్ద, పెద్ద రాష్ట్రాలు దాదాపు 14, 15 రాష్ట్రాలున్నాయి. అందులో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలున్నాయి. వారికి ఇంకొక మాట విజ్ఞప్తి చేస్తున్నాను. రెవెన్యూ రిసీట్స్ Revenue Receipts : GSDP తీసుకున్నా, మంచి షేప్‌లో ఉన్నాము. దయచేసి రాష్ట్రాన్ని బద్నాం చేయవద్దని కోరుతున్నాను. 2014-15లో ఆనాటి జిడిపి, జిఎస్‌డిపిలో అప్పుల శాతం 14.4శాతం. ఈరోజు 2023-24లో మన డెట్ జిడిపి రేషియో 27.8శాతం. ఆరోజు 14.4శాతం, ఈరోజు 27.8శాతం. వారేమో అప్పులు పెరిగిపోయాయి, అప్పులు పెరిగిపోయాయి అని అంటున్నారు. మరీ ఈ రేషియో ఏమి చెబుతుందీ అధ్యక్షా? సంపద కూడా పెరిగింది. రూ.4లక్షల కోట్ల నుండి రూ.14.60కోట్లకు రాష్ట్రసంపద కూడా పెరిగిందనే మాట ఎందుకు విశ్మరిస్తున్నారు? డెట్ టు జిడిపి మనది 27.8శాతం. కేంద్ర ప్రభుత్వం యొక్క డెట్ టు జిడిపి రేషియో 59శాతం. అదేవిధంగా ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశం అమెరికా. ఆ తరువాత మనం సింగపూర్, జపాన్ గురించి చెప్పుకుంటాం. అమెరికా యొక్క డెట్ టు జిడిపి రేషియో 129శాతం. మనది 27, భారతదేశానిది 59, అమెరికాది 129శాతం. సింగపూర్‌ది 168శాతం, జపాన్‌ది 264శాతం. అంటే ఒక గ్రోయింగ్ ఎకానమీ, ఒక యాస్పిరేషనల్ ఎకానమీ అప్పు తీసుకుంటే తప్పు కాదు. మన జనరేషన్‌లో, మన తండ్రుల నాటి కాలంలో అప్పు గురించి సగటు జీవి అభిప్రాయం

ఏమిటంటే, అప్పు చేస్తే తప్పు. అప్పు చేసి పప్పు కూడు తినవద్దు అని మనకు చిన్నప్పటి నుండి ఒక సామెత చెబుతుండె వారు. మన చిన్నప్పుడు మన తండ్రుల కాలంలో ఏమి ఉండేనంటే, ఏనాడైనా ఎవరికైనా ఒకటే కల ఉంటుండేది. ఉద్యోగం చేస్తే నేను రిటైరయ్యే నాటికి ఒక ఇల్లు కొనుక్కోవాలే. ఎన్ని కిరాయి ఇండ్లల్లో ఉన్నా, రిటైరయ్యే నాటికి మాత్రం స్వంత ఇంట్లో బతకాలి, చచ్చిపోతే కూడా స్వంత ఇంట్లో చచ్చిపోవాలి. అప్పటిదాకా స్కూటర్ మీద తిరిగినా, రిటైరయ్యాక కారులో తిరగాలని అనుకునేవారు. కానీ, ఈరోజు పరిస్థితి ఎలా మారింది అంటే, మన తండ్రుల కాలంలో రిటైరయ్యే నాటికి ఇల్లు కొనుక్కునే వారు. కానీ, ఈరోజు ఏమి జరుగుతుందంటే, హైదరాబాద్‌లో ఒక అమ్మాయికి గాని, అబ్బాయికి గానీ, మన చెల్లెకు గానీ, మన తమ్ముడికి గాని, మన పిల్లలకు గానీ ఐటి ఉద్యోగం వస్తే 22, 23 సంవత్సరాల వయస్సులోనే మొదలు కొనేది ఇల్లు. రెండు, మూడు నెలల్లో కొనేది కారు. అప్పుడేమో పదవీ విరమణ అప్పుడు కొనుక్కున్నాం. ఇప్పుడేమో జాబ్‌లో జాయిన్ కాగానే కొంటున్నాం. అంటే ఏమి మారింది అధ్యక్షా. ఏం మారింది అంటే, మన పరపతి, మన పలుకుబడి, మన పతారా. తిరిగి మనం కడతామని మనకు లోన్స్ ఇచ్చేటువంటి సంస్థలు కూడా మనల్ని నమ్ముతున్నాయి. అందుకే అంటున్నాను. ప్రొడక్టివ్ సెక్టార్‌లో ఇన్వెస్ట్‌మెంట్ పెడితే అప్పు తప్పు కాదు. అది భవిష్యత్తు మీద పెట్టే పెట్టుబడి అవుతుంది. కాబట్టి, అప్పు, అప్పు, అప్పు అంటూ ఆగం చేయవద్దని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రం వచ్చిన నాడు తెలంగాణ రెవెన్యూ రూ. 46వేల కోట్లు. 2024 నాటికి రాష్ట్ర రెవెన్యూ రూ.1,60,000కోట్లు. రెవెన్యూ రిసీట్స్‌లో గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కూడా ఉంటాయి. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ ఎక్కువ వేసుకొని రెవెన్యూ రిసీట్స్ తప్పు చెప్పారా? అప్రాప్రియేషన్‌లో వారు కరెక్ట్ చేసుకోవచ్చు. తప్పు చేశామని ఒప్పుకోవచ్చు మాకు అభ్యంతరం లేదు. కేంద్రం నుండి గ్రాంట్స్ ఎక్కువ వస్తాయని అనుకున్నాం మేము. కానీ, ఇప్పుడు రావని అనుకుంటున్నాం. కాబట్టి, సవరించుకుంటాం అనుకుంటే ఓ.కె. అప్రాప్రియేషన్‌లో రీఅప్రాప్రియేషన్ చేసుకుంటామంటే మాకు అభ్యంతరం లేదు, మేము వారికి సహకరిస్తాం.

స్వంత రాష్ట్రంలో, స్వంత ధనంతో, స్వంత కాళ్ల మీద నిలబడే రాష్ట్రాన్ని వారికి అప్పజెప్పాము. ఇప్పుడే నేను చెప్పాను. ఎస్ఒటిఆర్‌లో 84శాతంతో రాష్ట్రం అగ్రభాగాన ఉన్నది. వారికి ఇంకొక మాట కూడా చెప్పాలి.

అలాగే ఫిస్కల్ డెఫిసిట్ గురించి చెప్పాలి. ఫిస్కల్ డెఫిసిట్ అంటే ద్రవ్యలోటు. ద్రవ్యలోటు అంటే, మన ఆదాయం ఎంత? మన ఖర్చు ఎంత? దాని మధ్య ఉన్న అంతరం ఎంత? అంటే, మనం ఇంకా ఎంత అప్పు తీసుకోవచ్చు అని చెప్పేది. వారు మాకు 2014లో అప్పజెప్పి పోయిన నాడు మన ద్రవ్యలోటు 1.9శాతం. అదే 2022-23లో చూసుకుంటే 2.5శాతం. అంటే కేవలం 0.6శాతం మాత్రమే ద్రవ్యలోటు పెరిగింది. ఆర్థిక మంత్రి గారికి ఇంకొక మాట నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కిందా-మీదా పడుతోంది. They set a fiscal target of 4.9%. దానిని రీచ్ కాలేక మొన్నటి బడ్జెట్‌లో కూడా 5.4శాతానికే పరిమితమైంది. కానీ, మనం మాత్రం 2.5శాతంతో we are in a healthy shape. We are in the pink of health. వారికి కలర్ మీద కోపం ఉండవచ్చు. But, the State is in the pink of Health. దయచేసి దానిని అభాసుపాలు, బదనాం చేయకండీ. పింక్ ఆఫ్ హెల్త్ అంటే, ఉత్తమన్న నవ్వుతున్నాడు. We are in the pink of health. We should all complement it. I would like to say one more thing Sir. కేంద్రంతో పోలిస్తే వారు 5.4 ఉంటే, మనం 2.5శాతం ఉన్నాం. ఈరోజు మనం దివాళా తీసామంటే, వారు ఈరోజు డబుల్ దివాళా తీసారా? సార్. ఇది కూడా చెప్పాలి.

మన రాష్ట్రాన్ని మనం curse చేయడం మంచిది కాదు. రాష్ట్ర సంపద ఎంత పెరిగిందో చెప్పే ప్రయత్నం

చేశాను. జిఎస్‌డిపి కూడా నాలుగు లక్షల కోట్ల నుండి 14లక్షల కోట్ల రూపాయలకు ఎట్లా పెరిగిందో చెప్పాను. వారు మాకు అప్పజెప్పిన నాడు తలసరి ఆదాయం భారతదేశంలో 12వ స్థానంలో ఉన్నాం. ఈరోజు గర్వంగా చెప్పవచ్చు సిక్కిం, గోవా లాంటి చిన్న రాష్ట్రాలను పక్కకు పెడితే the number one State in India in per capita income is Telangana. Yes, we should feel very proud. ఉప ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. రంగారెడ్డి జిల్లాలో రూ.9,62,000/-, వికారాబాద్ రూ.1,80,000/- అన్నారు. But, let me remind to the Hon'ble Deputy Chief Minister. అధ్యక్షా, 33 జిల్లాలుండే తెలంగాణలో గత సంవత్సరం 33కి 33 జిల్లాలు కూడా దేశ, జాతీయ తలసరి ఆదాయం కంటే ఎక్కువగా ఉన్నాము. మన దగ్గర ఉన్న ప్రతి జిల్లా కూడా భారతదేశ సగటు కంటే ముందున్నదనే వాస్తవాన్ని గుర్తించండి.

అదే కర్ణాటక రాష్ట్రంలో చూసుకుంటే, పోయిన పది, పన్నెండు సంవత్సరాల్లో ఏడున్నర సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుతమే ఉన్నది అక్కడ. ఏడున్నర సంవత్సరాల్లో ఇప్పటికి కూడా కర్ణాటకలో పది జిల్లాలు ఇంకా కూడా తలసరి ఆదాయంలో దేశ సగటు కంటే వెనకబడి ఉన్నాయి. కావాలంటే లెక్కలు మీద్వారా వారికి పంపిస్తాను, వారు చూసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా నలభై, యాభై ఏళ్లుగా స్థిరపడి ఉన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్ లాంటి రాష్ట్రాల సరసన తెలంగాణ ఉండటం గర్వకారణం కాదా? వాటిని తలదన్ని మన తలసరి ఆదాయం పైకి పోవడం గర్వ కారణం కాదా? మొన్న మిత్రులు అక్బరుద్దీన్ గారు అడిగారు. వారు పదేళ్లు ఇక్కడ ఉండి, ఇక్కడి నుండే విన్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ చూశారు. జిఎస్‌డిపి ఎట్లా పెరిగిందో చెప్పాం, పర్ క్యాపిటా ఎట్లా పెరిగిందో చెప్పాం. రెవెన్యూ రిసీట్స్ ఎలా పెరిగాయో చెప్పాం. శ్రీధర్‌బాబు గారు అన్నీ విన్నారు. అన్ని విన్న తరువాత ఇవ్వాళ్ల ఇట్లా అయింది. అట్లా అయింది అని మాట్లాడటం కరెక్ట్ కాదు. సిరిగల తెలంగాణను, లక్ష్మీకళ గల తెలంగాణను దివాళా తీసిందని చెప్పడం ఎంతవరకు సమంజసమో గౌరవ ఆర్థిక మంత్రి గారే సమాధానం చెప్పాలి. No poverty Index. నీతి ఆయోగ్‌లో ద్వితీయ స్థానం మనది. We are in the second place on the reduction of poverty. Is it not right ? Let the Hon'ble Deputy Chief Minister respond. మనమే చూసుకుంటే, మన కుటుంబాన్ని మనమే తిడుతున్నాం, మన వ్యాపారాన్ని మనమే నిందిస్తే, మా వ్యాపారం దివాళా తీసింది, మాకు అప్పులున్నాయి, మేం నాశనం అయిపోయాం. మాకు లోపల ఎయిడ్స్ ఉంది, క్యాన్సర్ ఉందీ అని చెబితే కొత్తగా పెట్టుబడులు పెట్టేవారు గానీ, అప్పులు ఇచ్చేవారు గానీ ఎవరైనా వస్తారా? అధ్యక్షా. అందుకే ఈ రకంగా మాట్లాడటం, ఉన్న వాటిని మసిబూసి మారేడు కాయ చేయడం మంచిది కాదు.

Absorption capacity of the State is also an important thing. మేము గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు, yes, we have taken loans. We have put it. We have invested in a productive sectors. మంచినీళ్లు ఇచ్చాం, సాగునీరు ఇచ్చాం. అదేవిధంగా విద్యను బాగా చేసే ప్రయత్నం చేశాం. హెల్త్‌కేర్ బాగా చేసే ప్రయత్నం చేశాం. అప్పులు తెచ్చి పప్పు కూడా తినలేదు. ఆస్తులు సృష్టించాం, సంపద సృష్టించాం. రాష్ట్రాన్ని తలసరి ఆదాయంలో భారతదేశంలో అగ్రభాగాన నిలబెట్టాం. పరపతి ఉన్నప్పుడు పరిమితి మీరకుండా, చట్టాలను ఉల్లంఘించకుండా రుణాలు తీసుకోవాల్సిందే. ఎఫ్‌ఆర్‌బిఎం విషయంలో నేను ప్రభుత్వానికి రెక్వెస్ట్ చేస్తున్నాను. భేషజానికి పోకండి, కేంద్రంతో తప్పకుండా మాట్లాడండి. అవసరమైతే ఇంకా కొంత అడిషనల్‌గా ఎఫ్‌ఆర్‌బిఎంను ఇవ్వమని అడగండి. తప్పేమి లేదు. నాకు తెలుసు, ఈరోజు వారు కూడా రుణమాఫీ చేయడానికి నానా కష్టాలు, తంటాలు పడుతున్నారు. మేము అర్థం

చేసుకోగలం. నిన్నటిదాకా మేము అక్కడ ఉన్నాం కాబట్టి, మాకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసు. పెద్ద మొత్తంలో ఒకేసారి నిధులు తేవాలంటే ఎంత అవస్థో మాకు తెలుసు. నిద్రలేని రాత్రులు మీరు గడుపుతున్నారు. మూడింటి దాకా ఇక్కడ హౌజ్ నడిపి మమ్మల్ని గడిపేట్లు చేస్తున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా మేము సహకరిస్తాం. ప్రభుత్వ పెట్టుబడితో ఈ రాష్ట్రంలోని పేదలు బాగుపడాలి, రాష్ట్రం బాగుపడాలనేదే మా లక్ష్యం. కానీ, వీళ్లతో బాధ ఏమిటంటే, వీళ్లకు పది సంవత్సరాల్లో ఏమి జరిగిందో కొన్ని మంచి విషయాలు చెబుతామంటే వాళ్లకు కేసీఆర్ ఫోబియా పట్టుకుంది. వారు కేసీఆర్ ఆనవాళ్లు తుడిచేస్తామని చెబుతారు. చెరిపేయలేని, తుడిపేయలేని, దాచేయలేని ఆనవాళ్లు కేసీఆర్‌వి. నాకు తెలియక అడుగుతాను, ఎట్లా చెరిపేస్తారు అధ్యక్షా? కాళేశ్వరం జల సవ్వడిలో కేసీఆర్. కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్. భగీరథ నల్లా నీళ్లలో కేసీఆర్. పాలమూరు జలధారల్లో కేసీఆర్. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్. గురుకుల బడిలో కేసీఆర్, యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్. మెడికల్ కాలేజీ వైద్య విద్య విప్లవంలో కేసీఆర్. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్. మీరు కూర్చున్న సచివాలయపు సౌధపు రాజసంలో కేసీఆర్. టి హబ్, టి వర్క్స్ సృజనలో కేసీఆర్. వ్యూహాత్మక రూపాదారుల దర్జాలో కేసీఆర్. ప్రపంచంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్. అమర దీపపు ఆశయాల్లో కేసీఆర్.

**10.40 ఉ.** అధ్యక్షా, డెప్యూటీ సీఎం గారన్నారు, మేము ఎంత చక్కటి బడ్జెట్ పెట్టాం, మీరు మమ్మల్ని అభినందిస్తారనుకున్నాం అన్నారు. నేను వారిని అడుగుతున్నాను. ఎందుకు అభినందించాలి? ఏం చూసి అభినందించాలి? ఏమన్నారు మీరు? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని మాట తప్పినందుకు అభినందించాలా? డిక్లరేషన్లకు దిక్కూ మొక్కూ లేకుండా చేసినందుకు అభినందించాలా? మేనిఫెస్టో ఛైర్మన్ శ్రీధర్‌బాబు గారు రాసిన 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా? అభినందించడం కాదు అధ్యక్షా, అభిశంసించాలి. మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్ సిస్టమ్ లేదు కాబట్టి, నాలుగేళ్ళు భరించాలి, ప్రజలకు వేరే మార్గం లేదు. ఎన్ని హామీలిచ్చారు? ఎన్ని వాగ్దానాలు చేశారు? అరచేతిలో వైకుంఠం అంటే, ఏందంటే... (మైకు కట్ చేయబడింది)

(సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్**:-12 గంటలకు చర్చ పూర్తి చేసుకుంటే, డెప్యూటీ సీఎం గారు రిప్లై ఇవ్వడం జరుగుతుంది. దయచేసి సభ్యులను సహకరించ వలసిందిగా కోరుతున్నాను. కేటీఆర్ గారు త్వరగా వారి ప్రసంగాన్ని పూర్తి చేయాలి. ఎందుకంటే, ఈరోజు నూతన గవర్నరు గారి ప్రమాణస్వీకారం సాయంత్రం ఉన్నది. సాయంత్రం నాలుగు గంటలకు రాజ్‌భవన్‌కు వెళ్ళవలసి ఉన్నది. గౌరవ సభ్యులందరూ, నేనూ మరియు కౌన్సిల్ ఛైర్మన్ గారు కూడ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్ళవలసి ఉన్నది. అందుకే కేటీఆర్ గారూ, మీరు త్వరగా మీ ప్రసంగాన్ని ముగించండి. మళ్ళీ డెప్యూటీ సీఎం గారు కౌన్సిల్‌లో కూడా అప్రాప్రియేషన్ బిల్లుపై సమాధానం చెప్పవలసి ఉన్నది.

**SRI K.TARAKA RAMA RAO**:- Speaker Sir, I request you for one thing. I request the Minister for Legislative Affairs also for one thing. I know that today is the last day for you to pass Appropriation Bill. We know that.

ఈరోజు రాత్రి 12 గంటల లోపల మీరు అప్రాప్రియేషన్ బిల్లుని పాస్ చేసుకోవాలి. నాకు తెలుసు. గవర్నరు గారు వస్తున్నారు. నేనూ సీనియర్ మెంబర్‌నే. నేను కూడా మంత్రిగా పనిచేశాను. ఇది నాల్గవ టర్మ్. ఐదుసార్లు ఎన్నికల్లో గెలిచాను. ఊరికే రాలేదు. నా రిక్వెస్ట్

ఒక్కటే. 12 గంటల లోపల అప్రాప్రియేషన్ బిల్లు పాస్ కావాలి. తమరికి నాదొక ప్రార్థన. రాష్ట్ర బడ్జెట్‌కు మించి, రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీలకు మించిన అంతకంటే పెద్ద ప్రయారిటీ అయితే ఉండదు సార్. అధ్యక్షా, గవర్నరు గారి దగ్గరకు మేము కూడా పోతాం, తప్పకుండా వారిని స్వాగతిస్తాం. మీరు అడ్జర్న్ చేయండి. దయచేసి, తరువాత let the Hon'ble Dy.Chief Minister come back, we hear his reply. గవర్నరు గారి సెరిమోనియల్ వెల్‌కం తరువాత, తిరిగి సభకు రమ్మనండి. తప్పకుండా రాత్రి 12 గంటల లోపల అప్రాప్రియేషన్ బిల్లును పాస్ చేద్దాం. మాకు అభ్యంతరం లేదు. అంతేగానీ, గవర్నరు గారు వస్తున్నారు కాబట్టి, మూడున్నరకు క్లోజ్ చేయండని అంటే, అధ్యక్షా అప్రాప్రియేషన్‌కు మించిన... ఎందుకంటే, రేపు ఒక్కొక్క రూపాయిని మీరు రాబోయే సంవత్సరంలో ఎలా ఖర్చుపెట్టబోతున్నారు? అని చెప్పేది, ద్రవ్యవినిమయ బిల్లు. దీనికి మించిన ప్రయారిటీ ఉండవలసిన అవసరం లేదు. I request the Government, మేము చెప్పాము కాబట్టి, భేషజానికి పోకండి. Let us go to the Governor, we welcome him ceremonially and come back and then the Dy. Chief Minister may reply. అధ్యక్షా, చాలామంది మాట్లాడాలని తూతూలాడుతున్నారు. వారికి కూడా అవకాశమివ్వండి. నేను వద్దనడం లేదు. సాయంత్రం 12 గంటల వరకు సభను నడపండి. ప్రధాన ప్రతిపక్షం నుండి నేనొక్కడినే మాట్లాడుతున్నాను. మాకు 38 మంది సభ్యులున్నారు. తప్పకుండా.., నేను మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను, రాష్ట్రప్రజల అభిప్రాయాలని కూడా ఎల్.ఏ. మినిస్టరు గారు కూడా మన్నించి, రాత్రి 12 గంటల లోపు గం.11.59 ని.లకు బిల్లును పాస్ చేయండి. సవ్యంగా అన్ని కార్యక్రమాలు జరుగుతాయి. కాబట్టి, దయచేసి, సమయమివ్వండి. అధ్యక్షా, అరచేతిలో వైకుంఠం.., (మైకు కట్ చేయబడింది)

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- Speaker Sir, you have made an appeal to all the Members. We have to respect your appeal.

నేను గౌరవ సభ్యులని ఏమి కోరుతున్నానంటే, వారు ఇప్పటి వరకు 40 నిమిషాలపాటు మాట్లాడారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

లెక్కలుంటాయి. మేము మాట్లాడవద్దని అనడం లేదు. ఈరోజు నేను మిమ్మల్ని కోరుతున్నాను. మీరు కూడా సమయం కేటాయింపులు చేయండి. మనము ఈరోజు ఇక్కడ పాస్ చేసుకోవాలి, గవర్నరుగారు బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో మేము పాల్గొనాలి, మీరు పాల్గొనాలి. మనందరినీ కూడా వారు ఆహ్వానించడం జరిగింది. నేను వారిని కోరేది ఒక్కటే, ఇక్కడ చర్చ జరగాలి, డెప్యూటీ సీఎం గారు రిప్లై ఇవ్వాలి. బిల్లును కన్సిడరేషన్‌లోకి తీసుకున్నాం. పాస్ కావాలి. కౌన్సిల్ లో పాస్ కావాలి.

Before 12'O clock of the midnight as you rightly said, it has to be signed by the Hon'ble Governor.

నేనేమి కోరుతున్నానంటే, వారు సమయం తీసుకుంటూ ఉన్నారు. వారు నాలుగు సార్లు గెలిచారు. ఐదవసారి కూడా వారు గెలిచి సభకు రావడం జరిగింది కనుక, సభాసమయాన్ని క్లుప్తంగా ఏవిధంగా అన్ని విషయాలు చెప్పేవిధంగా ఆలోచన చేసి, ఆ సమయంలోనే వారు చెప్తే బాగుంటుంది. మొత్తం వారు ప్రతి టర్మినాలజీని డిఫైన్ చేస్తున్నారు. చాలామంది సభ్యులకు తెలుసు. ఈరోజు నేను కేటిఆర్ గారిని కోరుతున్నాను... ఇప్పటికే 40 నిమిషాలపాటు వారు మాట్లాడారు, ఇంకో పది నిమిషాలు మాట్లాడమనండి, కంక్లూడ్ చేయమని చెప్పండి. గంట సేపు మాట్లాడిన తరువాత కూడా, ఇంకా కూడా దానిలో ఏం సబ్జెక్టు ఉంటుంది?

**శ్రీ కె. తారక రామా రావు**:- ఎల్.ఏ. మినిస్టరుగారికి నా విజ్ఞప్తి, 57 మంది కొత్త సభ్యులు, you were saying that everybody knows everything. I am sorry Sir, it is not how it is, I challenge you honestly. మనం కూడా అందరం ఫస్ట్ ఎమ్మెల్యేలమైనాము. ఎమ్మెల్యేలమైన తరువాత కూడ నేర్చుకోవడానికి ఐదేళ్ళు పట్టింది.

కావాలంటే, మీరు ఒక pop quiz పెట్టండి, fiscal deficit అంటే ఏంది? revenue receipts అంటే ఏంది? capital expenditure అంటేఏంది? pop quiz పెట్టండి. ఎందుతుసార్ అట్లా బుల్‌డోజ్ చేసుకుంటూ పోవడం? నేనేమైనా వేరే చెప్తున్నానా? బడ్జెట్ గురించి, అప్రాప్రియేషన్ గురించి, కొత్త సభ్యులకు పనికొచ్చే మాటలు చెప్తున్నాను. రాష్ట్రం బాగుపడాలని చెప్తున్నాను. దానికి ఇంత తత్తరపాటు కరెక్టుకాదు. మీరు చేసే పని చేయండి. పదకొండింటికి పాస్ చేయండి. గవర్నరు గారిని మేము కూడా రిక్వెస్ట్ చేస్తాం. సార్, మీరు ఈరోజే వచ్చారు, ఈ ఒక్కరోజు మాకోసం 12 గంటల వరకు ఉండండి సార్, 12 గంటలకు సంతకం పెట్టండని మీతోపాటు మేము కూడా రిక్వెస్ట్ చేస్తాము. ఇది కరెక్టు కాదు, దయచేసి టైమివ్వండి, దయచేసి మాట్లాడండి.

అధ్యక్షా, like you are saying, development expenditure 74% అని చెప్పాను, I repeat it. Committed expenditure is only 47 %. I repeat is Revenue Surplus in 2014 and Revenue Surplus in 2023-2024 మీకు మిగులు బడ్జెట్‌తోనే అప్పజెప్పాము. ఆ విషయంలో అనుమానం అవసరం లేదు. ఫిస్కల్ డెఫిసిట్ కూడా నేను చెప్పాను. మళ్ళీ చెప్తున్నాను, డెట్ జిడిపి విషయంలో కూడా, మంచిగున్నాము. వీళ్ళ వైఖరి ఎట్లుందంటే, అరచేతిలో వైకుంఠం చూపించారు, నానా మాటలు చెప్పారు ఎన్నికల్లో.. అన్నీ చెప్పి ఈరోజు అవి చేయలేక ఇబ్బంది పడుతున్నారు. అర్థం చేసుకోగలం. ఎందుకంటే, ఎన్నికల్లో గెలవడానికి చెప్పారు. అధ్యక్షా, మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే స్లోగన్‌తో యాడ్స్ తయారుచేశారు. మార్పు, మార్పు, మార్పు.... అని ఊదరగొట్టారు. అధ్యక్షా, పల్లా దర్గయ్య గారని... ఒక తెలంగాణ కవి. పాపం ఈ మార్పుమీద మంచి పద్యం చెప్పాడు. ఈ సందర్భానికి అది యాప్ట్ అని నేననుకుంటున్నాను. "మార్పు, మార్పు అనుచు పలుమార్లు మార్చి, మార్చి, ఏమార్చి పిలిచిన మాత్రాన మార్పు వచ్చునా తత్వమందు... గోమారును పేరు మార్చి సుకుమారీ అని ముద్దుగా కోరిక మేర పిలిచినా గోపుల నెత్తురు పీల్చకుండునా..." ఇది పల్లా దర్గయ్య గారు చెప్పిన మాట. వారేమంటారంటే, ఒక పులి పేరు మార్చి సుకుమారి అని పెడితే గోపుల నెత్తురు పీల్చకుండునా అని.... మన పల్లా దర్గయ్య గారని... మన రాష్ట్రానికి ఇది కరెక్టు అధ్యక్షా. ఏందుకంటే, ఎన్నో హామీలిచ్చారు. తియ్యటి, పుల్లటి హామీలిచ్చారు. ఓటర్లతో ఓట్లేయించుకున్నారు. ఈరోజు గెలిచినాక హామీలను బుట్టదాఖలు చేస్తున్నారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ఎన్ని కానుకలిచ్చింది? దళితులకు ద్రోహం. మహిళలకు మోసం. నిరుద్యోగులకు నయవంచన... ఒక్కటి కాదు అధ్యక్షా, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కొండంత. గ్యారెంటీ కార్డులు డిక్లరేషన్‌లు చాన్తాడంత. కానీ, బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం, గోరంతనే.

అధ్యక్షా, నేను వారినడుగుతున్నాను, ఎకరానికి రూ. 15 వేల రైతుభరోసా ఏది? ఆడబిడ్డకు నెలకు రెండున్నరవేల సహాయానికి నిధులేవి? వృద్ధులకు, పెద్దలకు, దివ్యాంగులకు పెన్షన్ డబుల్ చేసేందుకు కేటాయింపులు ఎక్కడ? కేసీఆర్ ఇంట్లో ఒకళ్ళకే ఇస్తున్నారు, మేము ఇద్దరికి ఇస్తాం, కేసీఆర్ రూ.2 వేలిస్తున్నాడు, మేము రూ. 4 వేలిస్తాం, కేసీఆర్ గారు ఉద్యోగుల తల్లిదండ్రులకు పెన్షన్‌లిస్తలేడు, ఉద్యోగుల తల్లిదండ్రులకు కూడా ఇస్తామని ఉద్యోగుల మీద కూడా ప్రేమ చూపించారు. ఇవాళ ఆ ఉద్యోగులకు రుణమాఫీలో కటింగ్ పెడుతున్నారు, రేపు రైతు భరోసాలో కటింగ్ పెడతారంట, అది కూడా వారు గమనించాలని నేను కోరుతున్నాను. రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డుకు ధనమేది ఈ బడ్జెట్‌లో. తులం బంగారం, స్కూటీలకు డబ్బులేవి? కోతలు, ఎగవేతలు కత్తిరింపులతో మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారు. సవరించండి. ప్లీజ్ రీ-అప్రాప్రియేట్. మీరు కావాలంటే కొన్ని సెక్టార్లు తగ్గించుకోండి, దుబారా ఖర్చులు తగ్గియ్యండి, ఏకకాలంలో రుణమాఫీ చేయకపోయినా రెండుసార్లు మాత్రం పత్రికల్లో ప్రకటనలిచ్చుకున్నారు. అనవసరపు ఆర్భాటాలు తగ్గించండి.

అనవసరపు ఖర్చులు, దుబారా ఖర్చులు పక్కకు పెట్టండి. రీ-అప్రాప్రియేట్ చేయండని ఈ అప్రాప్రియేషన్ బిల్ సందర్భంగా నేనడుగుతున్నాను. అధ్యక్షా, భట్టి గారు స్వయంగా తిరిగారు, అఫిడవిట్ సైన్ చేశారు, దేవుడికి మొక్కి, అఫిడవిట్ సైన్ చేసి, మధిరలో నామినేషన్ ముందు ప్రజలకి చెప్పారు. ఆరు గ్యారెంటీలు నేను అఫిడవిట్‌లో చెప్తున్నా... అఫిడవిట్‌లో సంతకం పెట్టారధ్యక్షా, బాండ్ పేపర్ మీద... మరి ఈరోజు ఏమైనాయి అధ్యక్షా? ఎన్నికల ముందేమో రజనీకాంత్, ఎన్నికలైన తరువాత గజనీకాంతా అధ్యక్షా? ఇంత జల్దీ మర్చిపోతారా? అధ్యక్షా, వంద రోజుల డెడ్‌లైన్ దాటింది. అందుకే హెడ్‌లైన్ మేనేజ్‌మెంట్ నడుస్తోంది. రోజూ ఒక్కలీక్ ఇయ్యాలి, రోజూ ఒక్క స్కామ్ అనాలి... ఏదో ఒకటి చేసి, టైం పాస్ చేయాలి, అటెన్షన్ డైవర్ట్ చేయాలి. అధ్యక్షా, నేనడుగుతున్నాను... ప్రచార పత్రంలో వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పిన గ్యారెంటీలు, వంద రోజులో 6 గ్యారెంటీలను ఆరు నూరైనా చేస్తామని ఊదరగొట్టి చెప్పిన మాటలు బడ్జెట్‌లో ఎక్కడున్నాయి? అధ్యక్షా. ఎందుకు చెప్పలేదు? అసెంబ్లీలో నాలుగు గోడల మధ్య కూర్చొని నాలుగు కోట్లమంది తెలంగాణ ప్రజలని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే, కుదరదు. తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ. తప్పకుండా నిలదీస్తాం, ప్రశ్నిస్తాం.

అధ్యక్షా, ఇంకా విచిత్రం, తెలంగాణలో ఒక సామెత ఉంది. అన్నవస్త్రాలకోసం పోతే, ఉన్న వస్త్రాలు పోయినట్టుంది అధ్యక్షా, ఈరోజు పరిస్థితి. ఉండబట్టలేక ఓటేస్తే, ఉన్న బట్టలు కూడా లాక్కున్నారంట. మేనిఫెస్టోలో ఏం చెప్పారు? పెన్షన్లు పెంచుతాం, రూ.2 వేలని రూ.4 వేలు చేస్తామన్నారు. ఈరోజు ఏమి చేస్తున్నారధ్యక్షా? ఖమ్మం జిల్లాలో, వారున్న జిల్లాలోనే లక్ష్మమ్మ అనే మహిళకు మొన్న ఆసరా పెన్షన్‌ను రికవరీ పెట్టారు. ఆసరా పెన్షన్ రికవరీ అని చెప్పి... పాపం, లక్ష్మమ్మ గారు వృద్ధురాలు, ఎనభై ఏళ్ళుంటాయనుకుంటా, ఆమె దగ్గర రికవరీ... కొత్తగా రికవరీ స్కీమ్ స్టార్ట్ చేశారు అధ్యక్షా.

10.50 ఉ. ఆసరా పింఛన్ రికవరీ, రైతు బంధు రికవరీ, కళ్యాణ లక్ష్మీ రికవరీ ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి. ప్రభుత్వం development agentగా ఉండాలి గానీ Recovery agentగా ఉండొద్దు. పోయి పోయి పేదవాళ్ళ మీద ప్రతాపం చూపడం మంచిది కాదు అధ్యక్షా. ఉన్నవాటిని ఊడగొడతామని భయపెడితే ప్రజలు కొత్తవి అడగరు, వీళ్ళని అదరగొట్టచ్చని ప్రయత్నం చేస్తున్నారు. కానీ, వాళ్ళ తరఫున అడగడానికి ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ బృందం ఇక్కడుందనే మాట మరచిపోవద్దని చెప్పి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దుర్వినియోగ దుష్ప్రచారం చేయాలి, అవినీతి జరిగిందని ముద్ర వేయాలి, స్కాంల మకిలీ అంటించి స్కీములను ఎత్తేయాలి, అప్పుల పాలైంది ఈ రాష్ట్రం అని చెప్పి ఆరు గ్యారెంటీలకు మంగళం పాడాలనేదే వీళ్ళ అజెండా. మేము వాళ్ళని వదిలిపెట్టం అధ్యక్షా. రికవరీ చేయాల్సి వస్తే ప్రజలు చేయాలి, వీళ్ళ మీద పెట్టాలి రికవరీ చార్జ్‌షీట్. 2 లక్షల తులాల బంగారం మీరు బాకీ ఉన్నారు. కళ్యాణ లక్ష్మీ కేసీఆర్‌గారిస్తే మీదికెళ్ళి తులం బంగారమిస్తామని ప్రజలతో సెంటిమెంటు కొట్టారు. ఎక్కడికి పోయింది తులం బంగారం? మొన్న విప్‌గారు సిరిసిల్లాకు వచ్చి బ్రహ్మాండంగా కళ్యాణ లక్ష్మీ చెక్కులిచ్చారు. కేసీఆర్‌గారి టైంలో రూ.1 లక్ష 116 వేలు తప్ప, తులం బంగారం మరి వారికి దొరుకుతలేదా, బంగారం షాపులు బంద్ అయినాయా రాష్ట్రంలో? గోల్డ్ రిజర్వ్‌లు తగ్గినాయా భారత దేశంలో అనేది వాళ్ళే చెప్పాలి.

పేదలు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు ఎవరైతే ఉన్నారో, వాళ్ళు పెట్టాల వీరిపై రికవరీ. మాట తప్పినందుకు గత 8 నెలలుగా రూ. 2000/- నుంచి రూ. 4000/- చేయనందుకు వాళ్ళు పెట్టాల మీ మీద రికవరీ. మహాలక్ష్మీ పథకం అమలుకు 1 కోటీ 68 లక్షల మంది 18 ఏండ్లకు పైబడ్డ మా ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన మాటను నెరవేరుస్తారని వారు ఎదురు చూస్తున్నారు. వాళ్ళు పెట్టాల 8 నెలల రికవరీ మీ మీద..

మేము ఉత్తగనే ఆరోపణలు చేస్తలేము. ఇది గౌరవనీయులు ప్రతిపక్షనాయకులు రాహుల్ గాంధీగారు చేసిన ట్వీట్ అధ్యక్ష.

(ఈ దశలో సభ్యులు కె.టి.రామా రావు గారు ట్వీట్ పేపరును సభకు చూపించారు)

వారు ఆనాడు ఎన్నికల సందర్భంగా అశోక్ నగర్‌కు వచ్చారు. అప్పుడు వారిలా ట్వీట్‌లో కూడా చెప్పారు. రెండు విషయాలు చెప్పారు. ఒకటి, జాబ్ క్యాలెండరు మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు, ఇది రాహుల్ గాంధీ గ్యారెంటీ అని తెలుగులో ట్వీట్ చేశారు. 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 2 లక్షల నియామకాలు పూర్తి చేసి యువతకిచ్చిన మాట నిలబెట్టుకుంటాం'. ఇది కాంగ్రెస్ నాయకులు, పెద్దలు రాహుల్‌గాంధీ గారు చేసిన ట్వీట్. నేను వారికిది తమరి ద్వారా పంపిస్తున్నాను.

(ఈ దశలో సభ్యులు కె.టి.రామా రావు గారు ట్వీట్ పేపరును స్పీకర్ గారికి అందచేశారు.)

రాహుల్ గాంధీగారి ట్వీట్ చూసిన తరువాత, వీళ్ళ నిర్వాకం చూసిన తరువాత జర్మనీలో జోసెఫ్ గోబెల్స్ అనే వ్యక్తి బ్రతికి ఉంటే ఎవరు వీరు ఇంత ట్యాలెంటెడ్‌గా ఉన్నారు, వీళ్ళ దగ్గర ట్యూషన్ నేర్చుకుంటానని పోయేవారేమో. ఎందుకంటే, ఇంత అద్భుతంగా అబద్దాలు చెప్పవచ్చని మాకు తెల్వదు సార్.

అధ్యక్షా, 30 వేల ఉద్యోగాలిచ్చినామని బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. ఎక్కడిచ్చారు అధ్యక్షా? నా దగ్గర మొత్తం డేట్లు ఉన్నాయి, పరీక్ష ఎప్పుడు జరిగింది, మీరెప్పుడు కాగితాలిచ్చారు, చెప్పమంటే చెబుతాను. స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది 20.12.2022, పరీక్ష పెట్టింది ఆగష్టు, 2023, సింగరేణి ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చింది జూన్,2022, తుది పరీక్ష పెట్టింది సెప్టెంబరు, 2022, పోలీస్ కానిస్టెబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్రిల్,2022, ప్రిలిమ్స్ పరీక్ష ఆగష్టు, 2022, ఫిజికల్ టెస్ట్ జనవరి, 2023, మెయిన్ పరీక్ష ఏప్రిల్, 2023 జరిగింది. ఇవన్నీ కలిపి 30 వేల ఉద్యోగాలు మేమిచ్చినాం, మేమిచ్చినామది. కేసీఆర్ ప్రభుత్వంలో పరీక్షలు పూర్తయి, మొత్తం జరిగిన తరువాత ఇవాళ మీరు ఉద్యోగాలిస్తామని చెబుతున్నారు. బడ్జెట్ ప్రసంగంలో 30 వేల ఉద్యోగాలిచ్చినావని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించినందుకు తెలంగాణ యువతను తప్పుదోవ పట్టించినందుకు మీ మీద వేయాలధ్యక్షా ఛార్జ్‌షీట్ రికవరీ. యువతను ఈ రకంగా తప్పుదోవ పట్టించడం కరెక్టు కాదు అధ్యక్షా. జాబుల జాతర పెడతారని అశిస్తే, అబద్దాల జాతర నడుస్తోంది ఈ ప్రభుత్వం. ఇంట్లో ఉన్న క్యాలెండరు ఇంకో నాలుగు నెలలైతే మారిపోతుంది, కానీ, కాంగ్రెస్ చెప్పిన జాబ్ క్యాలెండరు మాత్రం అత్తా లేదు పత్తా లేదు. ఆరోజు అశోక్ నగర్‌కి, ఉస్మానియా యూనివర్శిటీకి పరుగులు పెడుతూ పోయినాం.. డెప్యూటీ సి.యం.గారూ, మీరు, నేను హౌజ్ వాయిదాపడగానే మీ ముఖ్యమంత్రిగారు కూడా వస్తానంటే వారిని కూడా తీసుకొని అశోక్ నగర్‌కి పోదాం, సెక్యూరిటీ లేకుండా పర్సనల్‌గా పోదాం. పోయి, అక్కడుండే ఏ ఒక్క యువకుడు, ఏ ఒక్క యువతి, ఏ ఒక్క చెల్లి చెప్పినా, ఒక్క ఉద్యోగం అయినా ఈ ప్రభుత్వం ఇచ్చిందని చెబితే నేను అక్కడనే రాజీనామా చేసి వెళ్ళిపోతాను అధ్యక్షా. ఒక్క ఉద్యోగం రేవంత్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చినాక కొత్తగా ఇచ్చినారు అని ఏ ఒక్క యువతీ కానీ, యువకుడు చెప్పినా నేనక్కడే రాజీనామ చేస్తా, రాజకీయ సన్యాసం తీసుకుంటా అధ్యక్షా, అక్కడే సిటీ సెంట్రల్ లైబ్రరీలో ముఖ్యమంత్రిగారికి, ఉప ముఖ్యమంత్రిగారికి మా పార్టీ తరఫున, తెలంగాణ యువత తరఫున లక్ష మందితో పౌర సన్మానం కూడా పెడ్తామని నేను చెబుతున్నాను అధ్యక్షా. పదేండ్లు కూడా ఏమి చేశామో చెబుతాము.

**శ్రీమతి దనసరి అనసూయ** (ములుగు):- అధ్యక్షా, సభ్యులు వారి వాగ్ధాటితోటి ఎంతో అద్భుతంగా అసెంబ్లీని పక్కదారి పట్టిస్తున్నారు. పదేండ్లల్లో గత తెలంగాణ

ఉద్యమంలో ఇంటికొక ఉద్యోగం ఇస్తామని చెప్పి, మోసం చేసి మీరు ఉస్మానియా యునివర్శిటీకి పోలేని పరిస్థితి తెచ్చుకున్నది మీరు. ఆయన చెప్పే ఉద్యోగాల కథ ఎలా ఉన్నదంటే, కోట శ్రీనివాస్‌గారి కోడి కథలా ఉంది. నోటిఫికేషన్లు ఇస్తే, ఇచ్చుడు, ఈసారి మళ్ళీ ఓట్లు వేస్తే మళ్ల తరువాత ఉద్యోగాలిస్తాం, అట్లా ఆశ పెట్టుకుంటా మీరు మోసం చేసుకుంటూ వచ్చారు. మరి ఆ 34,000 ఉద్యోగాలు పదేండ్లు అధికారంలో ఉండి, మీరెందుకు ఇవ్వలేకపోయారని నేను అడుగుతున్నాను. ఇంకొకటి, దాదాపుగా ఈరోజు వరకూ మా నోటీస్‌కు డబుల్ పింఛన్లు అంశం వచ్చింది. డబుల్ ఫించన్లు అంటే సర్వీసులో ఉండి రిటైర్ అవ్వడమో, లేదా, వాళ్ళ కుటుంబానికి వచ్చే రూ. 20,000/-, లక్ష రూపాయలు, ఇలాంటి పింఛన్లు తీసుకునే వాళ్ళు మీ హయాంలో దాదాపుగా ఇప్పటి వరకు మా నోటీసుకు వచ్చినవి 5,600. లక్ష్మమ్మ గారు కూడా రూ.24,000/- పింఛను తీసుకుంటుంది. లోకల్ అధికార్లు రికవరీ చేసినట్లుంది. అది మా నోటీస్‌కి రాలేదు. ఆమె రూ.24,000/- పింఛను తీసుకుంటుంది, ఇటు రూ.2,000/- పింఛను కూడా తీసుకుంటుంది. ఇంకొకటి ఉద్యోగులకు రెండు పింఛన్లు ఇస్తామని చెప్పారని వారు చెప్పారు. Yes, మీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, బస్సు డ్రైవర్ల తల్లిదండ్రులు కావచ్చు, వాళ్ళ పింఛన్లు కూడా తీసేశారు. కానీ, మీ నాయకులకు, మీ నాయకుల కుటుంబాలు, వాళ్ళ తమ్ములు, అన్నలు తీసుకున్నారు కార్పొరేషన్ల పేరు మీద, వాళ్ళ కుటుంబంలో పింఛన్లు తీసుకున్నారు, కానీ, వేరే చిరు ఉద్యోగుల యొక్క తల్లిదండ్రుల పింఛన్ మాత్రం మీరు తీసేశారు. కాబట్టి, మీరు మాట్లాడేటప్పుడు వాస్తవాలు చూసుకోవాలి.

మేము బాగా సంపద పంచినాం. 25 వేల కోట్ల రూపాయలు హైవేలు, ఫామ్ హౌజ్‌లకు, అదే విధంగా కట్టపడేటోళ్ళకు పట్టాల్లేవని మీరివ్వలేదు. మీరు ధరణి తీసుకొచ్చి పాపం పేదోల్లనేక మందికి పట్టాలివ్వకుండా ఎవరెవరికో పట్టాలిచ్చేసి, సాగులో ఉన్న వాళ్ళకి పట్టాలియ్యకుండా, రైతు బంధు రాకుండా అన్యాయం చేశారు కాబట్టే, గ్రామీణ ప్రాంత ప్రజలు మాకు పట్టం గట్టిన్రు సార్.

అదే విధంగా, పేదలకు ఇండ్ల విషయం. మీరిన్ని భవనాల గురించి చెబుతున్నారు. లక్షల మంది పేదలకు ఇండ్లు లేక ఇబ్బంది పడుతుంటే, మీరు ఏ పేదలకు ఇళ్లిచ్చారు. మీరు ఇండ్లు ఇవ్వలేదు, బంగ్లాల గురించి చెబుతున్నారు, పేదల బాధల గురించి మాట్లాడండి. కాబట్టి, ఇవాళ అనేక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంవత్సరాలు తరబడి, నెలలు తరబడి జీతాలియకుండా ఇబ్బంది పెట్టింది మీరు, మేము నిజంగానే అనుకున్నాం, మీరు ధనిక రాష్ట్రం, ధనిక రాష్ట్రం, బంగారు తెలంగాణ అని అంటే, బయట నుంచి మేము కూడా అదే అనుకున్నాం. తెలంగాణ బంగారు తెలంగాణనే, ధనిక రాష్ట్రమే అని అనుకున్నాం.

ఇవాళ మీరు ధనిక రాష్ట్రం మొత్తం అప్పులు చేసిచ్చిపోతే, ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయనట్లుగా అంటున్నారు. మీరెందుకు అమలు చేయలేదు. మేము ఆరు గ్యారెంటీలిస్తే, మేము రూ.500/- గ్యాస్ సిలిండర్ అంటే, రూ.400/-కే ఇస్తామన్నారు, రైతు బంధు రూ.15 వేలంటే, మీరు రూ.16 వేలన్నారు. ఎన్నికల ముందు మీరు కూడా మ్యానిఫెస్టోలో పెట్టారు. పదేండ్లు అధికారంలో ఉండి చేయలేరు గానీ, ఎలక్షన్ మ్యానిఫెస్టోలో మాత్రం పెట్టుకున్నారు. అంటే, మీరు మోసం చేద్దామనే కదా. మేము బయట నుంచి మా ప్రభుత్వం ఆశతోటి నిజంగా ప్రజలకు బాగు చేయాలని, మా ప్రభుత్వం ఇవన్నీ పెట్టినాం. మాకింకా టైం ఉంది. మీరు పదేండ్లలో చేయలేదు కదా. మీరు పేపర్ లీకేజీలు ఇచ్చారు, పేదలకు ఇండ్లు ఇవ్వలేదు, పింఛను కూడా 57 సంవత్సరాలకే ఇస్తావని, 2014-2018 వరకు అధికారంలో ఉన్నారు, 2018 మ్యానిఫెస్టోలో పెట్టారు, ఎప్పుడిచ్చారు, మూడున్నర ఏండ్ల తరువాత పెట్టారు. రెండు వేల రూపాయల పింఛన్లు కూడా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తరువాత పెంచారు.

కాబట్టి, ఇవన్నీ ఉన్నాయి. మేము నిజంగా అనుకున్నాం, అద్భుతంగా ధనిక రాష్ట్రం ఉంది. రైతులకు, ప్రజలకు అన్ని ఇద్దామనుకున్నాం, కానీ, ఆరు నెలలు కొన్ని సాధ్యం కాలేదు. మీరు రైతు ఋణ మాఫీ అని చెప్పి ఎనిమిది, పదేండ్లు చేశారు. అనేక విడతలుగా చేశారు. మేము ఒక్కొకటి చేస్తున్నాం. ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. కానీ, బాధంతా మీకే కనబడుతోంది.

**11.00 ఉ.** కానీ పదేపదే ఇవ్వలేదు, ఇవ్వలేదు, ఇవ్వలేదు అనొద్దు. ఇవ్వకపోతే ప్రజలు మాకు బుద్ధి చెప్పేటప్పుడు చెపుతారు. ఖచ్చితంగా ఇచ్చిన మాటకు మేము కట్టుబడి ఉంటాము. కొంచెం ఓపికతోని ఉండండి. మీరు కూడా చాలా చేయలేదు. కానీ మేము చేస్తాం, మేం చేస్తాం.

**శ్రీ కె. తారక రామా రావు**:- అధ్యక్షా, ఓపికతో ఉండ మంటున్నారు. ఓపిక ఉండాల్సింది మంత్రులకు మాకు కాదు. ట్రెజరీ బెంచెస్‌కి ఓపిక ఉండాలి, మాకు కాదు. ప్రజల తరపున అడగడమే మా ధర్మం. వంద రోజుల్లో చేస్తామని హామీ ఎవరు ఇవ్వమన్నారు. వందరోజుల గడువు ఎవరుపెట్టమన్నారు? మేమడిగామా, ప్రజలడిగారా? మీరు ఓట్లకోసం అడ్డగోలు మాటలు చెప్పి, వందరోజుల్లో అన్నీ చేస్తామని బిల్డప్‌లు ఇచ్చి ఈరోజు అడిగితే ఎందుకు కంగారుపడుతున్నారు అధ్యక్షా. మాకు ఐదేళ్ళు సమయం ఉందంటున్నారు. మరి ఎలక్షన్ హామీలల్లో అదే చెప్పాల్సింది. ఐదేళ్లలో చేస్తామని చెప్పేదుండేది. వందరోజుల్లో చేస్తామని ఎవరు చెప్పమన్నారు?

ఆసరా పెన్షన్లని వారు అన్నారు. అవును, మీరు 2014వ సంవత్సరంలో 200 రూపాయల పెన్షన్‌ని మాకు అప్పజెప్పిపోతే, దాన్ని పది రెట్లు పెంచి రూ. 2000/- చేసింది కేసీఆర్. ఆడపిల్లల పెళ్ళిళ్ళకు మీరు ఒక్క పైసా ఇవ్వలేదు. ఆడపిల్లల పెళ్ళిళ్ళకు ఒక లక్షా నూటపదహార్లు ఇచ్చింది కేసీఆర్. రైతులకు మీరు ఎన్నడూ ఒక్క పైసా ఇవ్వలేదు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదటి సారి రైతుల పెట్టుబడికి రూ. 72,000 కోట్లు కేటాయించింది కేసీఆర్. అధ్యక్షా, ఏమీ చేయలేదని మాట్లాడితే మాకు ఇంకొక గంటన్నా అవకాశం ఇవ్వండి ఏమి చేశామో మేము చెప్తాం. మంత్రిగారు కాబట్టి వారేమన్నా చెప్పొచ్చు అనుకుంటే కుదరదు.

ఉద్యోగాలెన్నిచ్చారని మంత్రిగారు అన్నారు. అధ్యక్షా, నేను మంత్రిగారికి చెపుతున్నాను, ఈ లిస్టును వారికి పంపిస్తాను. నాకు తెలుసు మీరడుగుతారని. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండు లక్షల ముప్పై రెండువేల ఉద్యోగాల కొరకు మేము నోటిఫికేషన్ ఇచ్చాము. ఒక లక్షా అరవైవేల ఎనభైమూడు ఉద్యోగాలు భర్తీ చేశాము. ఇంకొక నలభైవేల ఉద్యోగాల ఉద్యోగాలు.. మీరేదైతే ఈరోజు కాగితాలు ఇచ్చి ఫంక్షన్లు చేసుకుంటున్నారో అవన్నీ గత ప్రభుత్వంలో ఇచ్చినవే, మీరిచ్చినవి కాదు. అందుకే నేను తెలంగాణ యువత పక్షాన అడుగుతున్నాను. మీరేదైతే మాట చెప్పారో రెండు లక్షల ఉద్యోగాలిస్తామని, గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు మైనస్ చేసి.. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకొనుడు గాదు. మీరు ఉద్యోగాలివ్వండి. మొదటి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. మంత్రిగారికి సీతక్కగారికి మీద్వారా నేను ఈ లిస్టును పంపుతున్నాను, దయచేసి ఉద్యోగాల సంఖ్య చూసుకోండని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఇంకొక మాట కూడా చెపుతున్నాను. చిరు ఉద్యోగుల గురించి వారు మాట్లాడారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సరిసమానంగా పిఆర్‌సి ఇచ్చిన మొట్టమొదటి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. అధ్యక్షా, తెలుసుకోవాలి వారు. తెలుసుకోకుండా వారిట్లా మాట్లాడటం కరెక్టు కాదని గౌరవ మంత్రిగానిని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మేము ఏమీ చేయలేదు అన్నారు. సరే. నేనడుగుతున్నాను మరి మీరేంచేశారు? పోస్టులు పెంచమని అడిగితే, పోలీస్ జులుం. పోటీ పరీక్షలు పోస్ట్‌పోన్ చేయమని అడిగితే దౌర్జన్యం. ఉస్మానియా హాస్టల్లో జొరబడి

అరెస్టులు. సిటీ సెంట్రల్ లైబ్రరీలోకి చొచ్చుకుని వెళ్ళి అరెస్టులు. అమ్మాయిలను అరెస్టు చేసి, వారిని అర్ధరాత్రి వరకు వదిలిపెట్టరు. కిలోమీటర్ల దూరం నడిపించి క్యాంపస్‌లో ఉరికిస్తారు.

ఇంకా అవమానించే మాటలు.. గౌరవ ముఖ్యమంత్రిగారే అంటారు. గ్రూప్-2 పరీక్షని కొంతమంది నిరుద్యోగులు వాయిదా వేయమంటే. సన్నాసులే వాయిదా వేయమంటున్నారని, కోచింగ్ సెంటర్లకు డబ్బుల కోసం అడుగుతున్నారని మాట్లాడటం భావ్యమా అధ్యక్షా. ఎవరైతే మిమ్మల్ని అక్కడ కూర్చోపెట్టారో ఈరోజు వారిని అవమానించడం భావ్యమా?

డెప్యూటీ సిఎం గారిని వేము ఏమి అడుగుతున్నాము. భట్టి విక్రమార్కగారు ఇక్కడ ఉన్నప్పుడు చెప్పారు. గ్రూప్-1లో 1:100 పిలవండి, గ్రూప్-2 పోస్టులను 2000లకు, గ్రూప్-3లో 3000ల పోస్టులను పెంచండని మీరే అన్నారు. మెగా డిఎస్సీ.. మీరే అన్నారు 25000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని. మెగా డిఎస్సీ వేయండి. జి.ఓ.నెం.46 ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేస్తామని మీరే చెప్పారు. దయచేసి జి.ఓ.నెం.46ని కూడా సవరించండి. మీరు నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోమని అడుగుతున్నాము.

అధ్యక్షా, నేను ఇంకొక మాట అడుగుతున్నాను. మా పల్లా రాజేశ్వర రెడ్డిగారు రైతుల విషయంలో చాలా చెప్పారు. నేను కూడా కొన్ని విషయాలను మాత్రం చెపుతాను. అధ్యక్షా, బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో వ్యవసాయం నిజంగా ఒకస్వర్ణయుగం. తప్పకుండా రైతులకు మాత్రం ఈదేశంలో ఎన్నడూ జరగని విధంగా.. నేను ఊరికే చెప్పడం లేదు. ఇది కేంద్రప్రభుత్వం.. గౌరవ మంత్రిగారు ఆనాడు పార్లమెంటులో గౌరవ సభ్యులుగా ఉన్నారు. ఇది కేంద్రప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు. I will send it to you and all the Members also Sir. "Farmer suicides in Telangana dropped drastically" – 28th July, 2021- Times of India. "Telangana farmers suicide rate dips: Centre says lowest in the country".

భారతదేశంలోనే అత్యల్పంగా రైతుల ఆత్మహత్యలు నమోదు అవుతున్న రాష్ట్రం ఇది. ఎందుకు ఆత్మహత్యలు తగ్గాయి అధ్యక్షా, ఏకారణంచేత తగ్గాయి? ఒక్కటే ఒక్క కారణం ఏంటంటే.. కేసీఆర్ గారి ప్రభుత్వం వచ్చాక.. అధ్యక్షా మంత్రులు రన్నింగ్ కామెంట్రీ చేయడం సబబు కాదు. కేసీఆర్ గారి హయాంలో ఎట్లా ఉండేది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎట్లుందంటే, ఏడు నెలల కాంగ్రెస్ ఎన్నికలో వ్యవసాయం అంటే సంక్షోభం. కాంగ్రెసు రాగానే కరెంటు కోతలు. కాంగ్రెసు రాగానే సాగునీటి పంటలు ఎండుడు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి రాగానే టైంకు రైతుబంధు కూడా కట్ అయిపోయింది.

అధ్యక్షా, పదేళ్ళు ఆగిన అన్నదాతల ఆత్మహత్యలు ఈరోజు మళ్ళీ తిరిగి ప్రారంభమైనాయి. నేను ఊరికే చెప్పడం లేదు. నేను ఊరికే ఏదో మాటకోసం మాటగా చెప్పడం లేదు. నేను రిపోర్టు కూడా తీసుకుని వచ్చాను. నేను ఈ రిపోర్టును గౌరవనీయులైన డిప్యూటీ సిఎం గారికి కూడా పంపుతున్నాను. గతంలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే లిస్టు పంపండి నేను వారికి న్యాయం చేస్తానని ముఖ్యమంత్రిగారన్నారు. సార్ ఇది లిస్టు. మొత్తంగా ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 388 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. లిస్టును పేర్లతో సహా పంపుతున్నాను. ప్రభుత్వం చూసుకోవచ్చు. వారికి న్యాయం చేయాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, పదేళ్ళు లేని సాగునీటి కష్టాలు ఎందుకు మొదలయ్యాయి. రైతు చల్లగా ఉంటే, పల్లె పచ్చగా ఉంటది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కేంద్ర బిందువు, ఆయువుపట్టు అన్నదాత. ఈరోజు 47% మందికి మీరు చెప్పినసోపియో ఎకానమిక్ అవుట్‌లుక్‌లోనే రైతులే ఈరోజు

ఆలంబనగా ఉన్నారు. వారి బ్రతుకుదెరువు బాగుపడాలంటే పరిశ్రమలకు రాయితీ ఇచ్చినట్లే రైతులకు కూడా ఇన్‌పుట్ ఇవ్వాలి. రైతులకు కూడా రాయితీ ఇవ్వాలి కదా అధ్యక్షా. అందుకే రైతుబంధు తెచ్చాము. అందుకే రైతుబంధు తెచ్చాము. దయచేసి దానిలో కూడా అవసవ్యపు మాటలు మాట్లాడి దాన్ని కూడా కోత పెట్టే ప్రయత్నం ఏదైతే చేస్తున్నారో అది కరెక్టు కాదు.

ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు లేక సాగునీరు లేక బోర్లు వేసి బోర్లా పడి, ఆనాడు పంటలు పండక, అప్పులు తీర్చలేక, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటేనే మనందరం తెలంగాణ రాష్ట్రం కావాలని కోరాము. తద్వారా తెలంగాణ వచ్చింది. కానీ ఈరోజు మళ్ళొకసారి వ్యవసాయం సంక్షోభంలో మునిగే పరిస్థితి వచ్చింది. రైతు వెన్ను విరుగుతోంది. పల్లె కన్నీరు పెట్టే పరిస్థితి వచ్చింది. కల్లంలో ధాన్యం లేదు కళ్ళల్లో ధైర్యం లేదు. చిన్నా పెద్దా రైతు అనే తేడా లేకుండా 20,30 ఎకరాల భూమి ఉన్న రైతులు కూడా బ్రతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వచ్చిన మాట వాస్తవం కాదా? ఇది గౌరవ ఉప ముఖ్యమంత్రిగారికి తెలియదా?

వ్యవసాయాన్ని స్థిరీకరించాలని, రైతుకు భరోసా ఇవ్వాలని తెచ్చిన పథకమే రైతుబంధు పథకం. నూటికి తొంభైఎనిమిది శాతం మీరిచ్చిన సోషియో ఎకనామిక్ అవుట్‌లుక్ ప్రకారమే, నూటికి తొంభైఎనిమిది శాతం తెలంగాణలో ఈరోజు పక్కా చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. అందుకే చిన్నాపెద్దా అనే తేడా లేకుండా వ్యవసాయరంగం మొత్తం గాడిన పడాలనే ఉద్దేశ్యంతో ఒక నిర్ణయం తీసుకున్నాము. దరఖాస్తులు (మైక్‌కట్).. Speaker Sir, I need atleast another one hour, please. ఎందుకంటే అధ్యక్షా, దీనికంటే ముఖ్యమైన సబ్జెక్టు రాష్ట్రంలో ఇంకొకటి లేదు. గవర్నరు దగ్గరకు పోదాం, మళ్ళీ వచ్చినంక సభను నడపండి సార్. We will co-operate Sir.

**శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని):-** సార్, నేను గౌరవ సభ్యులకు చెపుతున్నాను. వారు మాట్లాడబట్టి సరిగ్గా గంట అయింది. ఈరోజు వారు అనేక అంశాలు మాట్లాడారు. అన్నీ విషయాలు కూడా మాట్లాడారు. సత్యదూరమైన విషయాలను కూడా చెప్పుకుంటూ వచ్చారు. మా మానిఫెస్టో పరంగా తీసుకున్న అంశాలన్నిటినీ కూడా వారు ప్రస్తావించారు. వారు కూడా మానిఫెస్టో పెట్టారు. ఎవరు నమ్మారు వారిని. మేము రూ. 2500/- మహిళలకు ఆసరాగా ఇస్తామంటే, వారు రూ. 3000/-లు అన్నారు. వాళ్ళని నమ్మారా ప్రజలు? నమ్మారా వాళ్ళను.

రైతుబంధు విషయంలో కూడా పెంచుతామని చెప్పారు, వాళ్ళని నమ్మారా? దివ్యాంగులకు మేము రూ. 6000/-లు అంటే వాళ్ళు రూ. 6016/-లు అన్నారు. ఎవరైనా నమ్మారా? ఒక్కసారి నమ్మారు. మేము 2018వ సంవత్సరంలో పెట్టిన మానిఫెస్టోలో మేము రూ. 2000/-లు అంటే వాళ్ళు రూ. 2500/-లు అని. అప్పుడు నమ్మారు, మోసపోయారు. మళ్ళీ ఈసారి కూడా మా మానిఫెస్టోని చూసి మేము రూ. 2500/- అంటే మీరు రూ. 3000/- అన్నారు, మిమ్మల్ని నమ్మారా?

మార్పు తీసుకువచ్చేది కాంగ్రెస్ పార్టీ అని నమ్మారు. అందుకోసమే మమ్మల్ని ప్రభుత్వంలో కూర్చోపెట్టారు. మా మానిఫెస్టో చదివితే.. 2014వ సంవత్సరంలో మీ మానిఫెస్టోలో సామాజిక న్యాయం చేస్తాం, ఈ రాష్ట్రంలో దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పారు. మొట్టమొదటి అడుగు దళితుడిని, దళిత సోదరుడిని ముఖ్యమంత్రిగా చేస్తామని వారిచ్చిన హామీని తుంగలో తొక్కి, సామాజికన్యాయం గురించి వారు ఈరోజు మాట్లాడే అర్హత ఉందా అధ్యక్షా.

రైతులకు సంబంధించి .. మా దగ్గర లెక్కలు ఉన్నాయి. పోలీసుల గురించి కూడా చెపుతున్నారు. మౌఖికంగా వారు ఆదేశాలిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి

వ్యతిరేకంగా వార్తలు రావద్దు, వస్తే బాగుండదని కమీషనర్లందరికీ చెప్పారు. మేమేమంటున్నాము కేటిఆర్ గారు లేచి మాట్లాడుతున్నారంటే.. భట్టిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొన్ని అంశాలు ప్రస్తావనకు రాకుండా ఉంటే ఆ అంశాలను ప్రస్తావనకు తీసుకువచ్చే ప్రయత్నం చేయండి. బడ్జెట్‌కు సంబంధించిన అంశాల విషయంలో ఇంకా ఇది పెడితే బాగుంటుందని సలహాసూచనలు ఇవ్వమని చెపుతున్నాను.

**11.10 ఉ.** అధ్యక్షా, మళ్లా వారు ఎలక్షన్ స్పీచ్ మొదలు పెట్టారు. కేసీఆర్ గారంటే అది కేసీఆర్ గారంటే ఇది అని. మళ్లా మేము ఉల్టా మొదలుపెట్టామనుకోండి, కేసీఆర్ గారంటే అది, కేటీఆర్ గారంటే ఇది, అది కాదు అధ్యక్షా. ఈ రోజు అప్రాప్రియేషన్‌కి సంబంధించి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటి సారి బడ్జెట్ ప్రవేశపెడతా ఉన్నాం. మొట్టమొదటిసారి బడ్జెట్‌కే ఇంత భయపడితే, రాబోయే కాలంలో ఇంకా నాలుగున్నర సంవత్సరాలలో నాలుగు బడ్జెట్లను ప్రవేశపెట్టబోతా ఉన్నాము. దానికెంత ఉలిక్కిపడతారో. కేటీఆర్‌గారికి నేను చెప్పేది ఏమిటంటే మీకున్న అనుభవం, మీకున్న పరిజ్ఞానం, మీకు ఉన్న ఆలోచనలు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇంకో మెట్టుకి తీసుకువెళ్లే ప్రయత్నంలో భాగంగా, ఈ విధంగా చేస్తే బాగుంటుందని మీరు సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నాం గాని, మళ్లా తిరిగి పది సంవత్సరాల నుండి ఏం చేసినం, ఏం చేసినం అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు మేము చెబుతున్నాం, ఎస్ మీరు చేసిన్రు, ఏ విధంగా చేసిన్రో ప్రజలు చూసిన్రు. ప్రజలు కూడా అనుభవించిన్రు. ప్రజలు మార్పు రావాలని కోరుకున్నారు. మార్పు తీసుకువచ్చే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నాం అధ్యక్షా. ఊ అంటే, ఆ అంటే ఆరు గ్యారెంటీలు అంటారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించి నిన్న కూడా ముఖ్యమంత్రిగారు, డెప్యూటి ముఖ్యమంత్రిగారు రైతు రుణ మాఫీకి సంబంధించిన హామీ గురించి ఇబ్బంది వచ్చినా, ఆర్థిక వ్యవస్థ సక్రమంగా లేకున్నా, చాలా స్పష్టతతో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనే కృత నిశ్చయంతో, చిత్తశుద్ధితో, కన్విక్షన్‌తో, కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్న తరుణంలో ఈ విధంగా చేయమని సలహా, సూచనలు ఇవ్వండి. మొట్టమొదటి సారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతా ఉన్నాము. పూర్తి స్థాయి బడ్జెట్. దయచేసి ఇప్పటికైనా, కంక్లూజన్‌లో అయినా మీరు మంచి సలహా, సూచనలిస్తారని ఆశిస్తున్నాను.

**శ్రీ కె. తారక రామా రావు**:- అధ్యక్షా, ఇప్పటికి ముగ్గురు మినిస్టర్లు ఇంటర్వీన్ అయినారు. డెప్యూటి సిఎంగారు, సీతక్కగారు, అదే విధంగా ఎల్.ఎ. మినిస్టర్‌గారు. నేను తమర్ని కోరుతున్నాను. మాకు అన్‌ఇంటరప్టెడ్‌గా సమయం ఇవ్వండి, తొందరగా కంక్లూడ్ చేస్తాం. మధ్యలో వాళ్లు రిజాయిండర్లు, రిపార్టియేట్‌లు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇందాక వారు చెప్పారు సలహాలు, సూచనలు ఇవ్వండని. ఇస్తాం సార్. పంజాబ్‌ను తలదన్నే విధంగా తెలంగాణ దేశానికి ధాన్యం అమ్మే స్థితికి తీసుకువచ్చిన మాట వాస్తవమా, కాదా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు సభ ద్వారా ప్రజలకు చెప్పాలి. నిజంగా తెలంగాణ పంజాబ్, హర్యానాను తలదన్నే విధంగా వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలో అగ్రభాగంలో నిలబెట్టిన మాట వాస్తవం కాదా? నేడు తెలంగాణ పొలాల్లో వరి నాట్లు వేయడానికి పక్క రాష్ట్రాల నుండి కూలీలు మన దగ్గరకు వలస వస్తున్న మాట వాస్తవం కాదా? మీరంటున్నారు. రైతుబంధు దుర్వినియోగం అని ఇప్పుడే మంత్రిగారు కూడా మాట్లాడారు. అసలు రైతు కష్టానికి ఖరీదు కట్టడమే తప్పు అధ్యక్షా. శ్రీశ్రీ గారు అన్నారు–

పొలాలన్నీ హలాల దున్ని ఇలాతలంలో హేమం పిండగ, కర్షక వీరుల కాయం నిండా

కాలువగట్టే ఘర్మజలానికి ఖరీదు కట్టే షరాబు లేడోయ్...

అని ఒక కవితలో శ్రీశ్రీగారు అన్నారు. అంటే రైతు కష్టానికి వెల కట్టలేము. అనే మాట నేను వారికి చెబుతా

ఉన్నా అధ్యక్షా. మంత్రుల రన్నింగ్ కామెంటరీ బంద్ చెయ్యండి అధ్యక్షా. ముఖ్యమంత్రిగారే అన్నారు అధ్యక్షా, మేము అనలేదు. వారు ఏమన్నారు అధ్యక్షా? ముష్టి పదివేలేంది, కేసీఆర్ బిచ్చమేసినట్లు పదివేలిస్తున్నడు, నేను పదిహేను వేలిస్తా, రైతు భరోసా అన్నారు అధ్యక్షా. మరి ఇవ్వాళ ఎందుకివ్వలేదు? ఎందుకు పెట్టలేదు ఈ బడ్జెట్‌లో? అందుకే అడుగుతున్నాము. రైతుల్ని అనుమానిస్తాం, అవమానిస్తం, ఆంక్షలు పెడతాం, అగ్ని పరీక్షలు పెడతాం, నిందలు వేస్తాం అంటే ఊరుకోం అధ్యక్షా. తప్పకుండా మాట్లాడతాం. ఖజానాలో సొమ్మంతా కర్షకుడే మింగేసినట్లు, గోరంతలు కొండంతలు చేసి ప్రాపగాండ చేయడం భావ్యమేనా అధ్యక్షా? ఒక బడా బడా బాబులు భారతదేశంలో పద్నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ పన్ను మాఫి చేస్తే మాట్లాడం అధ్యక్షా మనం. కాని రైతుకు మాత్రం డెబ్భెరెండు వేల కోట్ల రూపాయలు ఆరు,ఏడు దఫాలుగా ఇస్తే, రైతు బంధు రూపంలో అందులో 24 వేల కోట్లు దుర్వినియోగం అంటూ గగ్గోలు పెట్టడం ఏ రకంగా వాస్తవం అధ్యక్షా ఆలోచించండి. ఏ రకంగా సమంజసం ఆలోచించండి. జనరల్‌గా అధ్యక్షా, రైతుబంధు నాట్లు పడేటప్పుడు వేస్తారు. వీళ్లేమో ఓట్లు పడేటప్పుడు వేశారు రైతుబందు. పరుచాలేదు. మరిప్పుడు ఓట్లు అయిపోయినయి. ఇప్పుడు ఏస్తరా, ఎత్తగొడతరా, రైతుబంధు చెప్పాలని గౌరవ డెప్యూటి సీఎం గారిని నేను కోరతా ఉన్నా. ఇందులో అయితే నిధుల్లేవు. నేను అందుకే అంటున్నా. శ్రీధర్‌బాబు గారు అడిగారు. చెప్పండి సూచనలు అని. యస్. I am making a suggestion. రీ అప్రాప్రియేట్ చెయ్యండి. రైతు భరోసాకు నిధులు పెట్టండి. పదిహేనువేల రూపాయలు ఇవ్వండి, మీరిచ్చిన మాట ప్రకారం. రైతులకు అన్యాయం చేయవద్దు అని మేము విజ్ఞప్తి చేస్తా ఉన్నాము. వారు చెప్పారు– కౌలు రైతులకు ఇస్తామన్నారు. 26 లక్షల మంది కౌలు రైతులున్నారని వారే చెప్పారు. ఇవ్వాళ వాళ్లందరూ కళ్లలో వొత్తులు వేసుకుని చూస్తున్నారు. కౌలు రైతులకు రేవంత్‌రెడ్డిగారు బహిరంగ లేఖ రాశారు. 26 లక్షల మందికి అధికారంలోకి రాగానే పెట్టుబడి సాయం చేస్తామని. గుర్తించినా 26 లక్షల మంది కౌలు రైతుల్ని? బోనస్ అన్నారు ఐదు వందల రూపాయలకి. మేనిఫెస్టోలోనేమో రూ.2183 ఎంఎస్‌పి అంటారు గ్రేడ్ ఏ దొడ్డు వడ్లు. కాని చెప్పేది మాత్రం సన్న వడ్లు పండిస్తే బోనస్ అని. ఇదెక్కడి మాట అధ్యక్షా? అందుకే రైతు డిక్లరేషన్‌లో చెప్పింది దయచేసి నిలుపుకోండి. అదే మాదిరిగా నేను మరొకటి రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు చెప్పారు– PM FBY పథకంలో మేము జాయిన్ అవుతున్నాము అని, ప్రైమ్ మినిస్టర్ ఫసల్ బీమా యోజన. I request the Hon'ble Deputy Chief Minister. Sir this is the statement of Gujarat Chief Minister Sri Vijay Rupani. గుజరాత్, ప్రధాన మంత్రిగారి స్వంత రాష్ట్రం. ఏ ప్రధాన మంత్రయితే ఫసల్ బీమా యోజన తెచ్చిండో ఆ ప్రధాన మంత్రి స్వంత రాష్ట్రం గుజరాతే ఈ ఫసల్ బీమా యోజన బేకారని చెబుతున్నది. వాళ్లు చేరలేదు. మనమెందుకు అందులోకి పోతున్నామని అడుగుతున్నా. మేమందుకే దాన్ని పట్టించుకోలేదు ఇదివరకు. కాని మీరు అందులోకే పోతామంటున్నారు. దయచేసి మీరు పరిశీలించాలి. దయచేసి ఫసల్ బీమా యోజనకు కేటాయించిన పైసలు వేరే రూపంలో పెట్టండి, రీ అప్రాప్రియేట్ చేయండని ఈ అప్రాప్రియేషన్ బిల్లులో నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక రుణ మాఫీ కథ. ఎట్లుదంటే వీళ్లది పంచ పాండవులు, మంచం కోళ్ల కథ అధ్యక్షా. ఏకకాలంలో అని రెండు, రెండు ప్రకటనలు ఇస్తారా ఎక్కడన్నా? ఏక కాలంలో రుణ మాఫీ చేస్తే, ఒకటే ప్రకటన ఇవ్వాలి. ఏక కాలంలో రుణ మాఫీకి రెండు సార్లు ప్రకటనలు, మీ పత్రికల నిండా వీళ్ల ముఖారవిందాలు. నేను అడిగేది ఒకటే అధ్యక్షా. దయచేసి రైతులను మోసం చేయడం ఆపండి. నిన్న ముఖ్యమంత్రిగారు చెబుతారు, ప్రభుత్వం చెబుతుంది. లక్షన్నర రూపాయల దాకా రుణ మాఫీ అయిపోయిందన్నారు. కేసీఆర్‌గారు మొదటిసారి

లక్షరూపాయల రుణ మాఫీ చేస్తేనే దానికి అయింది రూ. 16 వేల కోట్లు. మరి మీరు లక్షన్నర చేస్తే ఎందుకు కేవలం 11, 12 వేల కోట్లే అవుతున్నది? ఇది రైతులకు తెలవదా? ఎన్ని కటింగులు పెడుతున్నారు మీరు? ఎంతమంది మీద ఆంక్షలు పెడుతున్నారు. రేషన్ కార్డుల పేరిట, ఫ్యామిలి పేరిట, ఎంత మంది ఇబ్బంది పడుతున్నారో గౌరవ ఎమ్మెల్యేలు మీ మీ నియోజక వర్గాల్లో అడగితే తెలుస్తుంది. వీళ్లు చెప్పారు మొదట– రుణ మాఫీకి రూ. 40 వేల కోట్లు అని. తరువాత 35 వేల కోట్లు అన్నారు. తరువాత కేబినెట్లో 31 వేల కోట్లన్నారు. మరి బడ్జెట్లో చూస్తే రూ.25 వేల కోట్లు. అంటే ఆఖరికి ఎక్కడ ఆగుతుందో తెలవదు. ఇప్పటిదాకా చేసింది కేవలం 12 వేలు, చారాణా కోడికి బారాణా మసాలా అన్నట్లు పత్రికల్లో ప్రకటనలు మాత్రం రెండుసార్లు, మూడుసార్లు ఏకకాలంలో రుణ మాఫికి అధ్యక్షా. హిపోక్రసీ అంటే ద్వంద్వ ప్రమాణాలు అంటే డబుల్ స్టాండర్డ్స్ అంటే .. పి.ఎం. కిసాన్ పథకం. వీళ్లు ప్రతి విషయంలో కేంద్రంతో తలపడతారు. కేంద్రం మీద మొన్ననే ఒంటికాలితో లేచారు యూనియన్ బడ్జెట్లో ఏమీ ఇవ్వలేదని. మరి పి.ఎం. కిసాన్ ఏదైతే రైతుబంధుని కాపీకొట్టి పెట్టుకున్నారో కేంద్రం వాళ్లు ఇవ్వాళ మీరు దాని కండిషన్స్ తీసుకుని రుణ మాఫి చేస్తామంటే ఇది అన్యాయం కాదా అధ్యక్షా? దయచేసి ఆలోచించాలని నేను పెద్దల్ని కోరుతా ఉన్నా.

ఇంకొక్క మాట కూడా అడుగుతా ఉన్న అధ్యక్షా. కేవలం రైతుల్నే కాదు, మహిళల్ని కూడా మోసం చేశారు వీళ్లు. మరి మహిళల విషయంలో నేను ఒక్క మాట చెబుతున్నాను. కోటి మందిని కోటీశ్వరుల్ని చేస్తామన్నారు. తప్పకుండా చెయ్యండి, we welcome it. కోటిమందిని కోటీశ్వరుల్ని చేస్తామన్నారు. ఈ మాట కూడా తప్పకుండా మహిళలు అడుగుతారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు, (ఒక నివేదికను సభలో ప్రదర్శించి చూపుతూ) ఇది ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ రికార్డు, నేను దీనిని తమరి ద్వారా ఇండస్ట్రీస్ మినిస్టర్గారికి పంపిస్తున్నాను. Highest number of MSMEs with female ownership 40% top State ఏది అధ్యక్షా, మన తెలంగాణ. భారతదేశ సగటు 20 పర్సెంట్, దీనిని గౌరవ పరిశ్రమల శాఖ మంత్రిగారు చూసుకోవాలని నేను కోరుతున్నాను.

ప్రతి నెలా మహిళలకు రూ.2,500 ఇస్తామన్నారు. ఈ రాష్ట్రంలో కోటి, అరవై ఏడు లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తా ఉన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలు. ఏడు నెలలైనా ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉంది. రెండువేల ఐదువందల రూపాయలు రాలేదు. ఆడబిడ్డలందరికీ మీరు, ఒక్కొక్క ఆడబిడ్డకు నెలకు ఇరవై వేల రూపాయలు బాకీ పడ్డారు. వెంటనే ఇచ్చే ప్రయత్నం చెయ్యండి. రీ అప్రాప్రియేట్ చెయ్యండి. I request the Hon'ble Finance Minister. ఇంకేదన్నా రంగానికి కొత పెట్టండి, కాని మా ఆడబిడ్డల ఉసురు మంచిది కాదు. తప్పకుండా వారికి రెండువేల ఐదు వందల రూపాయలు, కోటి అరవై ఏడు లక్షల మంది ఆడబిడ్డలకు ఇవ్వాలని చెప్పి నేను కోరుతా ఉన్నా. అధ్యక్షా, మహాలక్ష్ములకు మహా మోసం. తులం బంగారమేమో తూచ్ అయిపోయింది. ప్రతి యువతికి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవుగాని, లాఠీలు మాత్రం పిల్లల మీద విరుగుతా ఉన్నాయి.

ఇక విద్యార్థుల విషయానికి వస్తే చాలా చెప్పారు. ఐదు లక్షల విద్యా భరోసా కార్డు అన్నారు. ఇప్పటివరకు లేదు బడ్జెట్లో. రూపాయి లేదు. I request the Hon'ble Finance Minister. రీ అప్రాప్రియేట్ చెయ్యండి. పిల్లలకు మీరు ఏదైతే చెప్పారో ఐదు లక్షల విద్యా భరోసా కార్డు వెంటనే ఇచ్చి, భరోసా ఇవ్వండి. మేము 1022 గురుకులాలు పెట్టి, పేద పిల్లలను డాక్టర్లు, ఇంజనీర్లుగా చేసినాము. కాని ఈరోజు చూస్తా ఉన్నాం, ఆ పేద బిడ్డలకు గురుకులాల్లో మీరు భోజనం కూడా సరిగా పెట్టడం లేదు. ఈ రోజు ఆసుపత్రుల్లో, నాదగ్గర కటింగులున్నాయి, మీకు కావాలంటే పంపిస్తాను. భువనగిరి హాస్టల్లో విద్యార్థి మొన్ననే చనిపోయాడు ఫుడ్ పాయిజన్తో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లో. అదే విధంగా జెఎన్టియు హాస్టల్లో ఎలుకలు,

పిల్లలు సాంబార్‌లో ఈతలు కొడతా ఉన్నాయి. అదే విధంగా ఇంకా చాలా గురుకులాల్లో భోజనం నాణ్యత లేదని చెప్పి పిల్లలు విషాహారం తిని, ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం దృష్టి పెట్టాలని నేను కోరుతున్నాను. అధ్యక్షా, మాకు మెస్సేజ్‌లు వస్తున్నాయి. దయచేసి దీనిని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

11.20 ఉ. **శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్** (ధర్మపురి):- అధ్యక్షా, దళిత సమాజం గురించి, దళిత విద్యార్థుల గురించి గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం విషయంలో రాజ్యాంగనిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు ఆరోజు ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటు గురించి సూచించారు. ఆనాటి ఆర్టికల్ ప్రకారం వచ్చినటువంటి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఒక దళితునిగా, ఒక పెద్దపల్లి హరిజనవాడలో పుట్టినవాడిగా మేము అనుకున్నాము. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో దళితుల కుటుంబం నుండి ఎక్కడ డప్పు కొట్టాలన్నా, కట్టె పట్టాలన్నా, ధర్నా చేయాలన్నా మా దళిత సోదరుడే మావాడే ముందే ఉండాలని కేసీఆర్ గారు అనేక సందర్భాల్లో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి దళితుడిని కుర్చీలో కూర్చోబెడతా అంటే శభాష్ రా అనుకుని కొండంత ఆశపడ్డాము. మేము ఎప్పుడు కూడా ముఖ్యమంత్రి పదవిని ఆశించలేదు. కేసీఆర్‌గారు ఉద్యమ సమయంలో అనేక సందర్భాల్లో మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే కుర్చీలో కూర్చోబెడతా, కూర్చోబెట్టక పోతే తలకాయ నరుక్కుంటా అన్నాడు. తలకాయ నరుక్కోవలసిన అవసరం లేదు. మాకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మరొక మాట కూడా అన్నాడు. భూమి లేకపోతే కుర్చీ వేసుకొని భూమి కొనిస్తా అన్నాడు. 2014-15 నుండి 2023-24 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు వరకు దళితులను అత్యంత మోసం చేసినవారు ఎవరంటే బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

లెక్కలతో సహా చెబుతున్నాను. ఒక దళితునిగా, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌గారిని దేవునిగా భావించే మేము, ఆ వర్గం నుండి వచ్చినవారిగా మాకు జరుగుతున్న అన్యాయానికి మాకెంత బాధ అవుతుంది అంటే.....మేము శాసన సభకు కొత్తగా ఎన్నికైనాము. నేను జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా చేసినప్పటి నుండి శాసనసభ్యుడిగా గౌరవకేటీఆర్, హరీష్ రావుగార్ల చతురత తెలుసు. వారికి ఏ విధంగా ఉందంటే వీరందరూ వచ్చి ఈ కుర్చీలలో దేనికోసం వచ్చి కూర్చున్నారు అనే విధంగా ఉంది. బంగ్లాలు కట్టుకున్నారు, సెక్రటేరియట్లు కట్టుకున్నారు. మేము ఎందుకొచ్చి కూర్చున్నారని ఆక్రోశంతో ఉన్నారు. 2014-15 నుండి 2023-24 వరకు రాష్ట్రంలో మా దళితులకు పెట్టిన ఖర్చు రూ.73,783కోట్లను బడ్జెట్‌లో చూపించి, రూ.28,135 కోట్లను ఈరోజు వరకు ఖర్చు పెట్టలేదు. 2013లో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా చట్టాన్ని చేసి చట్ట ప్రకారం మాకు ఖర్చు పెట్టవలసిన నిధులను ఖర్చు పెట్టలేదు అధ్యక్షా. దళితబంధుకి సంబంధించిన జీ.ఓ అధ్యక్షా ఇది. నేను జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా పనిచేశాను. జీఓని ఇచ్చినప్పుడు సెలక్షన్స్‌కు సంబంధించి ఎవరు సెలక్షన్స్‌లో ఉండాలి, ఎవరి ద్వారా సెలక్షన్స్ జరగాలి, ఏ విధమైన అర్హతలుండాలి, ఏ విధంగా జరగాలనేటటువంటి గైడ్‌లైన్స్‌ను ఇవ్వడం జరుగుతుంది. 2021-22 జీఓలో మీరు ఏ విధంగా ఇచ్చారు. స్థానికంగా ఉన్న కలెక్టర్‌గారు, స్థానికంగా ఉన్న టిఆర్ఎస్ ప్రతినిధులు లిస్టులు తీసి ఇస్తే ఇవ్వడం జరిగింది. రూ.39 వేల 841 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, రూ.3 వేల 884 కోట్లును మాత్రమే మా దళిత సోదరులకు దళిత బంధుని ఇవ్వడం జరిగింది. ఇది ఎంత బాధాకరమైన విషయం. బీఆర్ఎస్ పింక్ కలర్ కండువాలు కప్పుకుని భజన చేసిన వారికి ఇచ్చారు తప్ప పేదవారికి ఒక్కరికి ఇచ్చినా నేను దేనికైనా సిద్ధమే. పేదలైన దళిత కుటుంబాలకు సంబంధించి ఆ కుటుంబానికి ఆధారం లేని వారికి ఎవరికైనా ఇచ్చారేమో చూపించమనండి అధ్యక్షా. నా జగిత్యాల జిల్లాకు సంబంధించి ఎస్సీ కార్పొరేషన్‌లో ఒక

అధికారిని పెట్టారు. నా జిల్లాకు చెందిన సాంఘిక, సంక్షేమ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇక్కడ టిఆర్ఎస్ పార్టీలో ముందు విప్‌గా నియమించబడ్డారు, తర్వాత మంత్రి అయ్యారు. మంత్రి ఎట్లా అయ్యారో తెలుసా అధ్యక్షా. నా కడుపు కొట్టి ఎలక్షన్ ఆఫీస్ కౌంటింగ్‌లో క్రింద, మీద చేసి మంత్రి అయ్యారు. మంత్రి అయ్యాక జిల్లాకి సంబంధించిన దళితులందరికీ దళిత బంధు, ఎస్సీలకు లోన్లు ఇస్తాడని, దళితులను ఆదుకుంటారని ఆయన ఆ శాఖ మంత్రి అయినప్పుడు నేను అనుకున్నాను.

గౌరవ సభ్యులు కేటీఆర్‌గారు అమెరికా వెళ్తున్న పిల్లలకు పెద్ద ఎత్తున లోన్లు ఇచ్చామని ఇప్పుడే చెప్పారు. ఈరోజు బెస్తలకు కార్పొరేట్ స్థాయిలో దళిత పిల్లలు చదువుకునే విధంగా మాకు అవకాశం ఇస్తే ఈ రాష్ట్రంలో 2014 నుండి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చేరోజు వరకు దాదాపు 1800మంది విద్యార్థులకు దాదాపు రూ. 50 కోట్లు మెస్ బిల్లులను చెల్లించలేదు. మా ప్రభుత్వంలోని మ్యానిఫెస్టోలో, ప్రభుత్వ పథకాల్లో గౌరవ రేవంత్ రెడ్డిగారి పక్కన మా దళిత ఉప ముఖ్యమంత్రి ఫోటోను వేయడం జరుగుతుంది. 2013-14 నుండి 2024 వరకు కేసీఆర్ ప్రక్కన ఒక్కదళితుని ఫోటో ఉన్నదా అని అడుగుతున్నాను. ఆరోజు డెప్యూటీ సిఎం గా ఉన్న అభం శుభం తెలియని మా సోదరుడిని రాత్రికి రాత్రే బర్తరఫ్ చేశారు. మా దళితుల పట్ల టిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నేను చెప్పిన లెక్కల్లో చిన్న తప్పు ఉన్నా దేనికంటే దానికి సిద్ధమని సభా ముఖంగా తెలియజేస్తున్నాను. దళితులకు ఇంత అన్యాయం, నష్టం చేసి మా 5వ తరగతి నుండి 10 తరగతి చదువుకునే విద్యార్థుల మెస్‌లకు సంబంధించి నెలకు ఒక వెయ్యి రూపాయలు, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు రూ. 1500 ఇస్తారా? ఈనాడు ఎస్సీలను, పేదవారిని అన్ని విధాలుగా బాగుపరిచామంటే 2014 -15 నుండి 2023-24 వరకు బిల్లులను వాళ్లే అధికారంలో ఉన్నప్పుడు ఇవ్వాలి. పేదవారికి సంబంధించినటువంటి ఏ గ్రామానికైనా వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరిని చూపిస్తాను. ప్రతి ఒక్క గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఉంటాయి. వీళ్లు కట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఉన్నాయా అని అడుగుతున్నాను. పేదవారికి మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు. ఆ విషయం దేవుడికెరుక. 2009 నుండి నా ధర్మపురి నియోజక వర్గం నుండి గెలిచినా ఓడినా ప్రజల మధ్య ఉన్న కార్యకర్తగా పెద్దలు ఆ ఇందిరమ్మ తల్లి, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, జీవన్ రెడ్డి, భట్టి విక్రమార్కగార్లనాయకత్వంలో చెబుతున్నాను. నా నియోజక వర్గంలో పేదవారికి సంబంధించిన 1000 ఎకరాల మిగులు భూమి ఉంది. ఇప్పటి వరకూ దానిని పంచలేదు. బీఆర్ఎస్ వాళ్లు అంటారు పేదవారిని, మా దళితులను ముఖ్యమంత్రిని చేస్తామంటారు, మూడు ఎకరాల భూమి ఇస్తామంటారు, ఉద్యోగాలు ఇస్తామంటారు. మెస్ బిల్లులు ఇవ్వలేదు. మాకు చెప్పిన 10 ఎకరాల భూమికి సంబంధించి బడ్జెట్‌లో అమలు చేయని దుస్థితి బీఆర్ఎస్ ప్రభుత్వానిదని చెబుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు**:- స్పీకర్ సార్, ఇది కొత్త సాంప్రదాయం సార్. మంత్రులు రిప్లై ఇవ్వడం లేదు. సభ్యులు, గౌరవ విప్‌లు సమాధానాలు ఇస్తున్నారు. వారికి ఇంత ఆవేశం ఎందుకు అధ్యక్షా? మైకు ఇవ్వండి, తప్పకుండా వారు సావధానంగా మాట్లాడాలంటే మాట్లాడమనండి. మేము మాట్లాడుతుంటే అంతరాయం కలిగించి మీరేమో సమయం అయిపోయింది అంటారు. ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా. గత అరగంట సమయం నుండి మంత్రిగారు, విప్‌గారే డిస్టర్బ్ చేశారు. దయచేసి మీరు నాకు సమయం ఇవ్వండి.

ట్రైనింగ్ లేదు అని నేను ఒక కారణంతో అన్నాను. ఈరోజు విప్‌లు మాట్లాడినా, మంత్రులు మాట్లాడినా సమాచారం లోపంతో మాట్లాడుతున్నారు. బెడ్‌రూమ్ ఇండ్లు ఎక్కడ కట్టారని గౌరవనీయ మంత్రిగారు అంటున్నారు. మనం కుర్చున్న హైదరాబాదులోనే లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టాము. కావాలంటే మున్సిపల్ మంత్రిగారిని, అధికారులను అడిగి చెక్ చేసుకోండి.

మ్యానిఫెస్టోలో దళిత ముఖ్యమంత్రి అని పెట్టారని వారు మాట్లాడుతున్నారు. మేము మ్యానిఫెస్టోలో ఎక్కడా పెట్టలేదు. కావాలంటే మీరు చూపెట్టండి, చర్చ పెట్టండి. ఎట్లాగు శ్రీధర్ బాబుగారు కరెక్ట్ చేస్తారు. I am telling you correct your self. అధ్యక్షా, వీళ్లకు ఇంత బాధ ఎందుకు? అంబేద్కర్ మీద వీళ్లకు ప్రేమ పొంగిపోతోందా అని నేను అడుగుతున్నాను. అంబేద్కర్ మీద ప్రేమ ఉంటే మేము ఏం అంటున్నాము అధ్యక్షా, మేము ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల ఎత్తున్న డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని మేము పెట్టడం జరిగింది. సచివాలయానికి డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టడం జరిగింది. మీరు మొన్న ఏప్రిల్ 14వ తేదీ నాడు 125 అడుగుల ఎత్తున్న డా. బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి కనీసం పూలు చల్లె సంస్కారం లేని ప్రభుత్వం ఇది. వారు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? ఈ మంత్రుల రన్నింగ్ కామెంట్రీ ఏమిటి అధ్యక్షా.?

(అంతరాయం)

మైకు ఇవ్వండి అధ్యక్షా వారికి. ఏం పద్ధతి సార్ ఇది. మెస్ ఛార్జీల గురించి మాట్లాడుతున్నారు. విచిత్రం ఏమిటంటే పాపం వీరికి తెలియదు. కాంగ్రెస్ పార్టీ ఏదో నిన్ననే ఆకాశంలో నుండి ఊడిపడినట్లు, ఇదివరకు లేనట్లు. 50 సంవత్సరాలు ఈదేశాన్ని, ఈ రాష్ట్రాన్ని నడిపింది మీరే కదా. శత కోటి సమస్యలకు మూలం మీరేకదా. ఈరోజు మీరు మాట్లాడితే ఎట్లా. మెస్ ఛార్జీలు ఎంత పెంచడం జరిగిందో సభ్యులకు తెలియదు. మా ప్రభుత్వంలో ఎవరూ దండం పెట్టాల్సిన అవసరం లేదు, దరఖాస్తులు పెట్టవలసిన అవసరం లేదు. ధర్నాలు చేయవలసిన అవసరం లేదు. మేము మెస్ ఛార్జీలు పెంచడం జరిగింది. కావాలంటే ఇంకా పెంచండి. మేము వద్దు అనడం లేదు కదా. దళిత బంధు గురించి మాట్లాడుతున్నారు. భారతదేశ స్వాతంత్ర్యానంతరం 75 సంవత్సరాలలో ఏ ముఖ్యమంత్రిగాని, ఏ ప్రధాన మంత్రి గాని, ఒక దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఇవ్వాలన్న ఆలోచనకోఆర్గారు వచ్చేదాకా చేశారా అధ్యక్షా.

**11.30 ఉ.** అధ్యక్షా, ఇవాళ వీరు మాట్లాడుతున్నారు. I am saying it with utmost sincerity హాస్టళ్ళలో incidentలు జరుగుతున్నాయి. ఎలుకలు వస్తున్నాయి. పిల్లలు విష ఆహారం తిని ఇబ్బందుల పాలవుతున్నారు. హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి సార్. గౌరవ డెప్యూటీ సిఎం గారికి పంపండి. దయచేసి చూడమని చెప్పండి. పేద విద్యార్థుల విదేశీ విద్య కల నెరవేర్చాలని 6,651 మంది పేద విద్యార్థులు అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పేరు మీద, మహాత్మా జ్యోతిబా పూలే స్కాలర్‌షిప్ పేరు మీద అదే విధంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్కాలర్‌షిప్ పేరు మీద దాదాపు 6,651 మందిని రూ.20 లక్షల చొప్పున ఇచ్చి పంపించాము. ఈనాడు వారు మాకు మెసేజ్‌లు చేస్తున్నారు. అన్నా, మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ మీ ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ రావట్లేదని లండన్, అమెరికా నుండి మెసేజ్‌లు వస్తున్నాయి. అవన్నీ ఫార్వర్డ్ చేయమంటే నేను భట్టి విక్రమార్కగారికి ఫార్వర్డ్ చేస్తాను. అధ్యక్షా, మీరు చెప్పారు. మీకు నిజంగా దళితులపై ప్రేమ ఉంటే, దళిత బంధు కాదు అంబేద్కర్ అభయహస్తం తెస్తాం రూ.10 లక్షలు కాదు రూ.12 లక్షలు ఇస్తామని అన్నారు. పది పైసలు కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించలేని మాట వాస్తవం కాదా?

(అంతరాయం)

మీకున్నదా ప్రేమ? ఉన్న దళిత బంధు చెక్కులే ఆపుతున్నారు. మేము ఇచ్చిన రెండో విడత చెక్కులకే గతి లేదు. ఇవాళ వారు మాట్లాడితే ఎట్లా? I request the Deputy Chief Minister, I request the Finance Minister. Sir, I humbly request you మీరు దయచేసి అంబేద్కర్ అభయహస్తం అని ఏదైతే చెప్పారో, రూ.12 లక్షలు ఇస్తామని చెప్పారు. దళిత జాతి మొత్తం మీ వైపు చూస్తున్నది. మీరు ఆ ఉన్నతమైన సీట్‌లో కూర్చోవాలని నేను ఆశిస్తున్నాను. అసలు నా ప్రసంగమే దానితో మొదలు పెట్టాను. అందుకే నేను అంటున్నాను. భట్టి విక్రమార్క

అన్న దయచేసి మీరు రూ. 10 లక్షలు, రూ. 12 లక్షలు ఇస్తామన్న మాట నిలుపుకోని రీ-అప్రాప్రియేట్ చేయండి. అవసరమైతే వేరేచోట కోతలు పెట్టండి. అనవసరపు ఆర్భాటాలకు, అనవసరపు పేపర్ ప్రకటనలకు పోయిన దానికంటే, ఒక 10 దళిత కుటుంబాలకు బాగు చేసే కుటుంబం తప్పకుండా రీ-అప్రాప్రియేట్ చేయండని నేను కోరుతున్నాను. I represent Sircilla. గంటసేపు వాళ్ళు మాట్లాడి ఏంటి సార్ ఇది? రాత్రి 12 గంటల వరకు నడపండి సార్ మేము వద్దని అంటున్నామా? Sir, let me speak, దయచేసి interrupt చేయవద్దని తమరిని కోరుతున్నాను. మళ్లీ ఇట్లా చేయడం కరెక్ట్ కాదు. మాకు అవకాశం ఇవ్వండి. బీసీ వెల్ఫేర్‌లో మేము ఆశించాము. డిక్లరేషన్ ఇచ్చారు. బీసీ వెల్ఫేర్ డిక్లరేషన్‌లో ఏమన్నారు. మేము సంవత్సరానికి రూ.20 వేల కోట్ల చొప్పున లక్ష కోట్లు ఐదేళ్ళలో పెడతామన్నారు. I request the Government, I thank the Government and I request the Government. వారిని నేను కోరుతున్నాను. I wish you all success తప్పకుండా లక్ష కోట్లు ఖర్చు పెట్టండి. ఈ సంవత్సరం మీరు కేవలం మీరు చెప్పిన దాంట్లో 50% కూడా బీసీ వెల్ఫేర్‌కు బడ్జెట్‌లో పెట్టలేదు. దయచేసి రీ-అప్రాప్రియేట్ చేయండి. జనాభాలో 50% ఉన్న బీసీ వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం విమర్శ చేయడం లేదు. మా ప్రభాకర్ గారు, శ్రీధర్ బాబు గారు మా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులను నిన్న కలిశాను. వారు నన్ను పిలిచారు. సిరిసిల్లాలో ఏం చేద్దామని వారే అడిగారు. నేను వారిని కోరుతున్నాను. నేను రాజకీయ ప్రసంగం చేయడానికి రాలేదు. నేను వారికి తమ ద్వారా లిస్ట్ కూడా పంపుతున్నాను.

(ఈ సందర్భంగా కేటీఆర్ గారు ఆ లిస్ట్‌ను సభ ద్వారా వారికి అందించడం జరిగింది.)

సిరిసిల్లలో ఇప్పటి వరకు మొత్తం రాష్ట్రంలో సిరిసిల్లలో కాకుండా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 14 మంది నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నేను మనస్ఫూర్తిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. దయచేసి రిక్వెస్టు చేస్తూ వారిని కోరుతున్నాను. కునారిల్లిన కుల వృత్తులకు జవసత్వాన్ని నింపే ప్రయత్నం మేము చేశాము. మా శాయశక్తులా చేశాము. మేము బాగా చేయకపోతే మమ్మల్ని ఇక్కడికి పంపించి ఉండొచ్చు. కాబట్టి నేను ఏం అంటున్నానంటే, దయచేసి మంచి కార్యక్రమాలకు మంగళం పాడకండి. ఏమైనా మంచి పనులుంటే కొనసాగించండి. వాటిని కేవలం మీ నియోజకవర్గం అనో, మీరు తెచ్చిన పథకం అనో వాటిని పక్కకు పెట్టకండి. ఈనాడు సాంచల చప్పుళ్లు బంద్ అయ్యే పరిస్థితి వచ్చింది. మగ్గం మీద మరొక్కసారి మరణ మృదంగం మ్రోగే పరిస్థితి మళ్ళీ వచ్చింది. 14 మంది.., నేను లిస్ట్ పంపుతాను సార్. దయచేసి వారిని చూడాలని కోరుతున్నాను. పేర్లు జిల్లాల వారీగా పంపిస్తాను. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఆపేశారు. పాత పథకాలు చేనేత మిత్ర, నేతన్నకు చేయూత వంటి వాటికి ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. థ్రిఫ్ట్ పథకం కూడా ఎత్తేసినట్లున్నారు. మా మీద ఇబ్బంది ఉంటే, మేము తెచ్చిన పథకాలపై కోపం ఉంటే, తప్పకుండా దాని విషయంలో మాపై విమర్శ చేస్తే పర్వాలేదు కాని, దయచేసి వారిని కోరుతున్నాను. అలిశెట్టి ప్రభాకర్ గారిది మా జగిత్యాల అధ్యక్షా. వారు ఒక మాట అన్నారు. 'బతుకుదారులు దారాలు తెగిపోయాయి. ముగ్గులు, మగ్గాలు మూగపోయాయి'. 'ఇల్లిల్లు దాటి సిరిసిల్ల దాటి తొందరగా వెళ్ళిపోవే దసరా' అని ఆనాడు మాట్లాడారు. నేతన్నలు ఎవరైతే ఉన్నారో, మేము ఏం చేసామని వారడుగుతున్నారు. మన ప్రాంతం, రాష్ట్రం నుండి చాలా వలసలుండేవి. షోలాపూర్, బివాండి, సూరత్‌కి వలసలుండేవి. ఆనాడు మా ప్రభుత్వంలో ఒక ఎఫర్ట్ పెట్టాము. గౌరవనీయులు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సూరత్ వలసపోయిన కార్మికులను పిలిపించుకొని వారితోపాటు భోజనం చేసి, దాదాపు నాలుగైదు గంటలు గడిపి వారందరికీ అభయహస్తం ఇచ్చి, వరంగల్‌లో వారి కోసం ప్రత్యేకంగా పార్కు పెడితే, ఇది ఈనాడు పేపర్‌లో వచ్చిన వార్త. శ్రామికులుగా పోయినారు, పారిశ్రామికులుగా తిరిగి

వచ్చారు. ఆ వార్తను నేను గౌరవ ప్రభుత్వానికి పంపుతున్నాను. చూడాలని చెప్పి కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు. వారికి నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే. నరాలను పోగులుగా చేసి, రక్తాన్ని రంగుగా మార్చి, గుండెలను కండెలుగా చేసి, చమట చుక్కల్ని చీరలుగా మార్చి, పేగులను వస్త్రాలుగా అందించి మనుషులకు నాగరికత అందించే పద్మశాలి సోదరులు, నేతన్నలు అని తమ ద్వారా తెలుపుతున్నాను. వారిని దయచేసి నా మీద వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి గారు మీకేమైన ఇబ్బంది ఉంటే, అనండి పడతాను కాని, సిరిసిల్ల నేతన్నలను, వారి ఉత్పత్తులను దయచేసి నా విజ్ఞప్తి. బతుకమ్మ చీరలు ఆ పేరు ఇష్టం లేకపోతే, పేరు మార్చుకోండి. దయచేసి తమ ద్వారా రిక్వెస్టు చేస్తున్నాను. బతుకమ్మ అనే పేరు ఇష్టం లేకపోతే...

**శ్రీ పొన్నం ప్రభాకర్**:- అధ్యక్షా, గౌరవ సిరిసిల్ల శాసన సభ్యులు, మాజీ మంత్రి గారిని కోరుతున్నాను. చేనేత కార్మికులకు సంబంధించి నేను గాని, మా శ్రీధర్ బాబు గారు గాని ఆ జిల్లాకు సంబంధించి మంత్రులుగా, పక్కన ఉన్నటువంటి విప్ ఆది శ్రీనివాస్ గారితో సహా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీరు చేపట్టిన గత కార్యక్రమాన్నే కొనసాగించాలనే ఆలోచనను మానుకుంటే, తప్పకుండా ముఖ్యమంత్రి గారు అనేకసందర్భాల్లో ఆదేశించారు. వారికి ప్రత్యామ్నాయ పనులు ఏర్పాటు చేయాలి. మేము ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత అంత్యోదయ కార్డులు తీయలేదు. 2014కు ముందు దాదాపు 12 వేల అంత్యోదయ కార్డులు సిరిసిల్లాలో ఉండేవి. ప్రభుత్వం మారి తెలంగాణ వచ్చిన తరువాత అంత్యోదయ కార్డులను తీసివేశారు. 2004 కంటే ముందు అలిశెట్టి ప్రభాకర్ గారి గురించి చెప్పారు. వారు జగిత్యాల కవి. తెలంగాణ ఏర్పడక ముందు చనిపోయారు. ఒక అన్నలాగా మా ఇంటిపక్కనే ఉండేవారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తరువాత ఇప్పుడు కూడా సిరిసిల్లాలో ఇబ్బందులున్నాయి. ఎందుకంటే ఈ రాష్ట్రంలో దాదాపు 45 వేల పవర్‌లూమ్స్ ఉంటే, అందులో 35 వేల పవర్‌లూమ్స్ అక్కడే ఉన్నాయి. ఇక్కడ మిగతా ప్రాంతాల తెలంగాణ రాష్ట్రంలో మహదేవ్‌పూర్ మా జిల్లాలోనే ఒక ప్రత్యేకమైన టస్సర్ చీర తయారవుతుంది. మరోచోట ఇక్కత్ చీర, ఇంకొకచోట గద్వాల్ చీరలు తయారవుతున్నాయి. నారాయణపురం, సిద్ధిపేటలో ఇంకొక రకమైన చీరలు వయ్యారిభామ వంటి రకరకాల చీరలు తయారవు తుంటాయి. రకరకాల బ్రాండ్స్ ఉన్నా కానీ, సిరిసిల్లాకు సంబంధించి మీరు చేయలేకపోయారు. మేము చేయలేకపోవచ్చు. భవిష్యత్తులో మేము చేస్తాము కావచ్చు. క్వాలిటీ ఆఫ్ ప్రొడక్షన్‌కు సంబంధించి అనేక సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సిరిసిల్ల చేనేత కార్మికులకు సంబంధించిన జీవనశైలిని మార్చడానికి..,ఆనాడు మేము పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు విద్యా వ్యవస్థలు మార్చడానికి విద్యార్థులకు కేంద్రీయ విద్యాలయాలను తీసుకురావడం జరిగింది. బీడీ కార్మికులకు సంబంధించి చేనేత కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రులు తీసుకువచ్చాము. దానికి ఆపరేషన్ లేదు. ఆనాడు సిరిసిల్లకు సంబంధించి వారి శాసన సభ్యులు ఆత్మహత్యలు జరుగుతున్నాయని చెబితే చావడం కాదు, బ్రతకడం ముద్దు, రాజకీయాలకు అతీతంగా పోరాడుదామని చెప్పాము. ఇవాళ కూడా ఒకటే చెబుతున్నాము. సిరిసిల్ల కార్మికులకు సంబంధించి కొత్తగా మేము పని ఇవ్వలేదని మీరే అంటున్నారు. గతంలో ఉన్నటవంటి అప్పులు అప్పులే. ప్రభుత్వాలు మారుతూ ఉంటే అప్పులు కట్టుకుంటు వెళ్లాల్సిందే. ఇప్పటికీ అనేక సందర్భాల్లో మరీ దానికి సంబంధించి ఒకటే ఎక్కడైనా ఏదైనా అంశం ఉంటే, నేనే వారిని కోరుతున్నాను. రాజకీయంగా నేను, శ్రీధర్ బాబు గారు, ఆది శ్రీనివాస్ గారు మేమందరం కూడా సెక్రటరీ, టెక్స్‌టైల్‌తో మాట్లాడి మన అవసరం, ఏ విధంగా దానిని చేద్దామని ఆలోచించి టెక్స్‌టైల్ పార్కు కూడా మేమే తెచ్చాము. ఆనాడు నేను

పార్లమెంట్ సభ్యునిగా, వారు శాసన సభ్యునిగా కావూరి సాంబశివ రావు గారిని తీసుకొచ్చాము. మీరు టెక్స్‌టైల్ మినిస్టర్‌గా మీరు కూడా వచ్చారు. ఎన్నడైనా సానుకూలంగా మీరు రాష్ట్రానికి చేశారా, టెక్స్‌టైల్ మినిస్టర్ మనమే కదా, టెక్స్‌టైల్ పార్కు కూడా మన పరిధిలో ఉంటుంది కదా. నేను ఏం అడుగుతున్నానంటే, టెక్స్‌టైల్ పార్కుకు సిరిసిల్లాలో అంత పెద్ద వ్యవస్థ ఉండగా, నేను వరంగల్ విజయవాడ అని వ్యతిరేకించట్లేదు. గౌరవ శాసన సభ్యులు ఏమి అనుకోవద్దు .

**11.40 ఉ.** సిరిసిల్లలో అంత పెద్ద వ్యవస్థ ఉండగా వరంగల్‌లో పెడ్తామన్నారు. నేను వరంగల్ జిల్లాలో పెట్టడాన్ని వ్యతిరేకించడంలేదు. దయచేసి గౌరవ శాసనసభ్యులు ఎవరూ ఏమి అనుకోవద్దు. కానీ అది వదిలి పెట్టి వరంగల్‌కు పోయి సూరత్‌లో ఉన్న దానిని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ నా సిరిసిల్లలో ఉన్న నేతన్నల కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలి కదా అధ్యక్షా. నేను గౌరవ పార్లమెంట్ సభ్యుడైన కేంద్ర మంత్రిని తెలంగాణకు ఒక టెక్స్‌టైల్ పార్కు సభా ద్వారా కోరుతున్నాను భారతదేశంలోని తెలంగాణకు ఒక టెక్స్‌టైల్ పార్కు ఇస్తే సిరిసిల్లకు తీసుకురమ్మని అడిగితే కనీసం ఇప్పటి వరకు ఆలోచన కూడా చేయలేని పరిస్థితుల్లో మరొక సారి సభ ద్వారా మీ ద్వారా కోరుతున్నాను గౌరవ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిని సిరిసిల్ల చేనేత కార్మిక వర్గానికి ఫెడరల్ సిస్టంలో ..., ఇది కేంద్రానికి, రాష్ట్రానికి సంబంధించిన సబ్జెక్ట్ అధ్యక్షా, ఈ చేనేత వర్గాలకు సమన్యాయం చేసే లోపల కేంద్ర ప్రతినిధిగా, పార్లమెంట్ సభ్యునిగా సిరిసిల్లకు సంబంధించి మీరు ఏమి చేస్తారో చేయండి, గౌరవ శాసన సభ్యులతో మేము జిల్లా నాయకులం, రాజకీయాలకు సంబంధం లేదు. నేను ఒక గీతన్నగా, నేతన్నగా, ఒక తాటి మీద నడిచే వ్యక్తులుగా తప్పకుండా వాళ్ళ పట్ల కన్‌సర్న్ ఉంది. బలహీన వర్గాల శాఖా మంత్రిగా వాళ్ళకు సహకారం చేయాలనే ఆలోచన చేస్తున్నానే తప్ప రాజకీయం కాదు. మీరేదో అక్కడ శాసనసభ్యులుగా ఉన్నారు కాబట్టి వాళ్ళ చేనేత బతుకమ్మ చీరలు మానుకున్నామని అనడం తప్పు. వాళ్ళకు ప్రత్యామ్నాయంగా జి.ఓ నెం.1 తీసుకొచ్చి మొత్తం వస్త్ర ఉత్పత్తులన్నిటిని కొనుగోలు చేయాలనే విధంగా మేమొచ్చిన తరువాత జి.ఓ తీసుకొచ్చామని మీ అందిరికీ తెలుసు. అదే విధంగా, అక్కడ వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము అధ్యక్షా. తప్పకుండా మాకు ఉన్న బాధ్యత మీ లాంటి మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి గారి సూచన మేరకు తప్పకుండా సిరిసిల్ల చేనేత కార్మిక వర్గానికి సంబంధించి ఆనాటి నుంచి ఉన్న సమస్యలన్నింటి మీద సమగ్రంగా చర్చ చేసి ఒక మంచి మార్గదర్శకత్వాన్నిచ్చి, ఆత్మహత్యలు లేని నేతన్నలుగా తీర్చి దిద్దే ప్రయత్నంలో అందరూ కూడా భాగస్వాములు కావాలని, కేంద్రం కూడా సహకరించాలని కోరుతూ నమస్కారం తెలియజేస్తున్నాను అధ్యక్షా.

**శ్రీ కె. తారక రామా రావు**:- Speaker Sir, I thank the Hon'ble Minister. మినిస్టర్ గారు సహృదయంతో స్పందించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. వారు చెప్పినా, మేము చెప్పినా, ఒకటే చెబుతున్నాము సార్, ఈ రాష్ట్రంలో పదిహేను మంది.., నేను ప్రభుత్వానికి లిస్టు కూడా పంపిస్తున్నాను సార్.

(ఈ సందర్భంలో ఆ కాపీని శ్రీ డి.శ్రీధర్ బాబు గారికి అందించడం జరిగింది)

చేనేత కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆత్మహత్య చేసుకున్నారు. వారిని ఆదుకోవాలని గౌరవనీయ మంత్రి గారికి, ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, సిరిసిల్ల విషయం వారు చెప్పారు. జి.ఓ నెం.1 అని అన్నారు. చాలా సంతోషం. జి.ఓ నెం.1లో 365 రోజులు సిరిసిల్లలోని నేతన్నలకు, రాష్ట్రంలోని నేతన్నలకు పని కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వమేర్పడి ఇది ఎనిమిదో నెల. గవర్నమెంట్ ఆర్డరులో చెప్పిన విధంగా తప్పకుండా 365 పని కల్పించమని నేను వారిని, గౌరవనీయులైన

ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మేము గతంలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరలు నాణ్యత లేవని మాట్లాడారు. ఓకే అధ్యక్షా, మీకు అవి నాణ్యంగా అనిపించకపోతే, అవి పాలిస్టర్ ఉత్పత్తులు, మేము ఆనాడు ఖర్చు పెట్టింది ఒక్కొక్క చీర మీద దాదాపు రూ. 330 నుండి రూ. 340 వరకు ఖర్చు పెట్టడం జరిగింది. కోటి మంది మహిళలకు ఇవ్వడం జరిగింది. ఒక వేళ ప్రభుత్వం ఇంకా మంచి క్వాలిటీ తేవాలని రూ. 500 నుండి రూ. 600 వరకు ఖర్చు మీరు పెడతామంటే తప్పకుండా we welcome it. బతుకమ్మ పథకం కాకపోతే ఇంకొక పథకం పెట్టండి. మాకు అభ్యంతరం లేదు. మాకు ఏలాంటి భేషజం లేదు. We welcome it, we request the Hon'ble Chief Minister and the Government. తప్పకుండా ఈ విషయంలో మానవతా హృదయంతో స్పందించండి. వాళ్ళు చనిపోతా ఉంటే మనం తప్పకుండా ఆదుకుంటే మంచిది. మీకే మంచి జరుగుతుంది, మంచి పేరు వస్తుంది. వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము.

అధ్యక్షా, మా ప్రభుత్వమున్నప్పుడు గొల్లకురమ సోదరులకు కూడా గొర్రెల పంపిణి పథకం పెట్టి ప్రోత్సహించే ప్రయత్నం చేశాము. అందులో మన ముఖ్యమంత్రి గారు మాట్లాడితూ తప్పులు జరిగాయన్నారు. తప్పులు ఏమైనా జరిగితే తప్పకుండా చర్యలు తీసుకోండి. ఢిల్లీలో రూపాయి పెడితే కిందకు వచ్చే వరకు 15 పైసలుంటుందని ప్రభుత్వంలో ఒకనాడు రాజీవ్ గాంధీ గారు అన్నారని చెప్పి భట్టి విక్రమార్క గారు బడ్జెట్ స్పీచ్‌లో కూడా చెప్పారు. ప్రభుత్వంలో ఎక్కడైనా లొసుగులుంటే ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం వచ్చింది, ఆధునిక సాంకేతికత వచ్చింది. తప్పకుండా చర్యలు తీసుకోండి, కమర్షియల్ ట్యాక్స్ అయినా లేదా ఇంకొక డిపార్టుమెంటైన ఏమైనా తప్పులు జరిగుంటే మేము వద్దని అనడం లేదు. 100% this is our responsibility. నిన్న సివిల్ సప్లై డిపార్టుమెంట్ మినిస్టర్ గారు కూడా చెప్పారు. రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగిస్తామన్నారు. తప్పకుండా ప్రయోగించండి. మేమైనా గతంలో ఇన్‌కంప్లీట్‌గా వదిలి పెట్టిపోతే we welcome the Government we will fully cooperate with the Government sir. మాకు ఎలాంటి బేషజం లేదు. కాకపోతే మీరు వారికి మాటిచ్చారు. 100 రోజుల్లో రెండవ విడత గొర్రెల పంపిణి అన్నారు. దయచేసి చేయండి. గొర్రెలు ఇవ్వకుండా, డి.డి లు మాత్రం ఇచ్చారు. అలా కాదు. తప్పకుండా గొర్రెలు ఇవ్వమని కోరుతున్నాము. గతంలో హైదరాబాద్‌లో కల్లు డిపోలు, దుకాణాలు బందు చేశారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత దాన్ని తెరిచాము. చెట్ల పన్ను రకం మొత్తం మాఫీ చేశాము. అదే మాదిరిగా ఆనాడు కేసులు లేకుండా జాగ్రత్తగా చూసుకున్నాము. దాంతోపాటు నీరా పాలసీ తెచ్చాము. దాన్ని విస్తరించండి. రాష్ట్రంలో గౌడన్నలకు 15% రిజర్వేషన్ తెచ్చాము. వైన్ షాపుల్లో మీరు 25% చేస్తామన్నారు. తప్పకుండా చేయండి, we welcome it. we support the Government. ముదిరాజు సోదరులది కూడా నేను కోరుతున్నాను. ప్రభుత్వంలోకి రాక ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పింది. వారిని బిసి-డి నుండి బిసి-ఏ కి మారుస్తామని చెప్పారు. తప్పకుండా చేయండి. We welcome it. We will also cooperate with you. అదే మాదిరిగా మీరు చెప్పారు అధ్యక్షా, మా ప్రభుత్వం ఉన్నప్పుడు మేము మత్స్య సంపద పెంచడం జరిగింది. ఇన్‌ల్యాండ్ ఫిషరీస్‌లో భారతదేశాన్ని నెం.1 స్టేట్ చేసి చూపెట్టాము. ఈ రోజు మత్స్య సంపద పెరిగింది. గంగపుత్ర సోదరులకు, ముదిరాజ్ సోదరులకు లాభం జరిగింది. తప్పకుండా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మీరు బిసి-డి నుండి బిసి-ఏ కి మారుస్తామన్నారు. ఇంకా ఫిషరీస్‌ను ఎక్స్‌ప్యాండ్ చేస్తామన్నారు. తప్పకుండా చేయండి. We welcome it. బిసి కులగణన చేస్తామని చెప్పారు. తప్పకుండా చేయాలని వారిని నేను రిక్వెస్టు చేస్తున్నాను. స్థానిక సంస్థల ఎన్నికల గురించి వింటా ఉన్నాము. బిసి కులగణన చేసి

పెడ్తారా, ముందే పెడ్తారా, కులగణన ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎందుకంటే గత సెషన్‌లో మీరు చెప్పారు కానీ ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. నేను చివరగా మరలా ఒక్కసారి బిసి వెల్ఫేర్ విషయంలో చెబుతున్నాను. దయచేసి నేతన్నలు గానీ, ఇతరులకు గానీ తప్పకుండా వారికిచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకొక మాట నేను కోరుతున్నాను. దళితులకు అంబేడ్కర్ అభయ హస్తం మాదిరిగా ఈ రాష్ట్రంలోని గిరిజన కుటుంబాలకు అభయ హస్తం పథకం క్రింద 12 లక్షల రూపాయలు ఇస్తామని మీరు చెప్పారు. గుర్తు పెట్టుకోండి. రీ-అప్రాప్రియేట్ చేయండి. కావాలంటే ఏదైనా పథకంలో కోత పెట్టండి. తప్పకుండా దానికి కూడా నిధులు కేటాయించాలని నేను కోరుతున్నాను.

ఇంకొక స్పష్టత కూడా ప్రభుత్వం ఇవ్వాలని నేను కోరుతున్నాను. మేము నాలుగున్నర ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చాము. రైతు బంధు కూడా ఇచ్చాము. మరి మీరు పోడు భూములకు రైతు భరోసా కంటిన్యూ చేస్తారా, చేయరా అని చెప్పాలని కోరుతున్నాను. 10వ తరగతి పాసైన గిరిజన విద్యార్థులకు రూ.5,000, ఇంటర్ పాసైతే రూ.10,000 మరియు డిగ్రి, పిజి పాసైతే రూ.25,000 ఇస్తామని చెప్పి మేనిఫెస్టోలో చెప్పారు. తప్పకుండా దాన్ని కూడా నిలుపుకోవాలని నేను కోరుతున్నాను. మైనారిటీల విషయంలో మీరు చెప్పారు. మీరు ఆరు నెలలోనే కులగణన పూర్తి చేస్తామన్నారు.

**మిస్టర్ స్పీకర్**:- దయచేసి కంక్లూడ్ చేయండి.

**శ్రీ కె. తారక రామారావు**:- కంప్లీట్ చేస్తున్నా సార్, ఇంకొక 15 నిమిషాల్లో పూర్తి చేస్తాను. మైనారిటీ సబ్‌ప్లాన్ అన్నారు. నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తప్పకుండా మైనారిటీ సబ్ ప్లాన్ తీసుకురాండి. We will also support you. మీరు ఇమామ్‌లకు, మౌజామ్‌లకు, ఫాస్టర్లకు కూడా నెలకు రూ. 10,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తామన్నారు. ఇవ్వాలని నేను కోరుతున్నాను. మైనార్టీలకు బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు పెంచుతామన్నారు. కేసీఆర్‌గారు రూ. 2 వేల 200 కోట్ల వరకు తీసుకొచ్చారు. మీరు నాలుగు వేల కోట్ల వరకు చేస్తామన్నారు. రీ అప్రాప్రియేట్ చేయండి. మైనార్టీకి మినిస్టర్‌గారు లేరు కాబట్టి ఒకరిని మినిస్టర్‌ని చేయండి. ఇది భారతదేశ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నోసార్లు అధికారంలోకి వచ్చాయి. మైనార్టీ మినిస్టర్ లేని మొట్టమొదటి ప్రభుత్వం ఇది. దయచేసి మైనార్టీలకు ప్రభుత్వంలో రిప్రజెంటేషన్ ఇవ్వమని కూడా మేము కోరుతున్నాము. ఇందాక సిఎం గారు లేరు కాబట్టి మరొక్కసారి వారిని నేను కోరేదేమంటే మనం మన రాష్ట్రాన్ని కర్స్ చేయకూడదు. మళ్లీ మీరు రేపు అమెరికా పర్యటనకు వెళుతున్నందుకు మీకు ఐ విష్ యూ ఆల్ ద బెస్ట్ రేవంత్ రెడ్డిగారు. మీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం బాగుండాలని, ఎటువంటి అనుమానం లేకుండా ఐదు సంవత్సరాలు మీరు ముఖ్యమంత్రిగా అక్కడే కూర్చొని ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని మిమ్మల్ని కోరుతున్నాను. నెరవేర్చండి అని తప్ప వేరే ఏమీ కోరడం లేదు. తప్పకుండా అమెరికా టూర్ విషయంలో ఆల్ ద బెస్ట్. మీకు ఆ విషయంలో సహకరిస్తాము కానీ ఆ విషయంలో రాష్ట్రాన్ని మీరు కర్స్ చేయడం మంచిది కాదు. రాష్ట్రం దివాలా తీసిందని, రాష్ట్రం బాగాలేదని ఇంతకు ముందు మీరు రాక ముందు చాలా చెప్పాను. తప్పకుండా మీరు దయచేసి మరింత ఎఫర్ట్‌తో పని చేయాలని కోరుతున్నాను.

రాష్ట్ర సంపద సృష్టించాలంటే ప్రగతి శీల పాలసీలుండాలి. ఇప్పటి వరకు కొత్త పాలసీలు రాలేదు. I am sure the Government is working. I am not at all disputing that they are not working, they are working hard కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చారు. చిన్న వయసులో వారికి అవకాశం వచ్చింది. ముఖ్యమంత్రులు, మంత్రులు కష్టపడుతున్నారు. మంచి పాలసీలను తీసుకొస్తే మేము స్వాగతిస్తాము. స్కిల్ యూనివర్సిటీ అన్నారు వాటిని స్వాగతిస్తాము. అదే విధంగా పురోగమనం ప్రగతిశీల

పాలసీలను తీసుకురండి, కానీ తిరోగమన నిర్ణయాలు కరెక్ట్ కాదు. నేను ముఖ్యమంత్రిగారికి M.A. & UD కూడా మీ దగ్గరే ఉంది కాబట్టి, చెబుతున్నాను. ఒరిజినల్‌గా మేము డిజైన్ చేసిందేమంటే ఎయిర్‌పోర్టుకి మూడు రకాల కనెక్టివిటీతో మెట్రో ఉండాలని డిజైన్ చేశాము. అందులో మొదటి ఫేజ్ శంషాబాద్ అవుటర్ రింగ్ రోడ్ మీదుగా తీసుకుపోయే ప్రయత్నం చేయడానికి కారణం అందులో ల్యాండ్ అక్విజిషన్ లేదు. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఓఆర్ఆర్‌ను ప్లాను చేసినప్పుడు జైపాల్ రెడ్డిగారు అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్‌గా ఉండేవారు. మా సబితా ఇంద్రారెడ్డిగారు ఎప్పుడు చెబుతూ ఉంటారు. ఆనాడు ఓఆర్ఆర్‌ను డిజైన్ చేసినప్పుడు జైపాల్ రెడ్డిగారు, రాజశేఖర్ రెడ్డి గారు ఏమని చెప్పేవారో చాలా సార్లు మాకు చెప్పేవారు. 500 రోడ్ల ఫీట్ ఎందుకు అంటే ముందు చూపుతో చేయాల్సిందే, అందులో రైల్ కారిడార్ ఉండాల్సిందేనని అధికారులు సూచిస్తున్నారు, చేయాలన్నారు. ముఖ్యమంత్రి గారూ,అక్కడ ఓఆర్ఆర్ మేము తీసుకోవడానికి కారణం ఓఆర్ఆర్‌ను శంషాబాద్ నుండి తీసుకొని పోవడానికి కారణం ఏంటంటే అక్కడ 10లక్షల మంది ఐటి ఉద్యోగులున్నారు. వారు నిరంతరం ట్రావెల్ చేస్తుంటారు. ఔటర్ రింగ్ రోడ్డు కూడా కన్‌జెస్టడ్ అయింది. మీరు కూడా తిరుగుతుంటారు కాబట్టి మీకు కూడా తెలుసు. నా రిక్వెస్టు ఏంటంటే మేము మూడు మార్గాలు డిజైన్ చేశాము. ఒకటి మైండ్ స్పేస్ నుండి శంషాబాద్ దాక, రెండవది ఫలక్‌నామా మీదగా డైరక్ట్‌గా ఎయిర్ పోర్టుకు, ఈ రోజు వారేదైతే పి-7 రోడ్డు అంటున్నారో దాని మీదగా, మూడవ మార్గం కూడా హయత్‌నగర్ నుండి తీసుకోవాలని అనుకున్నాము. మీరు రద్దు చేశారు. మాకేమి అభ్యంతరం లేదు. సరే మీ ఇష్టం. ఈ ప్రభుత్వం మీది మీరు నడపండి, మేము వద్దని అనడం లేదు. కానీ మేము తీసుకున్న దానికి ముఖ్యమంత్రి గారికి కారణం చెబుతున్నాను. ఓఆర్ఆర్ మీదైతేనేమో అల్‌రెడి రైల్ కారిడార్ ఉంది. జీరో ల్యాండ్ ఎక్విజిషన్ ఫాస్ట్‌గా చేయవచ్చు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయవచ్చు. ప్రభుత్వంలో ఉన్న వాళ్ళము ప్రజలతో శభాష్ అనిపించుకోవాలని కోరుకుంటాం. మేము కూడా అలాగే అనుకున్నాం. తొందరగా పూర్తి చేసి ప్రజలతో శభాష్ అనిపించుకోవాలని అనుకున్నాము. మంచి పని చేయాలనుకున్నాము. ముఖ్యమంత్రి గారిని నేను అడుగుతున్నాను. టెండర్ కూడా పూర్తైంది. రద్దు చేశారు. అవకాశం ఉంటే పునఃపరిశీలన చేయండి. వద్దనుకుంటే మీ ఇష్టం. ఫార్మాసిటి రద్దు చేశారు. ఆ విషయంలో కూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దయచేసి పునఃపరిశీలన చేయండి. ఎందుకంటే the land acquisition was conditional. అందులో ఏమి చెప్పామంటే అధ్యక్ష ఫార్మాసిటి కోసమే భూసేకరణ చేస్తున్నామని భూసేకరణ చట్టాన్ని వినియోగించి తీసుకున్నాము. మీరు ఇతర అవసరాలకు ఆ భూమిని వాడే పరిస్థితి ఉండదు. దయచేసి నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను. ఇది మీరు లీగల్ అడ్వైజ్ తీసుకోండి. I am saying this with utmost sincerity Revanth Reddy garu, లీగల్ అడ్వైజ్ తీసుకోండి. చట్టపరమైన ఇబ్బందులు రాకూడదు. మీ ఆలోచన ఏట్లా ఉన్నా భూసేకరణ విషయంలో,

(సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారి నుండి అంతరాయం)

మల్‌రెడ్డి రంగారెడ్డి గారు నేను కోరుతున్నాను. మీరు లేవనెత్తారు కాబట్టి నేను చెబుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ...,

**మిస్టర్ స్పీకర్**:- కంక్లూడ్ చేయండి

**శ్రీ కె.తారక రామారావు**:- మరి వారిని ఆర్డరులో పెట్టండి.

**మిస్టర్ స్పీకర్**:- రంగారెడ్డి గారు కూర్చోండి.

**శ్రీ కె. తారక రామారావు**:- అధ్యక్షా, ఈ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఫార్మాసిటి రైతులకిచ్చిన

మాటేమంటే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఆ రోజు ఎంపీ అధ్యక్షా, వారు చెప్పారు. అదే విధంగా కోదండ రెడ్డి గారు, రేవంత్ రెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు కూడా చెప్పారు. ఫార్మాసిటి భూములు తిరిగి వెనక్కి ఇస్తామని స్పష్టంగా చెప్పారు. మేము ఏమి అడుగుతున్నామంటే ఫార్మాసిటి భూములు,

**శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి**:- అధ్యక్షా, వారిని కంక్లూడ్ చేయమని చెప్పండి. 1.50 నిమిషాలు అయింది.

**శ్రీ కె.తారక రామారావు**:- అధ్యక్షా, I am making constructive suggestions. లీగల్‌గా అడ్వైజ్ తీసుకోండి. ఎందుకంటే చట్టం ఆనాడు మనము, ఒక కండిషన్ మీద భూసేకరణ చేసింది. అది కాకుండా దేనికి పెట్టారు, మీరు మహేశ్వరాన్ని న్యూయార్క్ చేస్తామని చెప్పారు. అక్కడ న్యూయార్క్ చేయండి, ఇక్కడ మూసీని లండన్ చేస్తామంటున్నారు. చేయండి వద్దని అనడం లేదు. షాబాద్‌ను టోక్యో చేస్తామంటే చేయండి. మేము వద్దనడం లేదు. కానీ ఆ చట్టం ఒకసారి చూసుకోమని నేను కోరుతున్నాను. ఫార్మాసిటీ భూములు తిరిగి ఇస్తామన్నారు.

11.50 ఉ. **శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి** (కొడంగల్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు సభను తప్పుదోవ పట్టించడానికి లేదంటే రైతులను రెచ్చగొట్టడానికి మీరిచ్చిన సుమారు రెండు గంటల సమయాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలనే ప్రయత్నం వారు చేస్తున్నారు. వారు సూచనల ముసుగులో మోసం అనే ప్రణాళికను పకడ్బందీగా ప్రజల మెదళ్లలో చొప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను తమరి ద్వారా వారికి చేసే సూచన ఏమిటంటే వారు పది సంవత్సరాలు పరిపాలన చేశారు. వారి అనుభవాలు వారికున్నాయి. వారి వల్ల ప్రజలకు కూడా కొన్ని అనుభవాలున్నాయి. ఆ ప్రజల అనుభవాల మేరకే ప్రజలు మొన్న జరిగిన ఎన్నికలలో ఒక తీర్పు ఇచ్చారు. గడచిన పది సంవత్సరాలు పరిపాలన చేసిన ఈ బీఆర్ఎస్ పార్టీ పది నెలలు కూడా పూర్తి చేసుకోని మా కాంగ్రెస్ ప్రభుత్వం మీద కొన్ని వందల ఆరోపణలు చేస్తున్నారు, నాకేం అభ్యంతరం లేదు, అది వారి విజ్ఞత, వారి అవగాహన.

అదే విధంగా ఈరోజు వారు సిరిసిల్ల చేనేత కార్మికుల గురించి, బతుకమ్మ చీరల గురించి చాలా గొప్పగా చెప్పారు, నాకేం అభ్యంతరం లేదు. చేనేత కార్మికులకు పని కల్పించడం కోసం ఆనాడు ప్రయత్నం చేసి ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. 2017-18లో నాకు తెలిసినంతవరకు మొట్టమొదట ఈ చేనేత కార్మికులకు బతుకమ్మ చీరల పథకాన్ని ప్రవేశపెట్టారు. నేను సూటిగా వారిని అడిగేదేమంటే అక్కడ, ఇక్కడ డొంక తిరుగుడు మాటలు కాకుండా గత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం వారు సిరిసిల్లలో చేనేత కార్మికులకు పని ఇచ్చి బతుకమ్మ చీరలు తీసుకొచ్చి ఆడబిడ్డలకు పంచిపెట్టారా లేదంటే వారి బినామిలకు కాంట్రాక్టులిచ్చి సూరత్ వెళ్లి సూరత్‌లో తూకం కింద రూలు తీసుకొచ్చి చీరల సైజు కంటే సైజు తక్కువ కట్‌చేసి గండికొట్టి ఆడబిడ్డలకు పంచిపెడితే ఆడబిడ్డలు తిరుగుబాటు చేసి ఈ బతుకమ్మ చీరలు ఆడబిడ్డలు కట్టుకునేవి కావని ఆడబిడ్డలు తిరుగుబాటు చేసిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. వారు పథకం ప్రారంభించిన రోజు పేదలకిచ్చిన చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు నేసినవా లేదంటే సూరత్ నుంచి కిలోల కింద తూకంలో కొనుక్కొచ్చి కమీషన్‌లు కొట్టి పేదలను మోసం చేశారా లేదా అనేది వారు చెప్పాలి.

రెండవది - వారు అధికారం కోల్పోయే నాటికి వారు అదే సిరిసిల్ల చేనేత కార్మికులకు 275 కోట్ల రూపాయలు ఈ బతుకమ్మ చీరల బకాయిలకు పెడితే మా ప్రభుత్వం వచ్చిన తరువాత మా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, మా ఆది శ్రీనివాస్ గారు వస్తే వంద కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేసింది నేనా కాదా అనేది ఒకసారి రికార్డులు చూసుకోవాలి.

అదే విధంగా ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు గురించి చాలా విషయాలు వారు చెప్పారు. దాని గురించి నేను ఇంకొక సందర్భంలో వివరంగా చెబుతాను. కాని వారిని నేను అడిగే ప్రశ్న MMTS శంషాబాద్ దగ్గర ఉమ్నాబాద్ వరకు MMTS వచ్చింది. కేంద్ర ప్రభుత్వం MMTSను ఎయిర్‌పోర్టు లోపలికి అనుమతించండి, ఈ రెండున్నర కిలోమీటర్లు ఎయిర్‌పోర్టులోకి అనుమతిస్తే సామాన్య పేదలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. హైదరాబాదు మహా నగరం నుంచి అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు MMTS ఏర్పాటు చేస్తామని దాదాపుగా ఏడున్నర సంవత్సరాలు రెండున్నర కిలోమీటర్లు భూమి ఆ MMTSను నిర్మించడానికి అడిగితే మేం ఇవ్వము, ఈ పథకమే అక్కర్లేదని MA & UD మంత్రిగా తారక రామారావు గారు, ముఖ్యమంత్రిగా చంద్రశేఖర్‌రావు గారు కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు MMTSను నిర్మిస్తామని అంటే వద్దని తిరస్కరించిన మాట వాస్తమా కాదా? ఒకవేళ వారు కాదని అంటే ఆ వివరాలన్నింటిని తీసుకొచ్చి సభలో పెట్టి సభ ద్వారా తెలంగాణ ప్రజలందరికీ వారు ఎందుకోసం MMTS పేదలకు ఉపయోగపడే కేవలం రెండున్నర కిలోమీటర్లకు అనుమతి ఇవ్వకపోవడానికి గల కారణం, దీని వెనకాల ఉన్న కుట్ర, దాని వెనకాల ఉన్న ఆర్థిక, రాజకీయ ప్రయోజనం ఏందనేది కూడా ఈరోజు తెలంగాణ ప్రజలకు తెలియాలి.

మూడవది - ముచ్చర్ల దగ్గర భూసేకరణకు సంబంధించి వారికి వారే ఊహించుకొని, వారికి వారే భాయించుకొని వారికి వారే రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వారికి వారే భూసేకరణలో కండీషన్‌లు పెట్టామంటున్నారు. ఇవన్నీ చెబుతూనే మీరు న్యూయార్క్ చేయండి, డల్లాస్ చేయండి అంటున్నారు. వారి మాదిరిగా ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తానని, వరంగల్‌ని లండన్ చేస్తానని, కరీంనగర్‌ను న్యూయార్క్ చేస్తామనే విధంగా నేనెప్పుడూ అబద్ధాలు చెప్పలేదు. ట్యాంకుబండులోని నీళ్లను కొబ్బరి నీళ్ల మాదిరిగా చేసి ఎత్తుకొని తాగేవిధంగా చేస్తానని నేనెప్పుడూ చెప్పలేదు. నేను స్పష్టంగా తమరి ద్వారా వారికేమైనా అనుమానముంటే ఈరోజు అక్కడ భూసేకరణకు సంబంధించి ఫార్మా సిటీతోబాటు అలైడ్ ఇండస్ట్రీస్ కోసం భూసేకరణ చేస్తున్నామని నోటిఫికేషన్‌లిచ్చారు కావాలంటే ఆ నోటిఫికేషన్‌ను నేను అధికారులకు చెప్పి తెప్పిస్తాను దాంట్లో ఉన్న కండీషన్స్ ఏంటి, ఏ మేరకు అక్కడ భూసేకరణ జరిగింది, భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చారా అని నేను స్పష్టంగా వారికి చెబుతాను. ఈరోజు అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా ఆనాడు ఇండస్ట్రీస్ పర్పస్‌కు, అదర్ పర్పస్‌కు ప్రభుత్వం ఇచ్చింది. ఈనాడు ఈ ప్రభుత్వం వాటిని మొత్తం రెసిడెన్షియల్ కిందకు మారుస్తామని చెప్పి మొత్తం పాలసీ మార్చుకోలేదా? దాంతో భూమి, భూసేకరణ మొత్తం బద్ధలైపోయిందా అని అడుగుతున్నాను. ఈరోజు ఈ ప్రభుత్వం ఫార్మా అండ్ అలైడ్ ఇండస్ట్రీస్‌తోబాటు.....నేను తమరి ద్వారా వారికి ఈ మహా నగరంలో పెట్టుబడులు పెట్టే పెద్ద కంపెనీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే సంస్థలకు నేను చెప్పదల్చుకున్నదేమంటే అక్కడ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ రేపు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించబోతున్నాం, మిత్రులు ఇందాక మాట్లాడుతూ ఎంతో ప్రోత్సహిస్తామని చెప్పారు కాబట్టి ప్రతిపక్ష పార్టీ నుంచి వచ్చి భాగస్వాములు కావాలని కోరుతున్నాను.

ఈరోజు హైటెక్ సిటీ దగ్గరున్న నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ NACని అక్కడికి షిఫ్ట్ చేసి పెద్దఎత్తున స్కిల్డ్, సెమి స్కిల్డ్‌వాళ్లందరికీ నిరుద్యోగ యువకులకు స్కిల్ నేర్పించాలనే ఉద్దేశంతో దానిని అక్కడికి బదిలీ చేసి పెద్దఎత్తున వ్యవస్థను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం, దానిని ప్రోత్సహించడానికి దాంట్లో పాల్గొనడానికి వారు ముందుకు రావాలని కోరుతున్నాను. నేను హెల్త్ టూరిజం హబ్‌ను క్రియేట్ చేస్తానని చెప్పాను. ఈరోజు యువకులు గంజాయి, డ్రగ్స్ అని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక వ్యసనాలకు

లోనయ్యి తప్పుదోవ పడుతున్నారు కాబట్టి తెలంగాణ సమాజంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగ యువకులకు ఒక సాంకేతిక నైపుణ్యం నేర్పించి ఈ రాష్ట్రం, ఈ దేశంలోనే కాదు మిడిల్ ఈస్ట్ కంట్రీస్ నుంచి వివిధ దేశాలకు వెళ్లి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని చెప్పి అక్కడ స్కిల్ యూనివర్సిటీతోబాటు దానికి సంబంధించిన నైపుణ్యం కలిగిన విద్యావకాశాలు కల్పించే యూనివర్సిటీలకు నేనక్కడ అవకాశం ఇస్తానని చెప్పాను.

అదే విధంగా హెల్త్ టూరిజం - ఈరోజు మిడిల్ ఈస్ట్ కంట్రీస్ నుంచి వివిధ దేశాల ఆయా దేశాలలో వైద్య పరిస్థితులు లేక అక్కడ సరైన వసతులు లేక ఈరోజు భారతదేశంలో ముఖ్యంగా హెల్త్ సిటీగా డెవలప్ అయిన హైదరాబాదుకు వేలాది మంది ఇక్కడికి రావాలని అనుకుంటున్నారు. ఈరోజు ఇక్కడున్న అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నుంచి బంగ్లాదేశ్‌కో, మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌కో డైరెక్టు ఫ్లైట్ ఉంటే ప్రతిరోజు వేలాది మంది ఈరోజు ఇక్కడికి వచ్చి వైద్యం పొందాలని వస్తున్నారు. అందుకోసం నేను హెల్త్ టూరిజం హబ్‌ను తయారు చేసి అక్కడ ఒక వెయ్యి ఎకరాలలో ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేసే సంస్థలను పిలిచి ఇక్కడ హైదరాబాదులో ఉన్న పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులతోబాటు పేదలకు అతి తక్కువ ధరతో వైద్యాన్ని అందించడానికి అన్ని రకాలుగా ఎన్నెన్ని డిపీజ్‌లున్నాయో వాటన్నింటికి స్పెషలైజ్డ్ హాస్పటళ్లు ఏర్పాటు చేయాలని అక్కడ మేం నిర్ణయం తీసుకున్నాము.

**12.00 మ.** అదేవిధంగా Sports and Games. చిన్న చిన్న దేశాలు ఒలింపిక్స్ లాంటి పోటీలల్లో ఎన్నో పథకాలు తీసుకొనిపోతున్నాయి. నూటా నలభైకోట్లు ఉన్న భారతదేశంలో కాంస్య పథకం వస్తే కూడా వందకోట్ల మంది చప్పట్లు కొట్టే పరిస్థితి ఎందుకు అధ్యక్షా? ఒకనాడు ఏషియన్ గేమ్స్ గచ్చిబౌలిలో మనం నిర్వహించుకున్నాం. అంతర్జాతీయ స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించుకున్న తెలంగాణలో ఆనాడు నిర్మించుకున్న మౌలిక వసతులను ఈరోజు మనం ఎలాంటి ఉపయోగం లేకుండా నిరుపయోగంగా తాగుబోతులకు అడ్డాగా ఈ స్టేడియాలన్నీ వూరుతున్నాయి. అందుకే ఈరోజు ఉన్న స్టేడియాలతోపాటు ఒక sports university ని పెట్టి అంతర్జాతీయ ప్రమాణాలతో, ఈ దేశంలో ఉండే యువకులందరికీ ఇక్కడ శిక్షణను ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మేము అక్కడ ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, ఇదేకాదు. ప్రపంచంలో క్రికెట్ ఎంత పాపులరో మీకు తెలుసు. మొన్ననే సిరాజ్ అనే క్రికెట్ క్రీడాకారుడు మన హైదరాబాద్ నుండి, 12వ తరగతి చదువుకున్న యువకుడు. పిజిలు, పిహెచ్‌డీలు, డాక్టరేట్లు చేయకపోయినా సామాన్య కుటుంబం నుండి వచ్చిన సిరాజ్ క్రికెట్‌లో ఇండియా నుండి ప్రాతినిధ్యం వహించి కప్ గెలిపించుకొని వస్తే అతనికి అన్ని మినహాయింపులిచ్చి గ్రూప్ వన్ స్థాయి ఉద్యోగమివ్వాలని అనుకున్నాం. అలాగే నిఖత్ జరీన్ అనే అమ్మాయి ఒలింపిక్స్‌లో మెడల్ తీసుకువస్తే ఆవిడకు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ఇంతవరకు ఉద్యోగం ఇవ్వకపోతే రేపటి క్యాబినెట్‌లో పెట్టి నిఖత్ జరీన్‌కి గ్రూప్ వన్ స్థాయి, డిఎస్‌పి స్థాయి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని చెప్పి అనుకుంటున్నాము. అందుకే యువకులను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఆలోచనతోని అక్కడ ఒక Sports University, Sports Hubను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము.

అందుకే అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ నిర్వహించడానికి అక్కడ ఒక స్టేడియాన్ని నిర్మించడానికి బిసిసిఐతో నేను మాట్లాడాను. ఈ విధంగా ఒక్కొక్కటీ, ఒక్కొక్కటీ, ఒక్కొక్కటీ ప్రపంచ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన అన్నింటినీ ఆ ముచ్చెర్ల ప్రాంతంలో తీసుకురావాలని అనుకుంటున్నాము.

వారు ఫార్మా సిటీ అన్నారు. నేనేమో ఫార్మా విలేజ్‌లు అన్నాను. మొత్తం పొల్యూటెడ్ ఇండస్ట్రీని తీసుకువచ్చి పాతికవేల ఎకరాలల్లో పెడితే, వారు అమెరికాలో చదువుకొని వచ్చారు వారికి తెలుసు. న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్ పక్కనే ఇట్లనే అన్ని పొల్యూటెడ్ ఇండస్ట్రీస్ పెడితే చివరకు ఆ నగరమే

మొత్తం తరలిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో ఆ పరిశ్రమను మరో స్థానానికి పంపించడం జరిగింది. అధ్యక్షా, మీకు, నాకు, వారికి తెలుసో తెలియదో నాకు తెలియదు దిల్‌సుఖ్ నగర్ ప్రాంతంతో వారికి ఎంత పరిచయం ఉందో తెలియదు. సిరీస్ అనే ఫార్మాసూటికల్ కంపెనీ 30 ఎకరాల్లో ఉంటే, కొన్ని వేల ఎకరాల ప్రాంతంలో కలుషితమైపోవడం వల్ల బోర్ వేసుకుంటే దాని ద్వారా వచ్చే నీళ్లతో అన్నం వండుకుంటే, వెనుకటికి సారేపెట్టుకున్నప్పుడు పసుపు బియ్యం వండుకుంటే పచ్చగా ఉండే, అలా సామాన్యులు ఆ బోర్ నీళ్లతో వంట వండుకుంటే పసుపు బియ్యం వండుకున్నట్లుగా ఉంది. కేవలం 30 ఎకరాల్లో ఉన్న సిరీస్ ఫ్యాక్టరీతోని మొత్తం చైతన్యపురి, దిల్‌సుఖ్ నగర్ ప్రాంతమే పూర్తిగా కలుషితం అయిపోయింది.

ఆ ఫ్యాక్టరీని తొలగించాక కూడా ఈరోజుకి కూడా అక్కడి భూమిలో ఆ కలుషితం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇట్లాంటి పొల్యూటెడ్ పరిశ్రమ కాకుండా జినోమ్ వ్యాలీలో ఏవైతే ఫార్మాకు సంబంధించిన ఇండస్ట్రీస్ ఉన్నాయో, అంటే ట్యాబ్‌లెట్స్ తయారు చేసేటువంటి పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో, ఆర్ అండ్ డి ఉందో Research and Development ఉందో, ఇప్పుడు ఐడిపిఎల్ బంద్ అయిపోయింది, ఇట్లాంటివి అన్నింటినీ కూడా ఒక నాలుగు వేల ఎకరాలల్లో అద్భుతంగా ఏర్పాటు చేయాలని చూస్తున్నాము.

ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ ఎవరు తయారు చేశారు అధ్యక్షా? భారతదేశంలో నాలుగు వ్యాక్సిన్స్ తయారు చేస్తే, అందులో మూడు వ్యాక్సిన్స్ మన దగ్గర హైదరాబాద్‌లోనే తయారయ్యాయి. ఒకటి పూనే నుండి వచ్చింది. Artificial Intelligence ఈరోజు ప్రపంచాన్నే ఏలుతోంది. ఈరోజు అగ్రికల్చర్‌కి కూడా ఏఐని అనుసంధానం చేసి, ఇతర వృత్తులకు అనుసంధానం చేయడం జరిగింది. ప్రపంచమంతా ఐటి నుండి ఏఐ వైపు వెళుతున్నది. అక్కడ రెండువందల ఎకరాల్లో ఒక Artificial Intelligence Hubను ఏర్పాటు చేసి, ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన సంస్థలను అక్కడికి తీసుకువచ్చి అక్కడ ఏర్పాటు చేయాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. రోజుకు 18 గంటలు అధికారులతో సమన్వయం చేసుకొంటూ ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కరినీ సంప్రదిస్తూ ముందుకు వెళ్తున్నాము. ఈ ఏఐ గురించి మేము చర్చించుకున్నప్పుడు ఏదో ప్రశ్న వచ్చింది. ఏఐకి కెటిఆర్‌కు పోలిక ఏమిటీ అని మా మంత్రి గారు మాట్లాడుతూ అడిగారు. అంటే, ఒకాయన సమాధానం చెప్పాడు. Artificial Intelligenceలో కెటిఆర్ గారు 100 per cent Artificial, సున్నా Intelligence అని చెప్పారు. కాబట్టి, ప్రభుత్వం చేస్తున్న పనుల గురించి వారు అడగవచ్చు, చెప్పవచ్చు. ప్రభుత్వం చేస్తున్న పనుల వివరాలు తెలుసుకోవచ్చు. ప్రతిపక్షానికి చెప్పడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కాబట్టి, ఇవాళ్ల ఆ ప్రాంతాన్ని ఒక అద్భుతమైన నగరంగా వారు ఏదైతే మెట్రో రైలు గురించి చెప్పారో దాని గురించి నేను ఇప్పుడు మళ్లీ చెబుతున్నాను. అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నుండి ముచ్చర్లలో నిర్మించబోయే ఫోర్త్ సిటీ వరకు.. అధ్యక్షా, హైదరాబాద్ సిటీ, సికింద్రాబాద్ సిటీ, సైబరాబాద్ సిటీ, ఇప్పుడు ముచ్చెర్లలో ఫోర్త్‌సిటీని ఎస్టాబ్లిష్‌చేయబోతున్నాము. ఫోర్త్ సిటీనే our future city. Hyderabad City, Secunderabad City and Cyberabad City = 4th City. 4th City నే Our future City. అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో తేవడమే కాదు. అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నుండి ముచ్చెర్లలో నిర్మించబోయే గొప్ప నగరానికి మెట్రో రైల్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసి, ప్రపంచమంతా ఎక్కడ పెట్టుబడులు పెట్టాలని అంటే అక్కడికి వచ్చి పెట్టుబడులు పెట్టాలి. వైద్యం కావాలంటే అక్కడికి రావాలి, ఉద్యోగం కావాలంటే అక్కడికి రావాలి. స్కిల్ నేర్చుకోవాలంటే అక్కడికి రావాలి. అంతర్జాతీయ క్రికెట్ పోటీలు జరగాలంటే అక్కడికి రావాలి. వారిలాంటి శ్రీమంతులు ఆడుకునేటువంటి గోల్ఫ్ అనే ఆట ఉన్నది. మాకైతే తెలియదు, మేము గ్రామాల్లో నుండి వచ్చిన వారిమి. శ్రీమంతులు ఆడుకునేటువంటి గోల్ఫ్‌ని ఏర్పాటు

చేయడానికి పెద్దలు సురేందర్ గారిని పిలిచి, వారితో మాట్లాడి మీ నేతృత్వంలో రెండువందల ఎకరాలు అక్కడ ఇస్తామని చెప్పి, అవన్నీ అంతర్జాతీయ ప్రామాణికంగా ఉండాలని, గోల్ఫ్ క్లబ్‌ను అక్కడ అభివృద్ధి చేయండని పెద్దలు సురేందర్ రెడ్డి గారిని అడగాలనుకుంటున్నాము. గతంలో హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్, హైదరాబాద్ రేస్ క్లబ్ లాంటి గొప్ప వాటిని వారు ప్రారంభించి వాటిని అద్భుతంగా ముందుకు తీసుకువెళ్లారు. వాటిని విజయవంతం చేశారు. వారి అనుభవం మనం ఉపయోగించుకోవాలని ఈరోజు అక్కడ గోల్ఫ్ క్లబ్ గురించి కూడా మనం ప్రణాళికలు చేస్తున్నాము.

వీటన్నింటిని ఏడు నెలల్లోనే చేస్తుంటే మేమేమి చేయలేదు అన్నట్లుగా, పూర్తిగా వైఫల్యం చెందినాము అన్నట్లుగా అనడం ఏంటి అధ్యక్షా ఇది. వారి పదేండ్ల అనుభవం, విదేశాల్లో చదువుకున్న వారి పరిజ్ఞానం తెలంగాణ ప్రజలకు ఉపయోగించాలి. ఎంతసేపు రాజకీయ ప్రయోజనమేనా? రాజకీయ ప్రయోజనం తప్ప ఇంకేమీ లేదా? ఇప్పుడు ఎన్నికలు కూడా లేవు. నేను మిత్రుడికి చెబుతున్నాను. శాసనసభ ఎన్నికలు పూర్తయ్యాయి, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యాయి. ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు. ఇప్పుడు తిరిగి ప్రజలకు ఏమి ఇవ్వాలనే దాంట్లో ప్రతిపక్షంలో పోషించే పాత్ర వారు పోషించాలి. పాలక పక్షంలో మేము చేయాల్సిన నిర్ణయాలు మేము చేస్తాము. మాకు పాలసీ లేదు, పాలసీలు తేలేదని వారు అంటున్నారు. వారు పదేండ్లు పరిపాలించారు, ఎనర్జీ పాలసీ తెచ్చారా? టూజుటజం పాలసీ తెచ్చారా? డెవలప్‌మెంట్ పాలసీ తీసుకువచ్చారా? వ్యవసాయ పాలసీ తీసుకు వచ్చారా? పది సంవత్సరాల్లో తీసుకువచ్చిన ఒక పాలసీ చెప్పమనండి.

(లిక్కర్ పాలసీ తీసుకువచ్చారు – అని పాలక పక్ష సభ్యులు అన్నారు)

ఆ అదొక్కటి మాత్రం వచ్చింది. నేను అనదలచుకోలేదు. అంత లోతుకు వెళ్లదలచుకోలేదు. ఎందుకంటే, అనుచరమైన విషయాలు సభలో మనం ఎక్కువ చర్చించడం వల్ల ఉపయోగం లేదు. అధ్యక్షా, వారికి ఓపిక, సహనం ఉండాలి. అనుకోకుండా అవకాశం వచ్చింది. పది సంవత్సరాలు మంత్రిగా కొనసాగారు. సంతోషపడాలి, తెలంగాణ సమాజం ఇంత ఇచ్చింది వారికి. అలిశెట్టి ప్రభాకర్ గారి గురించి వారు కోట్ చేసినట్లు ఉన్నారు. నేను వస్తూ, వస్తూ విన్నాను. అదె అలిశెట్టి ప్రభాకర్ గారు కూడా మరో మాట చెప్పారు. అది చెప్పి దీనిమీద వివరణ ఇచ్చేటప్పుడు వివరంగా తెలియజేస్తాను. ఒక అడవిలో గుంటనక్క ప్రమాణ స్వీకారం చేసిందంట ఇకముందు మిమ్మల్ని ఎవర్ని మోసగించనని. మిమ్మల్ని ఎవరినీ మోసగించనని అడవిలో గుంటనక్క ప్రమాణ స్వీకారం చేస్తే, గుంటనక్కను ఎవరైనా నమ్ముతారా? అధ్యక్షా. పది సంవత్సరాలు ఏలి, ప్రజల్ని మోసం చేసి ఈరోజు వారు అక్కడ కూర్చోని ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ఈ ప్రభుత్వం తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందన్నట్లుగా మాట్లాడితే నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అలిశెట్టి ప్రభాకర్, జగిత్యాల వాసి. వారు చెప్పిందే మన కళ్లముందు ఉంది. కాబట్టి, దయచేసి తారక రామారావు గారికి నా సూచన ఒకటే. సరే పెద్దలు వారు రాలేదు, వారి అనుభవంతో మాకేమైనా సూచనలు ఇస్తారేమోనని ఎదురు చూశాను. చీల్చి చండాడుతా అని అంటే, ఎందుకైనా మంచిదే అని బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ కూడా తొడుక్కోని వచ్చాను. మా వెంకట్ రెడ్డి గారు అదేందో చూద్దామని చెప్పి పది గంటలకు సభ ఉంటే, తొమ్మిది గంటలకే వచ్చి కూర్చున్నాడు.

**12.10 మ.** అధ్యక్షా, మీకు తెలుసు కదా. ఒక సినిమాలో నేను ఊరిబయటున్న కొండనెత్తుతా, మీరు రండి అని ఒకాయన సవాలిసిరాడు. అరే ఎట్లెత్తుతాడో చూద్దామని ఊరంతా వచ్చింది. ఆ పెహల్వాన్ కూడా కొండ దగ్గరికి వచ్చిండు. వచ్చి, జబ్బలు చరచుకొని, తొడలు కొట్టుకొని చెప్పిండంట.... మీరందరూ కలిసి కొండ ఎత్తి నామీద పెట్టండి, నేను మోసి చూపిస్తా... అని. అధ్యక్షా, వీళ్ళు చీల్చిచెండాడుడు కూడా అట్లనే ఉంది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ ప్రభుత్వం పాలసీలు తీసుకొస్తుంది.

ఈ ప్రభుత్వం వ్యవసాయ పాలసీ తీసుకొస్తుంది. ఈ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తుంది. ఈ ప్రభుత్వం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన పాలసీ తీసుకొస్తుంది. ఈ ప్రభుత్వం ఐటీ అండ్ ఇండస్ట్రీ పాలసీ తీసుకొస్తుంది. ఈ ప్రభుత్వం ఎనర్జీ పాలసీ తీసుకొస్తుంది. మేము తీసుకువచ్చే పాలసీలలో మీరు సలహాలు, సూచనలివ్వండి. ధరణి మీద కూడా మేము పాలసీ తీసుకొస్తాం. ఇవాళో, రేపో..., మా రెవిన్యూశాఖ మంత్రిగారు ధరణి రిలేటెడ్ చేసిన ఎక్సర్‌సైజ్ చేశారు. ధరణికి సంబంధించి ఏయే పాలసీలు తీసుకురావాలను కుంటున్నామో, మా మంత్రి గారు చెప్తారు. దయచేసి, ఇప్పటికైనా వారు (కేటీఆర్ గారినుద్దేశిస్తూ) కూడా ఏవైనా సలహాలు, సూచనలూ చేయదలచుకుంటే వాటికి టైమ్‌ని ఉపయోగించాల్సిందిగా కోరుతున్నా. సరిగ్గా రెండు గంటలు మాట్లాడారు. రెండు గంటల్లో ప్రతి విషయంపై రాజకీయ కోణంలో విషం చిమ్ముడు తప్ప, రాష్ట్ర ప్రయోజనాలకోసం వారు ఏమైనా సూచనలు చేశారా? ఇట్లా ఉంటే, ప్రజలు వారిని అక్కడ కూడా ఉండనీయరు.

(వంద రోజులు ఏమైంది.. అంటూ ప్రతిపక్షం - పది సంవత్సరాలు ఏమైంది.. అంటూ అధికారపక్ష సభ్యులు పరస్పర వాదోపవాదనలు చేసుకున్నారు)

కాబట్టి, ఇప్పటికైనా సూచనలు చేస్తే తప్పకుండా..., ఎందుకనంటే వాళ్ళ పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్నారు. తెలంగాణ స్థితిగతులు, ఆర్థిక వనరులు వాళ్ళకి తెలుసు కాబట్టి, వాళ్ళ అనుభవంతో రాష్ట్రానికి ఏదైనా ప్రయోజనముంటే ఖచ్చితంగా తీసుకుంటాం. చివరిగా ఒక్కటే ఉదాహరణ... 1995 నుండి 2004 వరకు చంద్రబాబునాయుడు గారు కొన్ని విధానాలు తీసుకొచ్చారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, చంద్రబాబు నాయుడుగారి మీద కోపంతోనో, ఇంకొకరి మీద కోపంతోనే ఆ విధానాలనేమీ మార్చలేదు. వాటిని ఇంకా పెంపొందించి, విస్తరించి ప్రణాళికాబద్ధంగా దానిమీద మెరుగైన విధానాలు తీసుకొచ్చి అభివృద్ధి చేశారుగాబట్టే, హైదరాబాద్‌కు మెట్రో వచ్చింది, హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్ వచ్చింది, హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వచ్చింది, హైదరాబాద్‌కు ఐటి కంపెనీలు వచ్చాయి, హైదరాబాద్‌కు ఫార్మా కంపెనీలు వచ్చాయి, హైదరాబాద్‌కు గోదావరి జలాలు వచ్చాయి, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు వచ్చాయి. వాళ్ళు(బీఆర్ఎస్ పార్టీనుద్దేశిస్తూ) నిజంగానే ఉపయోగపడే పాలసీ ఏదైనా తెస్తే, కొనసాగించడానికి మాకు అభ్యంతరం లేదు. మేము తెచ్చిన పాలసీల మీద వారేమైనా సూచనలు చేస్తే, సహేతుకమైన సూచనలు, సలహాలు తీసుకోవడానికి కూడా మా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని తమరి ద్వారా నేను ప్రతిపక్ష నాయకులకు చెప్పదలచుకున్నాను.

**శ్రీ కె. తారక రామా రావు**:- I thank the Hon'ble Chief Minister for his intervention Sir. చాలా విషయాలు చెప్పారు. ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను చెప్పేది ఒక్కటే, మీరు పాలసీలు చేస్తామన్నారు. ఇప్పటి వరకు తెచ్చిన పాలసీ ఏదీ లేదు. మీకు కేసీఆర్ అంటే జెలసీ తప్ప మీకు ఏ పాలసీ లేదు. అది మీ ప్రారబ్ధం. మేము చేయగలిగిందేమీ లేదు. అధ్యక్షా, వారే అన్నారు. ఇది ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్, (ఒక ప్రతిని సభకు చూపిస్తూ) పత్రికల్లో వచ్చింది. నేను వారికి పంపిస్తాను, దయచేసి చూసుకోండి. మహేశ్వరం వెళ్ళారు. వెళ్ళినప్పుడు ఏం చెప్పారు? New York like city to be developed in Maheswaram. ఇది నేను చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా పత్రికల్లో వచ్చింది. తప్పైతే ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. ఇది రెండవది చెప్పారు..., Thames like makeover for Musi. లండన్‌ని మూసీ కాడ కడతాము, మహేశ్వరం కాడ న్యూయార్క్ కడతామని వారే చెప్పారు. చూసుకోండి.

రెండవది, వారు కొన్ని ప్రశ్నలడిగారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. సరే, ఎవరి ఇంటెలిజెన్స్ ఏమిటో ప్రజలు తేలుస్తారు, మాకేమీ బాధలేదు. మేము కొంత

చదువుకొని వచ్చాం. మా నాన్నగారు చదివించారు. నేను రెండు మాస్టర్ డిగ్రీలు చేశాను. పూనేలో నేను బయోటెక్నాలజీలో మాస్టర్స్ డిగ్రీ చేశాను. న్యూయార్క్‌లో ఎంబీఏ చదివాను. అంతో ఇంతో చదువుకున్నా, ఉద్యోగం చేసినా. గుంటూరులో ఇంటర్మీడియట్ చదువుకున్నా. నేను అంతటా చదివాను. సార్, నేను చదువుకున్నా, సర్టిఫికేట్లు చూపించే పరిస్థితి నాకుంది. వాళ్ళు ఎక్కడ చదువుకున్నారో తెలవదు, ఏమి చదువుకున్నారో తెలవదు, నేను మాత్రం చదువుకున్నా, కష్టపడ్డా, ఉద్యోగం సంపాదించుకున్నా, అదే ఉద్యోగం మీద ఇండియాకొచ్చా. మరి నాకు ఇంటెలిజెన్స్ ఉందా, లేదా అనంటే, నేను పోటీ పరీక్షలు రాశాను. జీవితంలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యాను. మన ముఖ్యమంత్రి గారి గతమేందో నాకు తెలవదు. రకరకాలుగా చెప్తుంటారు గానీ, నాకు వారి గతం తెలవదు. నేననేది ఒక్కటే, అధ్యక్షా, ఎవరి ఇంటెలిజెన్స్ ఏమిటో..., వారేమి మాట్లాడారో, నేనేమి మాట్లాడానో కూడా ఇప్పుడే మీరు కూడా విన్నారు. నేను వారినేమీ అనను. అది వారి అదృష్టం. రేవంత్‌రెడ్డిగారు అదృష్టవంతులు. కష్టపడ్డారు. Revanth, I say this with utmost sincerity.

(అధికార పక్ష సభ్యుల అభ్యంతరం)

ఆపండి బ్రదర్..., I am saying something nice about him. Listen.

(అధికార పక్ష సభ్యుల అభ్యంతరం కొనసాగింపు)

అయ్యా, మీకు తెలవదు, ఆగండి. అధ్యక్షా, నాకు రేవంత్ రెడ్డిగారు దాదాపుగా 18 ఏళ్ళ నుంచి తెలుసు. 2006, 2007 కంటే ముందు నుండి తెలుసు. పరిచయం. మిత్రుడు. ఇదే సభలో మేము శాసనసభ్యులుగా కూడా కలిసి ఉన్నాం. చాలాసార్లు బయట కూడా చాలా సందర్భాలలో మాట్లాడుకున్నాం. ఫ్రెండ్లీగానే ఉండేటోళ్ళం. సరే, గడచిన పదేళ్ళలో చెడింది, అది వేరే విషయం. అధ్యక్షా, I wish my friend luck. ఎందుకంటే, మీరు చిన్న వయస్సులో ముఖ్యమంత్రి అయ్యారు, రేవంత్, I congratulate you, ఎందుకంటే కష్టపడ్డారు. ఢక్కామొక్కీలు తిని మొత్తానికి...

(గౌరవ ముఖ్యమంత్రి గారిని పేరుతో ఏకవచనంలో సంబోధించడంపై అధికారపక్ష సభ్యుల అభ్యంతరం)

తప్పేముంది? బ్రదర్. ఆయనకి లేని అభ్యంతరం మీకెందుకు? సరే, రేవంత్ రెడ్డి గారు... I used to call him Revanth only, what is your problem? రేవంత్ రెడ్డిగారూ, మీ వాళ్ళకు బాధవుతున్నట్టుంది.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం కొనసాగింపు)

అరే, నేనేమన్నా? ఓకే..., I withdraw my words, కూర్చోండి. ఏకవచనంతో వారిని సంబోధించినందుకు బాధ కలిగితే, I withdraw my words.

**మిస్టర్ స్పీకర్**:- కేటీఆర్ గారూ, సభానాయకుడిని సంబోధించేటప్పుడు ఏకవచనం వాడొద్దనేది సభా సాంప్రదాయం. మీకు కూడా తెలుసు. మీరు కూడా సీనియర్ శాసనసభ్యులు. మీరు ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకున్నారు. సంతోషం.

**శ్రీ కె. తారక రామారావు**:- అధ్యక్షా, నేను అగౌరవంగా మాట్లాడలేదు. I have the composure and dignity to address the Hon'ble Chief Minister as Chief Minister. He was a friend. ఒక్కసారేదో పొరపాటున నోరుజారి రేవంత్ అన్నాను, దానికి మీకు బాధైతే నేను విత్‌డ్రా చేసుకుంటున్నా అని చెప్తున్నాను.

అధ్యక్షా, వారు కొన్ని ప్రశ్నలడిగారు. వారికి చెప్పాలి. వారన్నారు, నేనిట్లా ల్యాండ్ ఎక్విజిషన్ చేయాలనుకుంటున్నాను, ఆ తరువాత అక్కడ.., హెల్త్, టూరిజమ్, స్పోర్ట్స్, స్కిల్స్... ఇంకా చాలా చెప్పారు.

I welcome it..., we welcome it. South Telangana, South of Hyderabad should be developed, my friend, Akbaruddin Owaisi saheb has been fighting for it.

پہاڑی شریف اور ماڈی پلی کے پاس بھی ہمارا ارادہ اور منشا تھا کہ وہاں پر بھی ایک آئی ٹی پارک بنایا جائے۔ میں سی ایم صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آپ مہیشورم اور پہاڑی شریف میں بھی یہ کام ضرور کیجئے۔ صاحب! میں ایک اور چیز کہنا چاہتا ہوں۔

అధ్యక్షా, వార్నారు, రేపు సబితా గారు రావాలి, మీరు కూడా పార్టిసిపేట్ చేయండి అన్నారు. మీరు ప్రోటోకాల్ పాటిస్తే, మేము తప్పకుండా వస్తాము. ప్రోటోకాల్‌ను పాటించండి, వారిని పిలవండి. అధ్యక్షా, మేము మీ దగ్గరికి కూడా వచ్చాం. ఓడిపోయిన వాళ్ళని తీసుకొచ్చి, అక్కడ కూర్చోబెట్టి... వేదిక మీద పరాజితులు, వేదిక క్రింద విజేతలంటే..., అది తప్పు సార్. ఈ సభలో అందరికీ ఒకే రకమైన మర్యాదలు ఉండాలి. సబితక్కని పిలవండి, ప్రోటోకాల్ పాటించండి, స్థానిక శాసనసభ్యురాలికి గౌరవమివ్వండి. తప్పకుండా వస్తాం. ఎందుకు రాము సార్. నిర్మాణాత్మక కార్యక్రమాలకు వంద శాతం వస్తాం.

అధ్యక్షా, వారు ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా గురించి అన్నారు. I request the Hon'ble Chief Minister, please know the facts. ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాకు అలాట్ చేసిన విషయం, దాదాపు 40, 50 ఏళ్ళ క్రిందట, subject to correction, దశాబ్దాల క్రిందట. దాని పర్పస్ నెరవేరిన తరువాత తప్పకుండా దానిని కన్వర్ట్ చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఏ పర్పస్‌కి ఐతే ఇండస్ట్రీని పెట్టారో, నడిపారో, ఆ కండిషనల్ అలాట్‌మెంట్‌లో కొంత కాలపరిమితి కూడా ఇచ్చుంటారు. అది నెరవేరిన తరువాత మార్చుకోవచ్చు. కానీ, ఏ పర్పస్ కోసమైతే ల్యాండ్ ఎక్విజిషన్ చేశారో, ఆ పర్పస్ నెరవేరకుండా, మీరు అక్కడేదో వేరేది చేస్తామంటే మాత్రం, తప్పకుండా చట్టం అడ్డమొస్తుంది. దయచేసి చూసుకోవాలని ముఖ్యమంత్రి గారికి, I am alerting you Sir, rest is yours.

కొన్ని విషయాల్లో సూటిగా సమాధానం చెప్పమని మీరన్నారు. నేను సూటిగానే సమాధానం చెప్తున్నాను. పెండింగ్ అరియర్స్ ఉన్నాయన్నారు. ఎస్, పెండింగ్ అరియర్స్ ఉన్నాయి. రూ.270 కోట్లు. మళ్ళీ మా ప్రభుత్వమే వస్తుంది, కంటిన్యుటీలో భాగంగా ఇచ్చేస్తామని అనుకున్నాం. ఐదేళ్ళ నుండి పెండింగ్ బకాయిలున్నాయి. అలాగే ఇద్దామనుకున్నాం. మా ప్రభుత్వం రాలేదు. మీ ప్రభుత్వం వచ్చింది. Government is a continuous institution. మేము అధికారంలోకి వచ్చిననాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1800 కోట్లుండె. మేము క్లియర్ చేయలేదా! It is a continuous institution. ఇవాళ మీరున్నారు, రేపు ఇంకొకరొస్తారు, ఎల్లుండి మరొకరొస్తారు. It is a continuous institution. Please remember that.

మీరింకో మాటన్నారు. ఫస్ట్ ఇయర్ బతుకమ్మ చీరలు పెట్టినప్పుడు సూరత్‌ది ఏదో స్కామ్, ఆడకెళ్లి కొనుక్కొచ్చినను అన్నారు. ఈరోజు సెక్రటరీ శైలజా రామయ్యర్ గారున్నారు. వారే ఆరోజు హ్యాండ్లూమ్స్ డైరెక్టరుగా ఉన్నారు. ముఖ్యమంత్రి గారూ, మీరు దయచేసి సమాచారం తెప్పించుకోండి. స్థానికంగా అక్కడెవరో మా మీద దుగ్ధ ఉన్నవారెవరో చెప్తే, దయచేసి నమ్మి మోసపోకండి. Please get the facts.

**శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి**:- అధ్యక్షా, నేను సూటిగా అడిగిన ప్రశ్న, మీరు సిరిసిల్ల చేనేత కార్మికులతో నేయించలేదు. సిరిసిల్ల కార్మికులకు పని ఇవ్వలేదు. సూరత్ నుంచి కొనుగోలు చేశారని నేను నిర్దిష్టమైన ఆరోపణ చేస్తున్నాను. ఇప్పుడు కూడా నేను ఆ మాటకు కట్టుబడి ఉన్నాను. ఈరోజు ఎక్కడైతే సూరత్ నుండి కొనుగోలు చేశారో, వాటన్నింటినీ కూడా నేను నిరూపిస్తాను. వారు సూరత్ నుండి కొన్నారా, లేదా సమాధానం చెప్పకుండా, ఒక అధికారి పేరుని ఇక్కడ..., ఎందుకంటే అధికారుల పేర్లు ప్రస్తావిస్తే, అధికారులు సభలోకి వచ్చి మాట్లాడలేరు.

12.20 మ. అధికార్ల పేర్లు తీసుకోవాలా, తీసుకోకూడదా, తీయాలంటే స్పీకర్ అనుమతి ముందస్తుగా తీసుకోవాలనే అంశాలన్నీ గొప్ప గొప్ప చదువులు చదువుకున్న సభ్యులకు తెలుసో, తెల్వదో నాకు తెలీదు. నేనైతే కొండారెడ్డిపల్లిలో, తాండూరులో, వనపర్తిలో చదువుకున్నా, హైదరాబాదులో చదువుకున్నాను. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నాను. ZPHSలో చదువుకున్నాను. గుంటూరు పోలేదు, జ్ఞానం కోసం

పక్క రాష్ట్రాలకు పోయి చదువుకోలేదు. జీ.ఓ.610 అప్లై చేసినా, ముల్కీ రూల్స్ అప్లై చేసినా, ఏ రూల్ అప్లై చేసినా తెలంగాణ ప్రతి ఉద్యోగానికి నాకు అర్హతుంది అధ్యక్షా. గుంటూరులో చదువుకున్న వారికి అర్హతుందో లేదో తమరే చెప్పండి అధ్యక్షా.

**శ్రీ కె. తారక రామారావు**:-స్పీకర్ సార్, గుంటూరులో 11, 12వ తరగతులు చదివినా, విజ్ఞాన్‌లో చదివినా, నేనేమీ దాస్తలేను కదా రేవంత్ రెడ్డిగారు. గుంటూరులో చదువుకుంటే ప్రభుత్వ ఉద్యోగానికి అప్లై చేయలేదు, ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు సంపాదించుకున్నా. గవర్నమెంటు రంగంలో 610 GO, ప్రైవేటు రంగంలో ఆ GO వర్తించదు రేవంత్ రెడ్డిగారు. పర్సనల్ విషయాలకు నేను పోను లేండి గానీ...అధ్యక్షా, నేనొక్కటి చెబుతున్నాను. సూరత్ విషయం వారు చెప్పారు. First year after the inception ప్రోగ్రాం పెట్టినప్పుడు మొదటి సంవత్సరం ... రేవంత్ రెడ్డిగారూ.. సిస్టం ఎలా పని చేస్తుందంటే...అక్టోబరులో దసరా పండుగకు చీరలివ్వాలి. అప్పుడివ్వాలంటే, 7,8 నెలల ముందు ఆర్డరివ్వాలి, అలా అయితేనే అక్కడున్న లూమ్స్ అన్నింటినీ ఫంక్షన్ చేయించాలి, ఎందుకంటే ఆ చీరలు తయారు చేయాలంటే, డిజైన్‌లు చేయాలంటే టైం పడుతుంది. మొదటి సంవత్సరం ఆర్డర్ ఇచ్చినప్పుడు.. మీరు చెప్పింది పాక్షికంగా వాస్తవం, మేము నిర్ణయం లేటుగా తీసుకోవడంతో ఈసారి సిరిసిల్లాకెళ్లి మొత్తం చేయలేము, కొంత మేరకు అవసరమైతే బయట నుంచి చేయిద్దామనుకున్నాం. ఎందుకంటే, కోటి చీరలు తేవాలి, అక్కడున్న మగ్గాల మీద మొత్తానికి మొత్తంగా మొదటి సంవత్సరం ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగింది కాబట్టి కేవలం మొదటి సంవత్సరం మాత్రమే కొంత ఆర్డరు బయట నుంచి తెప్పించిన మాట వాస్తవం.

(అధికార పార్టీ సభ్యులు 'బయటంటే ఎక్కడ' అని ప్రశ్నించారు)

సూరతే కావచ్చు, టెండర్లు పిలిచినప్పుడు టెండర్లో ఏది వస్తే అది. ఆఫీసర్ పేరు తీసుకున్నారన్నారు. నేను కూడా బిజినెస్ రూల్స్ చదివాను. మీరు కావాలంటే ఆఫీసర్లను స్పెషల్ అటెండీస్ క్రింద పిలవచ్చు, పిలిపించండి, చర్చ పెట్టండి. నేను వద్దనను. వదేండ్ల పాలన మీద రేవంత్ రెడ్డిగారికి ఏమైనా అనుమానముంటే బ్రహ్మాండంగా ఎన్‌క్వైరీ చేయండి, ఎక్కడ తప్పులు జరిగినా మీరు చర్య తీసుకోండి. We welcome it. ఆ విషయంలో అనుమానమేమి అక్కర్లేదు.

MMTS Airport, Umdanagar గురించి అడిగారు. ఆ టైంలో అప్పుడున్న ప్రభుత్వంలో కరోనా తరువాత నిజానికి కొంత ఇబ్బందైన మాట వాస్తవమే. ఆరోజు మేము MMTS ముందుకు తీసుకొని పోవాలనుకున్నాం, కేంద్ర ప్రభుత్వం నుండి కూడా మాకు ఆశించినంత సహకారం రాలేదు. మీరెలాగైతే విపక్ష అని లొల్లి పెడుతున్నారో, మేము కూడా అలాగే లొల్లి పెట్టినాం. ఈరోజు మీకు తత్వం బోధపడ్డది, మాకప్పుడే అర్థమైంది. కాబట్టి, అది మా తప్పు కాదు.

నిన్న, మొన్న పవర్ డిమాండ్‌పై చర్చ విన్నాను. మంత్రిగారేమి చెప్పారు....

**మిస్టర్ స్పీకర్**:- కేటీఆర్‌గారు మీకు గం.10.07ని.కు అవకాశమిచ్చాము. ఇప్పుడు గం.12.25ని. అవుతోంది. Intervention ఒక అర్ధగంట జరిగింది. ఒక గంట, 55 నిముషాలు ఇప్పటి దాక మీరు మాట్లాడారు, ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- గౌరవ శాసన సభాపతి గారికి I want to keep the records straight on the Floor of the House అధ్యక్షా. ఈరోజు వారు New York లాగా మహేశ్వరం పట్టణాన్ని డెవలప్ చేస్తామని మేమన్నాం అన్నారు. మహేశ్వరంని New York లాగా చేస్తామనలేదు అధ్యక్షా. అంతకంటే మెరుగైన రీతిలో మనం మహేశ్వరాన్ని మహేశ్వరంగానే అభివృద్ధి చేసే ఒక ఆలోచన చేస్తా ఉన్నాం. ఈరోజు అంతర్జాతీయ స్థాయిలో ఒక నగరాన్ని

నిర్మించాలని ఒక ఆలోచనతో ముందుకు పెట్టడం కానీ, వారన్నట్లు New York చేస్తామని కాదు. అదే విధంగా Thames River makeover for Musi అని చెప్పారు తప్పు...

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

పదజాలాన్ని ఉపయోగించుకొని మీ లాగా మేము మాట్లాడటం లేదు. మాకు తెలుసు. ఇక్కడున్న ప్రజలకు సంబంధించి, ఇక్కడున్న అడ్మినిస్ట్రేషన్ పైన నమ్మకంతోనే వారికంటే మెరుగైన రీతిలో అభివృద్ధి చేయాలని చెప్పాం అంతేగానీ, మేమీ విధంగా మూసీ, లండన్ లాగా చేస్తాము, లేకుంటే ఇంకోలాగా చేస్తామనలేదు. దానికంటే మెరుగైన రీతితో, అన్ని సౌకర్యాలతో మనమే ఒక ఉదాహరణలాగా నిలబడాలనే దృక్పథంతో ఆలోచన చేస్తున్నాం. దానిపై న్యూస్ మినట్ అని చిన్న పేపర్ రాసింది. వారే విధంగా inference తీసుకుంటే ఆ విధంగా రాస్తారు. Inferenceను బట్టుకొని ఈ విధంగా చేస్తారంటున్నారు, ఆ విధంగా కాదు. రేపు మహేశ్వరమే కావచ్చు లేదా రేపు మూసీయే, దానిని ఉదాహరణంగా తీసుకుని అక్కడ మేము మాట్లాడే ప్రయత్నం చేస్తాం.

మళ్ళీ ఒక్కసారి గౌరవ స్పీకర్ గారిని కోరుతున్నాం, దాదాపు రెండున్నర గంటలు వారు మాట్లాడడం జరిగింది. దయచేసి కె.టి.రామారావుగారు డిబేట్‌ని కన్‌క్లూడ్ చేసి, ఇతర సభ్యులకు అవకాశమివ్వవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు**:- సి.యం.గారు intervene అయి నన్ను ప్రశ్నించకపోతే నా సబ్జెక్టులో నేనుంటుంటి, వారడిగిన్రు, దాదాపు అరగంట మాట్లాడారు, నాకు తప్పలేదు సార్. నేను పదిహేను నిముషాల్లో కన్‌క్లూడ్ చేస్తాను అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్**:- 5 నిముషాల్లో కంప్లీట్ చేయండి.

**శ్రీ కె. తారక రామారావు**:- శ్రీధర్ బాబుగారి ఇంటర్వెన్షన్‌కు థాంక్యు సార్. New York, London కాదు, దానికంటే మెరుగ్గా చేస్తామన్నారు, వాళ్ళే మన రాష్ట్రాన్ని చూసేట్లు చేస్తామన్నారు. చాలా సంతోషం అధ్యక్షా. గొప్పగా చేయాలి, మీ ప్రభుత్వం succeed కావాలి. I hope we become a role model for the rest of the world. I wish you a good luck.సార్, నిన్న, మొన్న ఎనర్జీ డిమాండ్ విషయంలో మాట్లాడినప్పుడు, ఏమి ఇబ్బంది లేదు, అంతా కరెంటు బాగుందని చెప్పారు. గౌరవనీయులైన మంత్రివర్యులకు, ప్రభుత్వానికి పంపుతున్నాను, దయచేసి చూసుకోండి.

(మంత్రివర్యులకు పేపర్ క్లిప్పింగ్స్ అందచేశారు)

These are the paper clippings from the M.G. Hospital, Warangal. ఆరు గంటలు కరెంటు పోయి, ఎం.జి.ఎం. హాస్పిటల్‌లో అక్కడి పేషంట్లు, చిన్న పిల్లలు ఇబ్బందిపడి, ఆఖరికి ఇంకుబేటర్స్ పని చేయకపోతే ఇన్ఫ్యాంట్స్ కూడా ఇబ్బంది పడ్డపరిస్థితి ఏర్పడింది. పేపర్లో ఇది వచ్చింది దయచేసి చూడండి, మంత్రిగారికి పంపుతున్నాను.

(ఆ దశలో సభ్యులు కె.తారక రామారావుగారు మంత్రివర్యులకు మరిన్ని పేపర్ క్లిప్పింగ్స్ అందచేశారు)

గౌరవనీయులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు చూడండి. భువనగిరి ఆసుపత్రిలో టార్చ్‌లైట్ వెలుతురులో సర్జరీలు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరగడం మనకు అప్రతిష్ట. చూసుకోవాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా, లా యండ్ ఆర్డర్ విషయంలో కూడా చాలా చెప్పారు. నిన్న మా సబితా ఇంద్రారెడ్డిగారు కూడా చాలా అద్భుతంగా మాట్లాడారు. ఇది 'ఈనాడు' పేపర్లో వచ్చిన వార్త.

(ఆ దశలో సభ్యులు కె.టి.రామారావుగారు పలు పేపర్ క్లిప్పింగ్స్ సభకు చూపించారు)

'ఈ నగరానికి ఏమైంది'? అంటూ ఈనాడు పత్రికలో రాసిన వార్త. 'ఆంధ్ర జ్యోతి' పత్రికలో 'ముప్పై రోజుల్లో 20 మర్డర్లు'. నేనివాళ ఇక్కడికి వస్తుంటే, సభలో శాంతి భద్రతల మీద మా సబితా ఇంద్రా రెడ్డిగారు మాట్లాడి 48 గంటలు

కాలేదు, రాష్ట్రంలో నాలుగు అత్యాచారాలు చోటు చేసుకున్నాయి. మహేశ్వరం పి.ఎస్. పరిధిలో ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పైన సామూహిక అత్యాచారం, O.U. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయాణికురాలిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ అఘాయిత్యం, నల్లగొండ జిల్లా షాలిగౌరారంలో దివ్యాంగ మహిళ మీద అత్యాచారం. ఇవన్నీ జరగడం దురదృష్టకరం. All I am saying is please review Law and Order. I am sending these to the Hon'ble Minister and Hon'ble Chief Minister.

(ఆ దశలో సభ్యులు కె.తారక రామారావుగారు పైన తెలిపిన సంఘటనలపై పేపర్ క్లిపింగ్స్ మంత్రివర్యులకు మరియు ముఖ్యమంత్రిగారికి అందజేశారు)

మీరు ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గౌరవనీయులు డెప్యూటి సి.యం.గారు ఎల్.ఆర్.ఎస్. విషయంలో చాలా స్పష్టంగా మమ్మల్ని డిమాండ్ చేశారు. ఆనాడు ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు పి.సి.సి. అధ్యక్షులు. ఆయనన్నారు no L.R.S., no B.R.S.

ఎల్.ఆర్.ఎస్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా చేస్తామని చెప్పి డెప్యూటి సి.యం.గారు చెప్పారు. దీని మీద ముఖ్యమంత్రిగారు స్పందించాలి. రాష్ట్రంలోని 25 లక్షల మంది ఎల్.ఆర్.ఎస్. అప్లికెంట్స్ ఎవరైతే ఉన్నారో, వారందరి తరఫున ప్రధాన ప్రతిపక్షంగా మీరిచ్చిన మాటని నేను గుర్తు చేస్తూన్నాను. దయచేసి ఎల్.ఆర్.ఎస్.ను ఫ్రీగా చేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు, పరిశ్రమల శాఖా మంత్రిగారు రేపు దావోస్ టూర్‌కు పోతున్నారని విన్నాను. వారికి I wish them the very best. But don't be misled by some people. Sir I will tell you. దావోస్‌లో ఏమి జరిగిందో నేను చెబుతాను, దయచేసి విని please correct yourself. I request the Industries Minister to kindly make sure that this does not repeat again.

آپ داورس گئے۔ کل ہمارے آکبر صاحب بھی بہت تعریف کر رہے تھے کہ آپ 40,000 کروڑ روپے کا کام لائے، یہ بہت بڑی بات ہے، لیکن آپ نے اس کو جس طرح سے present نہیں کیا، آپ کو اس کے بارے میں بولنا چاہئے تھا، آپ کیوں نہیں بولے، بول کر انہوں نے آپ کو غصہ بھی کیا۔ میں آپ سے اور ہمارے اکبر صاحب سے کہنا چاہتا ہوں کہ....

Your Officers have misled. I am sorry to say this but unfortunately Rs.40,000 crores that you have announced. Your Officers have misled you. Rs.8,000 crores of investment has come from a Company called Godi India. The gentleman named Mahesh Godi. మహేష్ గోడీ అనే వ్యక్తి, West Godavari కి సంబంధించిన ఒక వ్యక్తి. ఆయన పెట్టిన గోడీ ఇండియా అనే కంపెనీ రూ.8,000 కోట్ల పెట్టుబడి పెడుతుందని మీ రూ.40,000 కోట్ల పెట్టుబడిలో ప్రకటించారు. గోడీ ఇండియా కథ ఏమిటంటే, మీరు తెలుసుకోండి. మంత్రిగారు వివరణ ఇచ్చినప్పుడు ఇవ్వచ్చు.

గోడీ ఇండియా అనే కంపెనీ ఈరోజు వారి మొత్తం పెయిడ్ అప్ క్యాపిటలే 1 కోటి 70 లక్షలు. ఆ తరువాత 31 శాతం షేర్లు 50 కోట్ల రూపాయలకు విక్రయించారు. వాళ్ళ Annual Report చూస్తే, 27 లక్షల లాస్‌లో ఉంది ఆ కంపెనీ. 27 లక్షల లాస్‌లో ఉన్న కంపెనీ పెయిడ్ అప్ క్యాపిటల్ 1 కోటి 70 లక్షలు ఉన్న కంపెనీ రూ.8,000 కోట్ల పెట్టుబడి పెడుతుందని మీరు ఒప్పందం కుదుర్చుకొని అది రూ.40,000 కోట్లని ఉదరకొడితే అది ఏ రకంగా కరెక్టు? దయచేసి దాని గురించి ఆలోచించండి. I am not blaming the Government. మీరప్పుడే కొత్తగా వచ్చారు. డిసెంబరులో మీ ప్రభుత్వం వచ్చింది, జనవరిలో దావోస్ పోయారు. You were misled by your Officers. Kindly make sure that this does not happen again.

Another thing I would like to point out Sridhar Babu garu. I will send this to you, Sir.

(ఆ దశలో సభ్యులు కె.తారక రామారావుగారు సంబంధిత పేపర్లు స్పీకర్‌గారికి అందచేశారు)

22.04.2022 JSW Neo Energy... ఆనాడు కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. I will share it with my friend Akbaruddin Owaisi saheb. This is a tweet. ఇది జిందాల్‌స్టీల్‌వాళ్ళు చేసిన ట్వీట్, Sajjan Jindal గారి కంపెనీ ఇది. 1500 మెగా వాట్ల కెపాసిటీతో రూ.9,500 కోట్ల పెట్టుబడి తెలంగాణలో పెడుతున్నామని ఏప్రిల్,2022లో ప్రకటించిన పెట్టుబడి ఇది.

12.30 మ. దాన్నే మీరు దావోస్ పెట్టుబడిగా రెండవసారి చూపించి, జయేష్ రంజన్‌గారు కూడా ఉన్నారు ఈ ఫోటోలో. మంత్రిగారికి నేను ఈ ఫోటోను పంపిస్తున్నాను. మంత్రిగారు చూసుకోవాలని నేను కోరుతున్నాను.

అంటే రూ. 40 వేల కోట్లలో రూ.8 వేల కోట్లు ఘోడీ ఇండియా కంపెనీ. అది బోగస్. రెండవది, ఈ తొమ్మిదిన్నర వేల కోట్లు ఆల్రెడీ ఎప్పుడో వచ్చింది. ఈ రెండు తీసేస్తే ఎంత పోయింది. దాదాపు 15 వేల కోట్లు ఆడనే పోయింది. మిగిలింది అదాని కంపెనీ రూ. 12,400 కోట్లు. ప్రభుత్వ పాలసీ అడుగుతున్నాను. రాహుల్ గాంధీగారేమో అదానీ ఫ్రాడ్ అంటున్నారు. మరి మీరెమో అదానీ దోస్త్ అంటారు. ఓల్డ్‌సిటీలో కూడా పైలట్ ప్రాజెక్టు ఇస్తారట. ఆ విషయం ఏందో చెప్పాలి. అదానీకి పెట్టుబడులు ఒకదిక్కుమీరే అంటున్నారు, మొత్తం బిజెపికి పెట్టుబడి ఆయనే పెడతారు, డబుల్ ఇంజన్ అంటే ప్రధాని, అదాని అని ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. మరి అదానీకేమో రెడ్ కార్పెట్ వేసి వెల్‌కమ్ చెప్తున్నారు. ఇదెక్కడి నీతి, ఎక్కడి న్యాయమో వారే చెప్పాలి. ఏ రకంగా దీన్ని రాష్ట్రప్రజలు అర్థంచేసుకోవాలో అని నేను కోరుతున్నాను..

నేను ఇంకొక మాట కూడా కోరుతున్నాను. రాష్ట్రంలో మీరు ఫ్రీ బస్సు పథకం పెట్టారు. We welcome it. చాలా మంచి పని. బ్రహ్మాండంగా చేయండి. ఇంకా బస్సుల సంఖ్య పెంచండి. తప్పకుండా మహిళలు తిరగాలి. ఇంకా బస్సుల సంఖ్య పెంచినట్లయితే కొట్లాటలు కూడా కావు. కానీ 59 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాళ్ళ పేర్ల వివరాలతో సహా మీకు నేను లిస్టు పంపుతున్నాను. ఈ ఆటో డ్రైవర్లకు మీరు మాటిచ్చారు. ఆటో డ్రైవర్లకొక బోర్డు పెడతామని, నెలకు వెయ్యి రూపాయలు పెడతామని మీరు మాటిచ్చారు..

**శ్రీ పొన్నం ప్రభాకర్** (హుస్నాబాద్):- అధ్యక్షా, ఆర్.టి.సి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం గురించి వాళ్ళ పార్టీ పక్షాన లేదా మీద్వారా పోలీసు విచారణకు అదేశించండి. ఆ బస్సుల్లో ఇప్పటికి 70 కోట్ల మంది ప్రయాణం చేశారు. కొన్ని వీడియోలు, వార్తలు వచ్చాయి. మహిళలు వట్టిగనే బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, బస్సుల్లో ఎల్లిపాయలు తీసుకుపోతున్నారని లేకపోతే బ్రష్ చేసుకుంటూ పోతున్నారని., అంటే పనిలేక ఊరికనే తిరుగుతున్నారనే వీడియోలు వాళ్ళ పార్టీకి, వారికి సంబంధించిన సోషల్ మీడియా ద్వారా వస్తున్నాయి, వాటిమీద విచారణ చేపట్టండి.

(మేము పోస్టులు పెట్టలేదు అని బీఆర్ఎస్ సభ్యులు సీట్లలో కూర్చుని కామెంట్లు)

హుజూరాబాద్ నుంచి జమ్మికుంట, హుస్నాబాద్‌కు ఎల్లిపాయలు తీసుకొని పోతున్నారన్న వీడియోలు వచ్చాయని మీరే అన్నారు. నేను ఎవరు చేశారో వారిపై విచారణ జరిపించాలన్నాను. మీరు చేయకపోతే, దొంగలు, దొంగలు అంటే మీరెందుకు భుజాలు తడుముకుంటున్నారు.

నేను రవాణా శాఖ మంత్రిగా, మా ప్రభుత్వం డిశంబరు 9వ తారీఖు నుంచి ప్రవేశ పెట్టిన ఈ మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకం విజయవంతమైందని వారికి కళ్ళముంట వస్తుంది. ఆటోకార్మికుల పేరుతో ఒక మాట తీస్తున్నారు. మీకు బస్సుల్లో ఉచితంగా మహిళలు ప్రయాణం చేయడం ఇష్టమా? కాదా? ఇప్పటికే 70 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారు ఉచిత బస్సుల్లో. దానిమీద సోషల్ మీడియాలో పెట్టిన వీడియోలను మీకు (స్పీకరుగారికి) సబ్మిట్ చేస్తాను. మా గౌరవ మంత్రులందరికీ కూడా ఆ విషయం తెలుసు. నేను అధికారులను కూడా ఈ వేదిక ద్వారా కోరుతున్నాను. మహిళలను అవమానపరిచే విధంగా ఏమీ పనిలేక ఎల్లిపాయలు తీసుకువెళుతున్నారు, బ్రష్

చేసుకుంటూ ప్రయాణం చేస్తున్నారంటూ అవహేళనగా వీడియోలు పెట్టారో, వారిమీద చర్యలు తీసుకోవాలని సభాపతిగా నేను మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆటో కార్మికులకు, ఉచిత బస్సుకు లింకులు పెట్టొద్దని, ఆటో కార్మికులకు సంబంధించి సూచనలు చేయండని నేను టిఆర్ఎస్ సభ్యులను కోరుతున్నాను. మీరు మెట్రో రైలును తెచ్చినప్పుడు.. మెట్రోలో ఐదు లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు, దాని ప్రభావం ఆటో కార్మికుల మీద లేదా? ఓలా, ఊబర్ క్యాబ్‌ల మీద లేదా? ఒక పరిణామం జరిగినపుడు ఇంకొక పరిణామం మీద ప్రభావం పడితే దాన్ని పరిష్కరించడానికి సూచన చేయాలి. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల మీద కళ్ళమంట జరుగుతావుంది. ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైంది, దానికొక సాధికారికత ఉంటది.

మహిళలను అవహేళన చేస్తూ వచ్చిన వీడియోలను ఎవరు సృష్టించారో.. వాళ్ళు నిజంగా అలా టైంపాస్ ప్రయాణం చేస్తే, అటువంటి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడితే పరవాలేదు. కానీ కావాలనుకొని అటువంటి షూటింగులు చేసి మీడియాలో పెట్టిన వాళ్ళ మీద చర్యలు తీసుకోనే విధంగా గౌరవ సభాపతి అధికారులను ఆదేశించాలని నేను కోరుతున్నాను.

**శ్రీ కె.తారక రామారావు**:- అధ్యక్షా, నేను ఏమి చెప్పాను. గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడి 200 మంది రైతులు చనిపోయారంటే, మీరు లిస్టు పంపండి వెంటనే సహాయం చేస్తామన్నారు. మేము లిస్టు పంపాము, ఇప్పుడు కూడా ఇచ్చాము. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 383 మంది రైతులు చనిపోయారు, ఆత్మహత్యలు చేసుకున్నారు. నేతన్నలు ఇప్పటికి 15 మంది చనిపోయారు. ఆ లిస్టు కూడా పంపించాను. ఆటో కార్మికులు 59 మంది మరణించారు, వారి లిస్టు కూడా మీకు పంపించాను. దయచేసి మీరు వీళ్ళందరికీ కూడా సహాయం చేయండి. ప్రభుత్వంలో మీరు అధికారంలో ఉన్నారు. ఐదులక్షలు ఇస్తారా, పది లక్షలు ఇస్తారా, ఇరవైఐదు లక్షలు ఇస్తారా మీ ఇష్టం. తప్పకుండా ఆ కుటుంబాలను ఆదుకోవాలని నేను కోరుతున్నాను.

ఆర్.టి.సి విషయంలో కూడా నేను గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతున్నాను. we welcome Sir, we welcome free bus. ఆ విషయంలో అనుమానం లేదు. We welcome it, increase the number of buses, increase mini buses. ఇవన్నీ చేయండి. We welcome it.

అధ్యక్షా నేను గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిని కోరేది ఒక్కటే. ఇప్పుడు లా అండ్ ఆర్డర్ విషయంలో కూడా నేను చెప్పాను. దయచేసి వీటిని కూడా రెవ్యూ చేయండి. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్ బాగా వాడుతున్నారు. ఇంకా విస్తృతంగా వాడండి. తప్పకుండా ఉన్నవాటిన్నిటినీ బాగా ఇంటిగ్రేట్ చేయండి.

పొలిటికల్ దాడులు కూడా బాగా జరుగుతున్నాయి. పొలిటికల్‌గా అపోనెంట్స్ మీద ఏదైతే దాడులు జరుగుతున్నాయో, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే బెదిరించే సంస్కృతిని నివారించండి. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు. పొలిటికల్ అటాక్స్ లిస్టు కూడా నేను పంపుతున్నాను. ఎన్ని కేసులు పెట్టారు, ఎన్ని బైండోవర్లు, ఎన్ని మర్డర్లు అయ్యాయి మొత్తం లిస్టు పంపిస్తున్నాను. పేర్లతో సహా చెప్పమంటే వారికి నేను చెపుతాను.

అధ్యక్షా, చివరగా నేను ఒక్కటే చెప్పి ముగిస్తాను. ముఖ్యమంత్రిగారు మూసీ సుందరీకరణ గురించి పదే పదే చెపుతున్నారు. Of course, we welcome it. Musi should be beautified. మూసీ నదిని తప్పకుండా సుందరీకరణ చేయాల్సిందే. మేము కూడా ప్రణాళికలు రూపొందించాము, కొంత పని కూడా చేశాము. నాగోలు ప్రాంతంలో ఐదు కిలోమీటర్లు డెవలప్ చేశాము. We have discussed many times. Unfortunately Corona has derailed our plans. Otherwise we would have done it. But unfortunately we were

not able to do it. You are fortunate enough to take it up. We welcome it.

సార్ ఇది ఆంధ్రజ్యోతి పేపర్లో వచ్చిన వార్త (సభాపతిగారికి ఆ పేపరును చూపిస్తూ). మేము ఆనాడు మూసీ విషయంలో ప్రతిపాదనలు రూపొందించినపుడు 16 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రూపొందించాము. అందులోనే 10 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఉన్నది. దానిలోనే సబర్మతి రివర్ ఫ్రంట్ తరహాలో గ్లోబల్ డిజైన్ కాంపిటీషన్లు. నేను, గౌరవనీయ హైద్రాబాదు ఎం.పి అసదుద్దీన్ ఓవైసీగారు కలిసి ఆ గ్లోబల్ డిజైన్ కాంపిటీషన్‌లో వచ్చిన ప్రతిపాదనలన్నీ వారికి కూడా నేను చూపెట్టాను. పదహారు వేల కోట్ల రూపాయలతో ఆనాడు మేము రూపొందించాము. ఈరోజు మూసీ అభివృద్ధిని చేస్తామని ఒకసారేమో ముఖ్యమంత్రిగారు రూ.50 వేల కోట్లతో అభివృద్ధి అన్నారు, మరొకసారేమో పర్యాటకశాఖ మంత్రిగారు రూ. 70 వేల కోట్లతో అభివృద్ధి అన్నారు. కానీ లక్షన్నర కోట్లతో అభివృద్ధి అని ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చింది. అధ్యక్షా, నేను వారిని ఒక్కటే అడుగుతున్నాను..

**మిస్టర్ స్పీకర్**:- కేటీఆర్ గారూ, ప్లీజ్. ఇది ఐదవ సారి అడగడం. ఎల్.ఎ మినిస్టరుగారు దానికి చాలా సార్లు సమాధానం చెప్పారు. మళ్ళీ అదే ప్రశ్నను మీరు రిపీట్ చేస్తున్నారు. సమయం వృధా చేయకండి. ముగించండి ప్లీజ్.

**శ్రీ కె.తారక రామారావు**:- అవును సార్, సమాధానం రాకపోతే అడుగుతాం. సమాధానం వచ్చేంతవరకు అడుగుతాం. That is our job. సమాధానం వచ్చేంత వరకు ప్రభుత్వాన్ని అడుగుతాం. డిపిఆర్ పెట్టమనండి. డిపిఆర్ లగావ్. Speaker Sir, it is our responsibility. ఆంధ్రజ్యోతి పత్రికలో లక్షన్నర కోట్ల రూపాయలతో మూసీ అభివృద్ధి అని వార్త వచ్చింది. దానికి సంబంధించిన డిపిఆర్‌ను సబ్మిట్ చేయమని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏ కారణంచేత 16 వేల కోట్ల ప్రాజెక్టు లక్షన్నర కోట్లకు అంటే 10 రెట్లు ఎందుకు పెరిగిందో సబ్మిట్ చేయండి. నేను ఇంకొక మాట కూడా అడుగుతున్నాను..

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, నేను గౌరవ కేటీఆర్ గారికి తెలియజేస్తున్నాను. ఇదే సభలో నాలుగుసార్లు మేము చెప్పడం జరిగింది. మూసీనది అభివృద్ధికి సంబంధించి అంశం ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. ఏదో పేపరును పట్టుకుని.. మీరు మొన్న కూడా పేపర్లు, నేమ్ బోర్డులు, ఫ్లకార్డ్స్ సభలోకి తీసుకురావద్దని స్పష్టంగా రూలింగ్ ఇవ్వడం జరిగింది అధ్యక్షా. అయినా ప్రతీ సందర్భంలో పేపర్లను ఆధారం చేసుకుని, వారి సొంత పేపర్లని కూడా ఆధారం చేసుకుని వారు మాట్లాడుతున్నారు. సరే మాట్లాడమనండి.

మూసీ నదికి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఒక ఆలోచనతో ప్రణాళికసిద్ధం చేసుకుని ముందుకుపోవాలనే ఆలోచన చేస్తున్న సందర్భంలో, పూర్తి స్థాయిలో డిపిఆర్‌ని పూర్తి చేస్తున్న సమయంలో వారికి వారే లక్షన్నర కోట్లని, రెండున్నర లక్షలని, మూడు లక్షల కోట్లని ఇంకొకరు మాట్లాడతారు. వారికి వారే ఎందుకు అంచనాలు పెడుతున్నారు అధ్యక్షా. ఈరోజు మేము చెపుతున్నాం. మా కమిట్మెంట్, బడ్జెట్ పరంగా కూడా మేము పెట్టింది రూ.1500 కోట్లకు. దానిపై ఒక డిపిఆర్‌ని, ఒక మాస్టర్ ప్లాన్‌ని ప్రిపేర్ చేసుకుని, ఒక ఇంటర్నేషనల్ కన్సల్టెన్సీని ఎంపిక చేసుకుని ముందుకు వెళ్ళే ప్రయత్నంలో ఉన్నాము. మీకు సందేహాలు వద్దు. ఏది ఏమైనా కానీ ట్రాన్స్‌పరెంట్‌గా మూసీ రివర్ డెవలప్‌మెంట్ అథారిటీ, దానికి సంబంధించిన అభివృద్ధి, ఒక ఎకనామిక్ గ్రోత్ ఇంజన్ చేసే అంశంపై మరొక్కసారి ప్రత్యేకమైన ప్రస్తావన తీసుకొస్తాం. మీరు మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి, అనుమానాలు పెట్టుకోవద్దు. అనుమానాలు సృష్టించడానికి ప్రయత్నం చేయొద్దు. దానివల్ల ఎవరికి నష్టం అధ్యక్షా? ఈ రాష్ట్రానికి, ప్రత్యేకంగా గ్రేటర్ హైద్రాబాదు అభివృద్ధికి సంబంధించిన విషయంలో నష్టం చేకూర్చాలనే ప్రయత్నం చేయొద్దని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

12.40 మ. **శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి** (నల్గొండ):- అధ్యక్షా, ముందుగా మా గౌరవ ముఖ్యమంత్రిగారికి, మూసీ బారిన పడి ఒక వైపు గతంలో ఉన్న ఫ్లోరైడ్ బాధతో మరొక వైపు లక్షలాది మంది ఈ రోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో, మొట్టమొదటిసారి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూసీ గురించి ఆలోచించి ఏడు మాసాలుగా ప్రతి సందర్భంలో మూసీ ప్రక్షాళన గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రిగారికి నల్గొండ జిల్లా, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ మా కేటీఆర్‌గారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నా. మనమెవరం ఆలోచించలే. డ్రైనేజి, ఇండిస్ట్రియల్ వేస్టేజి, ఫ్లోరైడ్ ఆ బాధలతో ఇవ్వాళ కూడా గ్రామాలలో మేము ఉండలేము. మీరు ఇప్పుడు కూడా చూడండి. ఆ గ్రామాలకు వెళితే మూసీ మీద నుండి డ్రైనేజి స్మెల్ వస్తుంది. పోచంపల్లి, చౌటుప్పల్, నార్కెట్‌పల్లి. ఒకప్పుడు మూసీ అంటే స్వచ్ఛమైన నీరు ఉండేది. వికారాబాద్‌లో పుట్టి, నేరేడుచర్లలో కృష్ణానదిలో కలిసిపోతుంది. లక్షన్నర ఎకరాలకు సాగునీరు, తాగునీరు ఇచ్చే రివర్ అది. ఇవ్వాళ పొల్యూషన్ వలన లక్షలాది మంది రోగాల బారిన పడుతున్నారు. గౌరవ సభ్యులకు కూడా చెబుతున్నా. మీరు దాని మీద రూ.20వేల కోట్లయినా, రూ.30 వేల కోట్లయినా గాని సహకరించండి, దాన్ని వేరే విధంగా అర్థం చేసుకోవద్దని చెబుతూ, దీన్ని రాజకీయం జోడించకండి, ఎన్ని వేల కోట్లయినా సరే, మూసీ ప్రక్షాళనకు సహకరించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కె. తారక రామారావు**:- అధ్యక్షా, ఎల్.ఎ. మినిస్టర్‌గారు కనుక ఇంటర్వీన్ కాకపోతే, చెప్పక తప్పడం లేదు. L.A. Minister is misleading this House and Deputy Chief Minister is misleading the House. మొన్న డెప్యూటి చీఫ్ మినిస్టర్‌గారు ఏం చెప్పారంటే యూనియన్ బడ్జెట్‌లో మనకు డబ్బులు రాలేదు, మూసీకి డబ్బులు రాలేదని చెప్పారు. మీరు డీపీఆర్ ఇచ్చారా అని ఇక్కడ నుండి కొంతమంది అడిగారు. వెంటనే ఆయన ఒకపుస్తకం చూపెట్టి, మేము డిపిఆర్ కూడా సమర్పించాము, మాకు డబ్బులివ్వలేదని చెప్పారు. ఇప్పుడేమో ఎల్.ఎ. మినిస్టర్‌గారు ఏమంటున్నారు? డిపిఆర్ ఇంకా తయారు కాలేదంటున్నారు. అంటే వాళ్ల వాళ్లకే పొంతన లేదు ప్రభుత్వంలో. నేను ఒకటే అంటున్నా అధ్యక్షా. డిపిఆర్ అయినంక హౌజ్‌లో పెట్టండి. చర్చ పెట్టండి. వెంకటరెడ్డిగారు కూడా అన్నారు మీరు అడ్డుకోవద్దని. మాకేం లేదు సార్. లక్షా యాభై వేల కోట్లు ఖర్చయినా సరే మీరు చెయ్యండి. We welcome it. We are not opposing it. All we are saying is క్లారిటీ ఇవ్వండి. నేను చెప్పలేదు సార్. ఇది ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్. నేనేం ప్లకార్డులు తీసుకురాలేదు శ్రీధర్‌బాబు గారూ. ముఖ్యమంత్రిగారి ప్రకటన తీసుకొచ్చినా. అది కూడా ఆంధ్రజ్యోతి పత్రికలో ఏం రాశారంటే లక్షన్నర కోట్లతో మూసీ అభివృద్ధి అని హెడ్డింగ్‌తో ఆంధ్రజ్యోతి పత్రిక రాసింది. అందులో ఏం చెప్పారు అధ్యక్షా, ప్రపంచస్థాయి పర్యాటక ప్రాంతంగా చేస్తాం, విశ్వనగరంగా చేస్తాం, ఎక్కడనుంచి ఎవరు వచ్చినా అక్కున చేర్చుకుంటాం అని సీఎం రేవంత్‌రెడ్డిగారు అన్నారు. నేను ఏమంటున్నానంటే మా ప్రభుత్వం ఉన్నప్పుడు వంద శాతం ఎస్టీపిల ట్రీట్‌మెంట్ కోసం రూ. 3866 కోట్లతో, హైదరాబాద్‌లో ఉత్పత్తి అయ్యే సివరేజ్ 2 వేల ఎంఎల్‌డి, మేము ఆనాడే 2 వేల ఎంఎల్‌డి కెపాసిటీకి హండ్రెడ్ పర్సెంట్ ఎస్టీపిలు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాము. మీరు మొన్న పోయి ఒకటి ఓపెన్ చేసిన్రు. ఉప్పల్‌లో నల్లచెరువు ఎస్టీపి మీరు మొన్న ఓపెన్ చేశారు. సరే, పని మేం చేశాం, రిబ్బన్ మీరు కట్ చేశారు. సంతోషం. కాని మిగతా ఎస్టీపీలు కూడా బ్రహ్మాండంగా పూర్తిచేసినాము.

నేను ముఖ్యమంత్రిగారిని అడిగేది ఒకటే. మరి ఎస్టీపీలు 100 పర్సెంట్ అయిపోయిన తరువాత అంచనా ఖర్చులు ఈ రకంగా పెరుగుతున్నాయంటే వారిని ఒకటే అడుగుతున్నా. ప్రభుత్వం రిపీటెడ్‌గా అంటది అధ్యక్షా. ఏమంటరు వీళ్లు? కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లు ఏటిఎం

అయిపోయింది అని మాట్లాడతారు. గల్లీ నుండి దిల్లీ దాకా ఒకటే లొల్లి. నేను వారిని అడుగుతున్నా అధ్యక్షా. 18 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం మీద రూ.94 వేల కోట్లు ఖర్చుపెడితే గగ్గోలు. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారేమో 1 లక్షా, 47 వేల కోట్లు ఖర్చవుతుంది కాళేశ్వరానికి అంటారు. 18 లక్షల ఎకరాల స్థిరీకరణ, 18 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టుకి రూ. 1 కోటి 47 లక్షలు అయితేనేమో గగ్గోలు పెడతారు. మరి నేను అడుగుతున్నా అధ్యక్షా, మూసీ సుందరీకరణ విషయంలో, ఈ మూసీ ప్రాజెక్టుతో మురిసే రైతులెందరు, నిల్వ ఉంచే టిఎంసీలు ఎన్ని, సాగులోకి వచ్చే ఎకరాలు ఎన్ని? పెరిగే పంటల దిగుబడి ఎంత, కొత్తగా నిర్మించబోయే రిజర్వాయర్లు ఎంత, ప్రజలకు కలిగే లాభం ఎంత, సృష్టించే ఆదాయం ఎంత తప్పకుండా చెప్పాలి.

ముఖ్యమంత్రిగారు పాలమూరు బిడ్డ అని చెబుతుంటారు అధ్యక్షా. వారిని నేను అడుగుతా ఉన్నా. పాలమూరులో మొత్తం రిజర్వాయర్లు మేం కట్టినం. వట్టెం, కరివెన, మొత్తానికి మొత్తం ఉద్దండాపూర్ దాకా అన్ని రిజర్వాయర్లు కంప్లీట్ చేసినం. 31 పంపుల్లో 1 పంపు ఆన్ చేసినం. ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నా– చివరి దశలో ఉన్న ప్రాజెక్టును కోల్డ్‌స్టోరేజిలో పెట్టకండి, ముందుకు తీసుకువెళ్లండి.

**మిస్టర్ స్పీకర్**:- కంక్లూడ్ చెయ్యండి.

**శ్రీ కె. తారక రామారావు**:- ఐదు నిమిషాలలో కంక్లూడ్ చేస్తాను. వాళ్లు డిస్టర్బ్ చేస్తున్నారు సార్. చివరి దశలో ఉన్న ప్రాజెక్టుని పక్కకు పెట్టి, కోల్డ్ స్టోరేజిలో పెట్టి, పాలమూరు బిడ్డలకు అన్యాయం చేయకండి. లండన్ చేస్తారా, న్యూయార్క్ చేస్తరా, థీం పార్కు చేస్తారా మీ ఇష్టం, కాని దాని వెనక ఉన్న థీమ్ ఏందో, బ్యాక్‌గ్రౌండ్‌లో జరుగుతున్నదేందో తెలంగాణ సమాజం గమనిస్తున్నదన్న విషయం మరిచిపోకండి. అధ్యక్షా మూసీతో పాటు, మానేరు రివర్ ఫ్రంట్‌కి కరీంనగర్‌లో అరవై శాతం పనులు పూర్తయినాయి. దాన్ని కూడా దయచేసి కంప్లీట్ చెయ్యాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతా ఉన్నా. కరీంనగర్ జిల్లాకు మంచి మేలు జరుగుతుంది శ్రీధర్‌బాబు గారూ. మీరు కూడా అక్కడి మంత్రి కాబట్టి, దయచేసి ఇన్‌వాల్వ్ కావాలని కోరుతున్నా. అధ్యక్షా నిన్న మా సర్పంచ్‌లు వచ్చారు. సిరిసిల్ల వేములవాడ నుండి. ఇప్పుడు కొత్త సర్పంచ్‌లు వచ్చే లోపల పాత సర్పంచ్‌లకి ఏవైతే బకాయిలు ఉన్నాయో దయచేసి క్లియర్ చేయండి. లేకపోతే మీకు నష్టం, మాకు నష్టం. ఎందుకంటే అందులో మీ సర్పంచులున్నరు, మా సర్పంచులున్నారు. కొత్తసర్పంచ్‌లు వచ్చే లోపల పాత బకాయిలు క్లియర్ చేయాలి. ఎందుకంటున్నానంటే కేంద్రం నుండి రూ.800 కోట్లు వచ్చినాయి. వాటిని రిలీజ్ చేయండి. NHM నిధులు రూ.800 కోట్లు వచ్చినాయి. వాటిని కూడా రిలీజ్‌చేయండి. మీరు మాటిచ్చిన విధంగా LRS 25 లక్షల మందికి ఉచితంగా అమలుచేయండి. అదే విధంగా మేము కలిసి వస్తాము. మీరిచ్చిన మాట నిలబెట్టుకోండి. తప్పకుండా కలిసొస్తాం.

మంచి పథకాలు కొనసాగించండి. కేసీఆర్ కిట్లు కొనసాగించండి, పేరు మార్చండి. బతకమ్మ చీర పేరు మార్చండి, కొనసాగించండి. క్వాలిటీ పెంచండి. పిల్లలకు స్కూల్స్‌లో బ్రేక్ ఫాస్ట్ స్కీం తెచ్చాం, సబితక్క నిన్న చాలా డిటేయిల్డ్‌గా చెప్పారు. బ్రేక్ ఫాస్ట్ స్కీం కొనసాగించండి, మిడ్ డే మీల్ బకాయిలు ఉంటే అవి కూడా ఇవ్వండి. ఎన్నికలకు ఆరు నెలల ముందు రాజకీయాలు చేద్దాం. నిన్న అన్నారు ముఖ్యమంత్రిగారు, we welcome it. మిగతా నాలుగున్నరేళ్లు నిర్మాణాత్మక ప్రతిపక్షంగా మా పని మేము చేస్తాం, ప్రజలు మీకు అధికారం ఇచ్చారు, చిన్న వయసులో, చేయండి. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసే అదృష్టం మీకు కలిగింది. తప్పకుండా we will support you Sir. కాని దయచేసి, ముగించే ముందు, మా పార్టీ తరపున చేసే విజ్ఞప్తల్లా ఒకటే ఒక్కటి. మా మీద కోపం ఉంటే మమ్మల్ని తిట్టండి కాని తెలంగాణ కోసం కలిసి మెలిసి కలబడి, నిలబడి పోరాడిన పార్టీని

అవమానించకండి. ఉద్యమంలో ఉదయించిన మా పార్టీని అవమానించకండి. కొట్లాట అనేది మా డిఎన్ఎలో ఉంది. తప్పకుండా కొట్లాడతాం, ప్రజల పక్షాన. తెలంగాణ ప్రజలకు మీరిచ్చిన ఒక్క మాట తప్పినా కూడా, ఎక్కడ మోసం జరిగినా, ప్రధాన ప్రతిపక్షంగా మౌనం మహించం, సహించం, భరించం. ప్రాంతం వాడు మోసం చేస్తే ఈ ప్రాంతంలోనే పాతరపెడతామని కాళోజిగారి మాటలు వారికి గుర్తు చేస్తూ, జై తెలంగాణ!

**శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి**:- అధ్యక్షా, ఎంత సేపు మాట్లాడినా రామారావుగారు మేము కలిసొస్తాం, ప్రభుత్వానికి సహకరిస్తాం అని పదేపదే చెప్పారు. నేను వారికి ఒకటే సూచన చేస్తున్నా. మీరు కలిసొస్తారా, లేదా అనేది అన్నం ఉడికిందా, లేదా అని చెప్పడానికి ఒక మెతుకు ఎట్టుకుంటే తెలుస్తుంది. ప్రతిపక్ష నాయకుడు సభలోకే రాడు, వీళ్లు కలిసొస్తామని చెబితే నమ్మేదెవరు అధ్యక్షా? నేను అందుకే వారికి సూచన చేస్తున్నా. ఎనకాల ఉండే అక్కలు ఇక్కడ ఉండి చెప్పి, చెప్పి ముంచి, అక్కడికి తేలిస్రు. ఆ అక్కల మాట విన్నారనుకో, ఆ అక్కల మాట విన్నాడనుకో జూబ్లీ బస్టాండులో కూర్చోవలసి వస్తుంది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

అందుకే అధ్యక్షా, మైనారిటీకి మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. 2014 నుండి 2019 వరకు ఒక్కమహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదు అధ్యక్షా. ఐదు సంవత్సరాలు ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా ఆనాడు ప్రభుత్వాన్ని నడిపి, ఈరోజొచ్చి మైనారిటీలకు ఇవ్వలేదు, మైనారిటీలకు ఇవ్వలేదు అని మొసలి కన్నీరు కారుస్తున్నారు. కాబట్టి దయచేసి అన్ని విషయాలు మాకు తెలుసు. సహకరించేదుంటే ప్రతిపక్ష నాయకుడిని వచ్చి, సభలో కూర్చోమని చెప్పండి అధ్యక్షా.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిరసన తెలపసాగారు)

**మిస్టర్ స్పీకర్** :- మళ్లీ, మళ్లీ వెల్‌లోకి రాకండి. వివేక్‌గారూ, ఈ ప్రాక్టీస్ మంచిది కాదు. కొత్త సభ్యులకు నేర్పియ్యకండి. సభా మర్యాదలను కాపాడండి. మీరు వెళ్లండి. పల్లా రాజేశ్వర్‌గారూ, మీరు వెళ్లండి. ప్లీజ్ మీరు వెళ్లండి, సభా మర్యాదను కాపాడండి.

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, నేను గౌరవ ప్రతిపక్ష శాసన సభ్యులందరినీ కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్న సందర్భంలో ఎవ్వరి పేరు తియ్యలేదు అధ్యక్షా. ఎవ్వరి గౌరవ సభ్యుల పేరు తియ్యలేదు. మీ వెనక ఉన్న కొంతమంది అని చెబితే సభ బయట కూడా ఉండొచ్చు. రాజకీయ పార్టీ పరంగా ఉన్న చాలామంది వ్యక్తులు ఉంటారు. వారందరినీ కూడా నమ్ముకోవద్దని ఒక సూచన ఇచ్చిన్రు, ఒక సలహా ఇచ్చిన్రు. ఎందుకు సార్ పాపం వాళ్లను రెచ్చగొడతా ఉన్నారు? వాళ్ల పేర్లే తీయలేదు. వాళ్లని కావాలని రెచ్చగొట్టి, ఈ రోజు మంచిగా నడుస్తా ఉన్న సభను... వాళ్ల గురించి మాట్లాడలేదు, వాళ్ల పేర్లు తీయలేదు. వాళ్ల పేర్లు తీసిన్రా, మేము అడుగుతా ఉన్నాం. ముఖ్యమంత్రిగారు వాళ్ల పేర్లు తీసిన్రా? ఎవరి పేర్లను ఉద్దేశించి మాట్లాడలేదు. వారి పట్ల మాకుగాని, మా ముఖ్యమంత్రిగారికి గాని గౌరవం ఉంది. వారి గురించి మాట్లాడలేదు. ఎందుకు సార్, లేని అంశాన్ని కూడా.....ఈ రోజు గందరగోళం సృష్టించాలి. పేపర్లో ఫ్రంట్ పేజీలో పడాలన్నదే వారి ఉద్దేశం.

12.50 మ. ఈరోజు మా ముఖ్యమంత్రిగారు సలహాలు, సూచనలు ఇచ్చారు వారిని అనలేదు కదా. వారి పట్ల మాకు గౌరవం ఉంది. కానీ వారు పేరు తీశారు కదా. అందరి సభ్యుల పట్ల మాకు గౌరవం ఉంది. ఎవ్వరు పేరు తీయలేదు అధ్యక్షా. మా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు డా. వివేక్ గారు, బీజేపి వారు, ఎంఐఎం వారు, సిపిఐవారు అందరు మాట్లాడేది ఉంది. అందరి సమయాన్ని వారే ఉపయోగించుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఈ రాజకీయం మానుకోవాలని మేము కోరుకుంటున్నాను.

**శ్రీమతి దనసరి అనసూయ**:- అధ్యక్షా, మొన్న వీరు గవర్నర్‌ను కలిసి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేల మీద

అనర్హత వేటు వేయాలని చెప్పారు. కాంగ్రెస్‌లో గెలిచి ఎమ్మెల్యేలుగా ఉంటూ, టిఆర్ఎస్‌లో జాయిన్ అయిన సంబంధిత సోదర మంత్రిగారి ద్వారా ఇప్పించారు. అంటే దీనిని ఎవరు ప్రశ్నిస్తున్నారు రాజీనామా చేసి ఇస్తున్నారా? అదే విధంగా మా సిఎం గారికి ఒకరిద్దరు మహిళలు తెల్గారితే మీతో వస్తా తమ్ముడు అని ఏం చేసారు. ఆ బాధను వారు అనుభవించారు. ఢిల్లీ దాకా నేను వస్తున్నా అని రాహుల్‌గాంధీ గారి దగ్గర సమయం తీసుకున్న తరువాత....., ఆ బాధ అనుభవించారు కాబట్టే, కేటీఆర్ గారికి సూచన చేయడం జరిగింది. కాబట్టి ఎవరి పేరు పెట్టలేదు. మీరు మొన్న గవర్నర్ గారి దగ్గరకు వెళ్లి మా పార్టీలోకి వచ్చిన వారి మీద అనర్హత వేటు వేసినప్పుడు సబితమ్మతో మెమెరాండమ్ ఇప్పించారు. మరి సబితమ్మ కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్‌లోకి పోయినప్పుడు .....,

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

ఏం తెలియదు, ఏం తెలియదు..... ఒక్కక్కరిని నువ్వు జాయిన్ చేసుకున్నప్పుడు, గొప్ప. ఏం తెలుసు, నీ దురహంకారం మాటలు బందు చేసుకో కేటీఆర్. ఏం తెలియదు నీకు అంటున్నా. మీరందరు జాయిన్ చేసుకోలేదా. వాళ్లు జాయిన్ చేసుకుంటే గొప్ప అంట, వీరు వారితోనే మెమెరాండమ్‌లు ఇప్పిస్తారంట.

**మిస్టర్ స్పీకర్**:- మీరు కూర్చోండి కౌశిక్ రెడ్డిగారు.

**శ్రీమతి దనసరి అనసూయ**:- కాంగ్రెస్ విధానాల గురించి తిడుతుంటే వాళ్లిద్దరు చప్పట్లు కొట్టడం ఎంత వరకు కరెక్ట్ అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీలో కనీసం పది సంవత్సరాలు మంత్రులుగా పని చేశారు. 70 ఏళ్ల కాంగ్రెస్ విధి విధానాలు తెలిసే కదా, అప్పుడు ఆ పార్టీలో కొనసాగారు. కాంగ్రెస్ వారిని రోజూ ఇట్ల ఒర్రుతా ఉంటే కరెక్టా అధ్యక్షా. మేము మంచికి బాధ్యత మాదే, చెడుకు బాధ్యత మాదే. కానీ మంచి వాటికి మేము గొప్పవాళ్లం, చెడు వాటికి మాకు సంబంధం లేదని చెప్పుకునే కల్చర్ మాకు లేదు. అప్పుడు మేము ఉన్నప్పుడు మా బాధ్యత ఉంటే మాదే బాధ్యత అని చెప్పుకున్నాము కానీ, మీలాగ తిడుతుంటే చప్పట్లు కొట్టే సంస్కారం మాకు లేదు.

**మిస్టర్ స్పీకర్**:- శ్రీనివాస్‌గారు, రామచందర్ నాయక్ గారు ప్లీజ్ కూర్చోండి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎవ్వరు పేరు పెట్టి పిలవలేదు. దానికి సభా మర్యాదలు కాపాడవలసిన విషయాన్ని మీకు కూడా చెబుతున్నాను. సభా నాయకుడు ఎవ్వరు పేరు పెట్టి పిలవలేదు.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

**శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి**:- ఒక్క నిమిషం మాట్లాడడానికి అవకాశం ఇస్తే మాట్లాడతాను అధ్యక్షా. మీరు ఇంతసేపు మాట్లాడారు కదా మళ్లీ రన్నింగ్ కామెంట్రీ ఎందుకు. ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు కదా. ఈరోజు ముఖ్యమంత్రిగారు ఏ పార్టీ నుండి ఏ పార్టీలోకి చేరారు.

**మిస్టర్ స్పీకర్**:- మేడమ్ గారు మీరు చైర్‌తో మాట్లాడండి. ప్లీజ్ చైర్‌తో మాట్లాడండి. సభా నాయకుడు మాట్లాడుతుంటేనే మీరు అగౌరవపరిచారు.

**శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి** (మహేశ్వరం):- మాట్లాడడానికి అవకాశం ఇచ్చినప్పుడు ఆగమని చెప్పండి. అధ్యక్షా. అక్కడున్న వారు ఏ పార్టీ నుండి ఏ పార్టీలోకి వచ్చారన్న వాటి గురించి తప్పకుండా చర్చ పెడదాము. గౌరవ ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటి మీద వాలితే కాల్చి చంపేస్తామన్నారు. అక్కడ ఎంత మంది ఉన్నారు, ఎందుకు చేర్చుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు నేను మాట్లాడుతుంటే Enjoy చేస్తున్నారు. గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఆరోజు పార్టీలోకి వస్తున్నప్పుడు బాబూ, నువ్వు చాలా పెద్దగా ఎదుగుతావు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రివి అవుతావని ఒక అక్కగా ఆశీర్వదించి ఈ పార్టీలోకి రమ్మని ఆహ్వానించాను. ఈ రోజు నా మీద ఎందుకు కక్ష తీర్చుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు.

ఒక ఆడబిడ్డకు బాధ కల్గుతుంటే వినే స్థితిలో లేరా? ఎందుకు నన్ను టార్గెట్ చేస్తున్నారో చెప్పండి? అధ్యక్షా...,

(అంతరాయం)

ముందు సభని కంట్రోల్ లో పెట్టండి అధ్యక్షా. నీ వెనుక కూర్చున్న అక్కలను నమ్ముకోవద్దు, మోసం చేస్తారని ముఖ్యమంత్రిగారు కేటిఆర్‌గారితో అన్నారు. ఏం మోసం చేశావు, ఏం ముంచావు అధ్యక్షా? ఈయనని ముంచామా అధ్యక్షా? ఈయనని బ్రతిలాడి పార్టీలోకి రా తమ్ముడు అని, వస్తే భవిష్యత్తులో ఈ పార్టీకి నువ్వు ఆశాకిరణమవుతావని చెప్పానో లేదో గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పమనండి అధ్యక్షా. ఎందుకు టార్గెట్ చేస్తున్నారు, ఏం మోసం చేశాము. సబితక్క పొద్దున ఒక మాట మాట్లాడుతుంది అని ఎన్నికల సమయంలో కూడా నా నియోజకవర్గంలో కూడా ఈ విధంగా అన్నారు. ఏం మాట్లాడాము పొద్దున ఒకమాట, రాత్రి ఒకమాట. ఎవరిని అవమానిస్తున్నారో, ఎందుకు అవమానిస్తున్నారో ఒక్కసారి ఆలోచించండి ముఖ్యమంత్రిగారూ. ఎందుకు కక్ష పెట్టుకున్నారు? ప్రతిసారి టార్గెట్ చేస్తున్నావు. ఆడబిడ్డలము ఏం మోసం చేశాము? ఆ మాటలను విత్‌డ్రా చేసుకోవాలి అధ్యక్షా.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్**:- ప్లీజ్ కూర్చోండమ్మా కూర్చోండి. గౌరవ ముఖ్యమంత్రి గారు, సభా నాయకులు మాట్లాడతామంటే, ఇవ్వవద్దంటే ఎలా?

**శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి**:- ప్రజా జీవితంలో ఉన్నప్పుడు వ్యక్తిగత సంభాషణ ఉంటుంది, ప్రజా జీవితంలో చర్చ ఉంటుంది. నిన్ను కాంగ్రెస్ పార్టీలోకి రమ్మన్నాను, లీడర్ అవుతావని చెప్పాను, పార్టీకి, నీకు భవిష్యత్తు ఉంటుందని చెప్పానని సబితక్క ఈరోజు చెప్పింది. అది వాస్తవం. ఈ విషయం మా ఇద్దరి మధ్యలో వ్యక్తిగతంగా జరిగింది. వ్యక్తిగతంగా జరిగిన చర్చను ఈరోజు సబితక్క సభలో పెట్టింది కాబట్టి, దీని కొనసాగింపుగా జరిగిన చర్చలను నేను కూడా సభలోనే చెప్పాలి. వారి మాట విశ్వసించి సొంత అక్కగా భావించి కుటుంబ సంబంధాల నేపథ్యంలో, ఇతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో నేను కాంగ్రెస్ పార్టీలో ఆనాడు తెలుగు దేశం పార్టీ .....,

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా సభను ఆర్డర్‌లో పెట్టండి సార్. వాళ్లని కూర్చోబెట్టండి. వారు మాట్లాడేటప్పుడు వారు లేచి మాట్లాడుతారు. కూర్చోమనండి, వారిని కూర్చోబెట్టండి అధ్యక్షా.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- మీరు గౌరవ సభ్యులు. సభ్యులు అడిగిన దానికి సమాధానం అయితే ఇవ్వాలి కదా.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సభా నాయకులు మాట్లాడుతున్నప్పుడు కనీస గౌరవంతో కూర్చోవాలి, హౌజ్ ఆర్డర్‌లో ఉండాలి. అనేక సందర్భాలలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. వారికి అనుమానాలుంటాయి. సభా నాయకులు When he is on the legs..

**1.00 ము.** అధ్యక్షా, ప్రొసీజర్ పరంగా గానీ, ఈ రోజు సాంప్రదాయం ప్రకారం గానీ, సభా నాయకుడు నిలిచినపుడు సభను ఆర్డర్‌లో పెట్టాల్సిన ధర్మం అందరిపై ఉంటుంది అధ్యక్షా. హౌస్‌కి తప్పకుండా డైరెక్షన్ ఇవ్వండి. వారికి అంత ఇంట్రస్ట్ లేకపోతే వెళ్ళిపోమనండి. ఏంది అధ్యక్షా? ప్రతి సందర్భంలో కూడా

**శ్రీ జి.జగదీశ్ రెడ్డి**:- (మైక్ లేకుండా) అధ్యక్షా సభను ఆర్డర్‌లో పెట్టి వారికి మైక్ ఇవ్వండి.

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- ఎవరూ పేరు తీయలేదని చెప్పారు. సార్ ఎవరు పేరు తీయలేదు. ఎందుకు ఉలిక్కి పడుతున్నారు అధ్యక్షా.

**మిస్టర్ స్పీకర్**:- మైక్ ఇస్తాను, కూర్చోండి మీరు.

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, ఎవరు పేరు తీయలేదు. ఈ రోజు ఎవరు పేరు తీయలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రోజు పార్లమెంట్ సభ్యుడిగా,

(అంతరాయం)

శాసన సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచారు. అదొక స్పష్టతతో ఈ రోజు అసెంబ్లీలో రికార్డులో రావాలి. వారు ఈ రోజు మేము కూడా చెప్తున్నాము. సభా నాయకుడు నిల్చున్నప్పుడు సభా సాంప్రదాయం అనేక సందర్భాల్లో చూసినప్పుడు.., మేము కూడా అపోజిషన్‌లో ఉన్నాము. సభా నాయకుడు మాట్లాడుతున్నప్పుడు

(అంతరాయం)

ఏం మాట్లాడుతున్నారు. ఇదేం సార్. ఇదేం సార్ ఇది.

**శ్రీ జి.జగదీశ్ రెడ్డి**:- (మైక్ లేకుండా) ఎక్కువ తక్కువ మాట్లాడకు కూర్చో నువ్వు. నువ్వు కూర్చో.

(అంతరాయం)

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, అరే! ఏం మాట్లాడుతున్నారు సార్. లెజిస్లేటివ్ మంత్రిగా నాకు పూర్తి స్థాయిలో నాకున్న ప్రివిలేజ్‌ను కూడా వారు ప్రశ్నిస్తున్నారు అధ్యక్షా. ఏం మాట్లాడుతున్నారు. నేను అప్పీల్ చేస్తున్నాను. మేము అప్పీల్ చేస్తున్నాము. సభా నాయకుడు మాట్లాడుతున్నప్పుడు రెచ్చగొట్టే విధంగా వారి..

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల అంతరాయం)

**మిస్టర్ స్పీకర్** :- మీరు రెచ్చగొట్టకండి. జగదీశ్ రెడ్డి గారూ, వెళ్లి కూర్చోండి సభా మర్యాదలను కాపాడండి. కూర్చోండి. కేటీఆర్ గారు కూర్చోండి.

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, సార్, రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. నేను చెప్తున్నాను. సభా నాయకుడు నిల్చోని మాట్లాడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు హౌస్ ఆర్డర్‌లో ఉండాల్సిందే అధ్యక్షా. కొత్త సంప్రదాయాన్ని సృష్టిస్తే, తప్పకుండా మేము కూడా రిజల్యూషన్ మూవ్ చేస్తాము. దానిపై కార్యక్రమాలు మొదలుపెట్టండి.

(అంతరాయం కొనసాగుతోంది)

**శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి**:- స్పీకర్ సార్, 2018 శాసన సభ ఎన్నికల్లో...,

**మిస్టర్ స్పీకర్** :- కూర్చోండి. జగదీశ్ రెడ్డి గారూ, ఇది మంచి పద్ధతి కాదు కూర్చోండి. కూర్చోండి.

**శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి**:- స్పీకర్ సార్, 2018 శాసన సభ ఎన్నికల్లో నేను కొడంగల్ శాసన సభలో ఓడిపోయిన తరువాత, 2019 పార్లమెంట్ ఎన్నికలు వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ నన్ను పార్లమెంట్‌కు పోటీ చేయమని అన్నప్పుడు, ఇదే సబితక్కనన్ను ఇంటికి పిలిచి.. నువ్వు మల్కాజ్‌గిరి నుండి పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చెయ్యి, ఎన్నికల్లో నీకు అండగా నిలబడతానని..,

(అంతరాయం)

నాకు మాటిచ్చి, పార్టీ నన్ను ఎంపి అభ్యర్థిగా డిక్లేర్ చేసిన మరుక్షణం టిఆర్ఎస్ వారితో మాట్లాడి ఆ పార్టీలో చేరింది అధ్యక్షా. తమ్ముడిగా నన్ను పిలిచి, మల్కాజ్‌గిరి నుండి పార్లమెంట్‌లో పోటీ చేయమని నన్ను ప్రోత్సహించి, పార్టీ నన్ను ఎన్నికల్లో అభ్యర్థిగా నిర్ణయించిన తరువాత కేసీఆర్ మాయ మాటలకు, అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి టిఆర్ఎస్ పార్టీలో చేరి మంత్రి పదవీ పొంది తమ్ముడిని మోసం చేసింది. కాబట్టే, ఈ రోజు అది నమ్మవద్దని కేటీఆర్ గారికి చెప్పిన అధ్యక్షా. ఇది నిజమా కాదా సబితక్కను గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి. నన్ను మల్కాజ్‌గిరి నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చెయ్యి, నిన్ను గెలిపించుకుంటానని చెప్పి, నేను ఎన్నికల్లో నిలబడడం డిక్లేర్ అయిన తరువాత కాంగ్రెస్‌ను వదిలేసి, టిఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి పొంది ఈ రోజు వచ్చి మాకు నీతులు చెబితే, మేము అమాయకులమా అధ్యక్షా. ఈ రోజు వారి పేరు తీసుకోలేదు. వారి పేరు తీసుకోక పోయినా మీరు వారికి అవకాశం ఇచ్చారు. వారికి అవకాశమిచ్చినందుకు నేను అభ్యంతరం చెప్పలేదు. ఇంకేమైనా చర్చ ఉంటే, కొత్త గవర్నర్ గారు వస్తున్నారు. ఎయిర్‌పోర్టుకు వెళుతున్నాను గవర్నర్ గారిని రిసీవ్

చేసుకోవడానికి. మళ్ళీ వెనక్కి వచ్చి నేను అన్నింటికి సమాధానం చెప్తాను. మా డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారు అప్పటివరకు సభను నడుపుతారు. కొత్త గవర్నర్ గారిని రిసీవ్ చేసుకొని రాజ్‌భవన్‌లో విడిచిపెట్టి సభలోకి వస్తాను. అందరికీ కలిపి సమాధానం చెప్తాను. ధన్యవాదాలు అధ్యక్షా.

(ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి .. మహిళల పట్ల ముఖ్యమంత్రి గారి అహంకార వైఖరి నశించాలి, వారు క్షమాపణ తెలపాలి.. అంటూ నినదించసాగారు.)

**మిస్టర్ స్పీకర్** :- ఇది మంచి పద్ధతి కాదు. మీరు అవలంబిస్తున్న పద్ధతి మంచిది కాదు. మీరు మీ సీట్లలోకి పోతే మీరు ఏం అడిగితే అది చేస్తానని అంటున్నాను. మేడమ్ గారూ, మీరు మీ సీట్లలోకి పోతే మీరు ఏం అడిగితే అది చేస్తానని అంటున్నాను. మీరెందుకు వాళ్ళను రెచ్చగొడుతున్నారు. రెచ్చగొట్టుడేనా మన పని? కేటీఆర్ గారూ, రెచ్చగొట్టుడేనా మన పని? నేను మీకు రెండు గంటలు అవకాశం ఇచ్చాను. ప్రతిపక్షంగా రెండు గంటలు అవకాశం ఇచ్చాను. మీరు కూర్చోండి. మీ మాటా వింటాను కూర్చోండి. మీకు గౌరవం ఇస్తున్నాను. మీకు గౌరవం ఇచ్చి చెప్తున్న కూర్చోండి. ప్లీజ్ మీరు వెళ్ళి కూర్చోండి. మీరు వెళ్ళి కూర్చోండి మాట్లాడిస్తాను. జగదీశ్ రెడ్డి గారు ఇది మంచి పద్ధతి కాదు. జగదీశ్ రెడ్డి గారు మీ స్థానంలో కూర్చోండి.

(అంతరాయం)

డిప్యూటీ సిఎం గారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. మీరు కూర్చోండి. ఒక నిమిషం మాట్లాడతారు. మీరు కూర్చోండి. ఓపిక లేకపోతే ఎట్లా? రెండు గంటలు మీరు ఏం చెబితే అది వినుకుంటూ కూర్చున్నారు. అప్రాప్రియేషన్‌కు సంబంధం లేకున్నా వింటూ కూర్చున్నారు.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క** (మధిర):- అధ్యక్షా, సభను ఈ రకంగా నిన్నటి నుండి కావాలని తప్పుదోవ పట్టించి ఇష్టం వచ్చినట్లు డిక్టేట్ చేస్తా అంటే అది కరెక్ట్ కాదు. అధ్యక్షా. నేను అప్పీలు చేస్తున్నాను. దయచేసి కూర్చోండి. నేను మాట్లాడిన తరువాత సబితా ఇంద్రారెడ్డి గారికో, ఎవరికో మైక్ ఇవ్వండి. దయచేసి కూర్చోమనండి. నేను అప్పీల్ చేస్తున్నాను. దయచేసి కూర్చోండి. ఇక్కడేం అన్యాయం లేదు. దయచేసి కూర్చోండి.

**మిస్టర్ స్పీకర్**:- కేటీఆర్ గారూ, సబితా ఇంద్రా రెడ్డి గారికి మైక్ ఇస్తాను మీరు కూర్చోండి.

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా, ఇది సరైన సంప్రదాయం కాదు. ఏదో రకంగా సభను తొండిగా మా ఇష్టం వచ్చినట్లు అల్లరి చేస్తామంటే కరెక్ట్ కాదు. దయచేసి నేను పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి కూర్చోండి. ఒక్కనిమిషం అధ్యక్షా. దయచేసి కూర్చోండి. నేను మాట్లాడిన తరువాత వారికి మైకు ఇవ్వండి.

(అంతరాయం)

ఒకటే నిమిషం మాట్లాడతాను. దయచేసి కూర్చోండి. సబితా ఇంద్రా రెడ్డి గారు మాట్లాడింది చూశాను. చాలా ఆవేదనభరితంగా, బాధతో సభలో మాట్లాడుతుంటే చూసి సరే, వారి బాధ ఏంటో నేను కూడా మాట్లాడుదామని వచ్చాను. 2004కి ముందు వేరే పార్టీలో ఉన్నటువంటి సబితా ఇంద్రా రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని టికెట్ ఇచ్చి వారిని 5 సంవత్సరాలు మంత్రి చేసి, 2009లో మళ్ళీ టికెట్ ఇచ్చి మళ్ళీ మంత్రి చేసి ఒక దశాబ్ద కాలం అత్యంత ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోలు వారికిస్తే ఒక దశాబ్ద కాలంగా వారు మంత్రిగా పనిచేశారు. 2009 నుండి 2014 వరకు మంత్రిగా ఉన్నటువంటి సబితా ఇంద్రా రెడ్డి గారికి 2014 లో కూడా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. దురదృష్టమో అదృష్టమో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేదు . కాంగ్రెస్ పార్టీ బాగా ఆలోచన చేసి ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా ఒక సిఎల్‌పి లీడర్‌గా, ఒక ఎల్ఓపిగా సభకు ప్రతిపక్ష నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ పెద్ద హృదయంతో నన్ను ఆరోజు సిఎల్‌పిగా నిర్ణయించింది. ఒక దళిత వర్గానికి సంబంధించిన నన్ను ఒక సిఎల్‌పి లీడర్‌గా

చేసింది కాంగ్రెస్ పార్టీ. ఈ రాష్ట్ర చరిత్రలో ఒక దళితుడిని చేయలేదు అధ్యక్షా. మొట్టమొదటి సారి నన్ను చేసి అక్కడ కూర్చోబెడితే ఒక దశాబ్ద కాలంలో కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా పని చేసి, కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన సబితా ఇంద్రారెడ్డి గారు నా వెనక ఉండి నన్ను ఎల్ఓపిగా నిలబెట్టాల్సింది పోయి అధికారం కోసం ....., నాతో పాటు అనేక మంది నాయకులను తీసుకొని పోయి అమ్మా వెళ్ళకండి, మీరు పోతే ఎల్ఓపి స్టేటస్ పోతుంది, కాంగ్రెస్ పార్టీ పరువు పోతుంది, పది సంవత్సరాలు మీరు మంత్రిగా అనుభవించారు, ఇప్పుడు కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు, కాంగ్రెస్ పార్టీ మీకు ఏమి తక్కువ చేయలేదు, మీకు ఇంకా కావాలంటే చాలా చేస్తుంది, చివరికి మీ అబ్బాయికి కూడా పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది, ఇలా చేయబాకండి అని పదే పదే బ్రతిమలాడితే వారు చేసింది ఏంటి అధ్యక్షా?

1.10 మ. ఒక్కసారైనా మీరు ఆలోచన చేశారా? ఏమి ఆలోచనచేశారు, మీ అధికారం కోసం, మీ స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీ నిర్ణయం కాదని వెళ్లారు. ఈరాష్ట్ర చరిత్రలో ఎవరిని చేయని విధంగా నన్ను సిఎల్పీ లీడరును చేస్తే అది లేకుండా చేయడం కోసం పదిలిపెట్టి పోయి టీఆర్ఎస్ పార్టీలో చేరినవారు ఈ రోజు బాధపడుతున్నాను, ఆవేదన చెందుతున్నానంటే.. ఆవేదన చెందాల్సింది ఎవరు అధ్యక్షా, నేనా, కాంగ్రెస్ పార్టీనా, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామ్యవాదులా? ఎవరు అధ్యక్షా బాధ పడాల్సింది? వారా? ఇంకా ఏ ముఖం పెట్టుకొని ఈ సభా నాయకుడిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని పట్టుకొని ఇంకా మాట్లాడుతున్నారు, దేనికి మాట్లాడుతున్నారు అధ్యక్షా? మీరు ఏమి సాధించారని? పార్టీలు మారి, పరువు తీసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇంకా మాట్లాడుతున్నారు. బాధ పడుతున్నా, ఆవేదన చెందుతున్నానంటే.. బాధ పడాల్సింది ఎవరు అధ్యక్షా? ఇంకా ఏమి మాట్లాడు తున్నారు?

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

ప్రోగ్రెసివ్‌వాదులు, సామాజికపరివర్తనకోసమే పుట్టాం, సామాజిక పరివర్తన కోసమే పెరుగుతున్నామని చెప్పినటువంటి నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి బాధ పడుతున్నామంటున్నారు, ఎందుకు బాధ పడుతున్నారు మీరు? ఏంటి ఈ పద్ధతి, ఇది కరెక్ట్ కాదు అధ్యక్షా, దయచేసి వారిని కూర్చోమనండి. పార్టీలు మారి పది సంవత్సరాలు.. ఒక సంవత్సరం కాదు, అధికారాన్ని అనుభవించి, మేము బాధపడుతున్నాం, ఆవేదన చెందుతున్నామంటే ఇది కరెక్టు కాదు.

(వెల్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారు, డా.కల్వకుంట్ల సంజయ్ తదితర బీఆర్ఎస్ సభ్యులు సభా కార్యక్రమానికి అంతరాయం కలుగుజేస్తూ, సిఎం గారిని సభకు పిలిపించాలని డిమాండ్ చేయసాగారు.)

**మిస్టర్ స్పీకర్:-** మీరెళ్లి కూర్చుంటే నేను సిఎం గారిని పిలిపిస్తాను. సభను 10 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

**(The House, then adjourned at 1.13 p.m. for ten minutes)**

3.20 సా.

**(The House Re-assembled at 3:28 P.M. with Hon'ble Speaker in the Chair)**

**మిస్టర్ స్పీకర్**:- ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి, శ్రీమతి కోవా లక్ష్మీ తమ, తమ సీట్ల నుండి లేచి నిలబడి.. స్పీకర్ సార్ మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. మా ఆవేదన మీకు అర్థం కావడం లేదా? అని మాట్లాడారు.)

**మిస్టర్ స్పీకర్**:- ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు.

**శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్)**:- అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టినటువంటి బీఆర్ఎస్ పాలనను కాంగ్రెస్ ఆదర్శంగా తీసుకొని ఈ

పదేండ్ల చేదు అనుభవాలను కూడా గుణపాఠంగా తీసుకోకుండా...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి అంటూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, హౌజ్‌ని ఆర్డర్‌లో పెట్టండి.

**మిస్టర్ స్పీకర్**:- మహేశ్వర్ రెడ్డి గారు మీరు మాట్లాడండి.

3.30 సా. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**:- అధ్యక్షా, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టినటువంటి గత బీఆర్ఎస్ పాలననే కాంగ్రెస్‌కు ఈరోజు ఆదర్శంగా మారిందా? పదేండ్ల చేదు అనుభవాల నుండి ఇదేనా మనం నేర్చుకున్నదని అడుగుతున్నాను.

(బీఆర్ఎస్ మహిళా సభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి సునితా లక్ష్మారెడ్డి వాకిటి మరియు శ్రీమతి కోవ లక్ష్మి వెల్‌లోకి రావడం జరిగింది )

**మిస్టర్ స్పీకర్**:- మీరు మీ సీట్ల వద్దకు వెళ్లండి. Please Madam, please Madam. మీరు వెల్‌లోకి రావద్దు మేడమ్. మీరు వెళ్లండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ కె. తారక రామారావు, శ్రీ కె.పి. వివేకానంద్, శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ ముఠా గోపాల్, శ్రీ కాలేరు వెంకటేష్, శ్రీ గంగుల కమలాకర్, శ్రీ సంజయ్ కల్వకుంట్ల, శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి సునితా లక్ష్మారెడ్డి, శ్రీమతి కోవా లక్ష్మి తదితరులు..... వెల్‌లోకి వచ్చి సార్ మా మహిళా సభ్యురాలు సబితక్కకి మైక్ ఇవ్వండి సార్..... మైక్ ఇవ్వండి సార్ అని స్పీకర్ గారిని కోరడం జరిగింది.)

**మిస్టర్ స్పీకర్ :** ఇస్తాను మీరు కూర్చోండి. ఇస్తాను కానీ ఇప్పుడు ఇవ్వను. సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడినాకా ఇస్తాను. కెటిఆర్ గారు మీలాగా నేను మాట్లాడలేను. కానీ, ఇప్పుడు ఇస్తానా, ఎప్పుడు ఇస్తాను అనేది నేను చెబుతాను కదా.

**శ్రీ కె. తారక రామారావు** (మైకు లేకుండా) :- స్పీకర్ సార్ ఇది మంచిది కాదు. ఆయన తప్పు చేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం మంచిది కాదు. ముఖ్యమంత్రి అయినా, ప్రతిపక్ష నాయకులు అయినా మీరు మాకు బాస్. అవమానం మీకు. దయచేసి Mood of the House తీసుకోండి సార్.

**మిస్టర్ స్పీకర్:-** అక్బరుద్దీన్ ఓవైసీ సార్..

**SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA)**:- Hon'ble Speaker Sir, I request you to kindly bring the House in order because we also need to speak on the Appropriation Bills, and major opposition has also to speak. If the BRS Members want to have the mike to clarify their stand, Sir, the mike can be given to them and then we can continue the proceedings of the House. Sir, as per the rule position, if a Member's name is mentioned, then that Member has the right to clarify. Sir, let them clarify. Lastly, when Hon'ble Deputy Chief Minister saheb and the Leader of the House have spoken, that time they took the name of Sabitha Indra Reddy madam. So, she has the right to clarify because her name was mentioned. So, I think we should give her the mike and then let the proceedings of the House continue Sir. Everybody can get a chance. This is my opinion Sir. We have to have our right also Sir. We also need to speak on the Appropriation Bills and they also have the right. Let the mike be given to them, they will speak for a minute or two. Whatever clarification they want to have, they will have it, and then we can continue. Members from the BJP can speak, I can speak and CPI Member can also speak on the Appropriation Bills Sir. It is very important Sir.

**శ్రీ కె. తారక రామారావు**:- (మైకు లేకుండా) సార్ మూడ్ ఆఫ్ ది హౌజ్ తీసుకోండి. మిగతా పక్షాలను అడగండి.

**శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, ప్రభుత్వ పరంగా స్పష్టంగా ఈరోజు Leader of the House ప్రత్యేకంగా ఎవరి

పేరు తీయలేదు. వారి పేరు తీసిన తరువాత దానికి వారు ఆన్సర్ చెప్పడం జరిగింది. సభ్యులు మహేశ్వర్‌రెడ్డి గారికి మీరు సమయం ఇచ్చారు. మహేశ్వర్‌రెడ్డి గారు మాట్లాడదలచుకోకుంటే సభ్యులు డా. వివేక్ గారికి ఇవ్వండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ జి. వివేక్ వెంకట్‌స్వామి** (చెన్నూర్):- అధ్యక్షా, నాకు ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడటానికి సమయం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. మీ అందరికీ తెలుసు, పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఘోరంగా చేయడం జరిగింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

1992లో దేశంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పుడు, అప్పుడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి దేశ ఆర్థిక పరిస్థితిని సరిదిద్దడం జరిగింది.

(ప్రభుత్వ మెండి వైఖరి నశించాలి, ముఖ్యమంత్రి అహంకార పూరిత వైఖరి నశించాలి, మహిళలను అవమానించిన ముఖ్యమంత్రి వైఖరి నశించాలి, ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ – ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

ఆ యొక్క గొప్ప సంస్కరణలతో కాంగ్రెస్ పార్టీ కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆ నిర్ణయాల వల్ల మన దేశం అభివృద్ధి బాటలోకి రావడం జరిగింది. ఇంతకుముందు అందరూ ఒప్పుకున్నారు. కెటిఆర్ గారు కూడా ఒప్పుకున్నారు. ఏడు లక్షల కోట్ల రూపాయలు రుణాలు తీసుకోవడం జరిగిందని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. మా ప్రశ్న ఒక్కటే, తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు.....

( మహిళలను అవమానించిన ముఖ్యమంత్రి వైఖరి నశించాలి – అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

తెలంగాణ వచ్చినప్పుడు సుమారు కేవలం రూ. 70,000 కోట్లు అప్పు ఉన్నప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేయడం జరిగింది. అవి ఎక్కడ ఖర్చు పెట్టారో, దేనికి ఖర్చు చేశారో ఆలోచించాలని కోరుతున్నాను. కేవలం కమీషన్లు దోచుకోవడానికి, కాంట్రాక్టర్లను ఆర్థికంగా పైకి తీసుకురావడానికి, వారిని ధనికులను చేయడానికి ఆరోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ కాంట్రాక్టులను ఇవ్వడం జరిగింది. శ్రీమతి సోనియాగాంధీ గారు అప్పుడు తెలంగాణను ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. దాని ప్రకారమే 2014లో తెలంగాణను ఇవ్వడం జరిగింది.

అలాగే ఇప్పుడు కూడా మేము రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి వరంగల్‌లో రాహుల్ గాంధీ గారు మాట ఇవ్వడం జరిగింది.

(మహిళలను అవమానించిన ముఖ్యమంత్రి వైఖరి నశించాలి – అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

దాని ప్రకారంగానే గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు నిన్న మరియు జూలై 18న రెండు విడతలుగా లక్షా యాభై వేల రూపాయల లోపు రుణాలున్న రైతులకు రుణ మాఫీ చేయడం జరిగింది.

(నహీ చెలేగా, నహీ చెలేగా.. – వెల్‌లో ఉన్న ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నినాదాలు)

**3.40 సా.**

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'సార్, మా మహిళా సభ్యులు సబితక్కకి మైక్ ఇవ్వండి సార్, మైక్ ఇవ్వండి సార్' అంటూ గౌరవ సభాపతిని కోరుతుండడంతో సభకు అంతరాయం కలుగసాగింది).

వారు ఆగస్టు 15 లోపల రెండు లక్షల లోపున్న రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని మాటిచ్చారు. దాని ప్రకారంగానే రుణమాఫీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తామని చెప్పి, నాలుగు విడతలుగా ఐదు సంవత్సరాలపాటు రుణమాఫీ చేయడంతో, రైతుల రుణాలకు అయిన మిత్తీ కూడా కవర్ చేసుకోవడానికి రుణమాఫీ చేయలేదు. 2008లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రూ. 70 వేల కోట్లు

రుణమాఫీ చేసి, రైతులను ఆదుకోవడం జరిగింది. అలాగే ఇప్పుడు కూడా మన తెలంగాణ రైతులను ఆదుకోవడానికి రుణమాఫీ చేయడం జరుగుతోంది.

(ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, ముఖ్యమంత్రి అహంకారపూరిత వైఖరి నశించాలి, మహిళలను అవమానించిన ముఖ్యమంత్రి వైఖరి నశించాలి, ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ బిగ్గరగా పలు నినాదాలను ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు పదే పదే చేస్తుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

దానితోపాటు, రైతులను ఆదుకోవడానికి రైతు భరోసా కార్యక్రమం... ఇప్పటి వరకు 4 మీటింగులలో గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు రైతులతో సమావేశమై, ఈ రైతు భరోసా కార్యక్రమాన్ని ఎలా అమలుపరచాలనే విషయమై వారి అభిప్రాయాలను తీసుకున్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో రూ.80 వేల కోట్లు ఖర్చుపెట్టారు. దానిలో సుమారు రూ.33 వేల కోట్ల రూపాయలు రైతులకు పోకుండా కేవలం బ్యారెల్ ల్యాండ్స్ ఉండేవాళ్ళకు మాత్రమే పోవడం జరిగింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మహిళా సభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి మరియు శ్రీమతి కోవా లక్ష్మి గార్లు వెల్ లోనికి వచ్చి, నిశ్శబ్దంగా కూర్చున్నారు.)

(ఆ సందర్భంలో పోడియం వద్దనున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు తమ మహిళా సభ్యుల పేరు తీసుకున్నందున వారికి కనీసం 5 నిమిషాలు మాట్లాడేందుకు అవకాశమివ్వాలంటూ పదే పదే గౌరవ సభాపతిని కోరసాగారు)

**మిస్టర్ స్పీకర్**:- (పోడియం వద్ద నుండి నినాదాలు చేస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులనుద్దేశిస్తూ) మీరు ఇలా చేయడం సభకు గౌరవం కాదు. నేను మైకిస్తానని చెప్తున్నాను. దయచేసి, మీ మీ సీట్లకు వెళ్ళి కూర్చోండి. నేను మైకిస్తాను. దయచేసి, కూర్చోండి.

**శ్రీ జి. వివేక్ వెంకట్ స్వామి** :- కేసీఆర్ గారు ఎప్పుడూ కూడా కౌలు రైతుల గురించి పట్టించుకోలేదు. ఈసారి కౌలు రైతులకు కూడా రూ. 15 వేలు ఇచ్చేందుకు మన ముఖ్యమంత్రి గారు నిర్ణయించుకున్నారు.

**మిస్టర్ స్పీకర్**:- (పోడియం వద్ద నుండి నినాదాలు చేస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులనుద్దేశిస్తూ) ఇది మంచి ప్రాక్టీసుకాదు. కేటీఆర్ గారూ, నేను మేడమ్‌కు మైకిస్తాను. నేను మైకిస్తానని చెప్తున్నాను కదా! దయచేసి, మీ మీ సీట్లకు వెళ్ళి కూర్చోండి. నేను మైకిస్తాను. దయచేసి, కూర్చోండి.

(ఆ సందర్భంలో పోడియం వద్దనున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులందరూ 'ఓ...' అంటూ బిగ్గరగా అరవసాగడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**శ్రీ జి. వివేక్ వెంకట్ స్వామి**:- దానితోబాటు, రైతు కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు. పంట నష్టాన్నుంచి రైతులను ఆదుకోవడానికి ఇంతకు ముందు ఫసల్ బీమా ఇన్స్యూరెన్స్‌ను తీసుకోవాలని చాలామంది అడగడం జరిగింది. కానీ, ఆరోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఫసల్‌బీమా పథకాన్ని ఎక్కడా ఇంప్లిమెంట్ చేయలేదు.

(JANAB AKBARUDDIN OWAISI):

**శ్రీ జి. వివేక్ వెంకట్ స్వామి**:- ఈరోజు ఈ ప్రభుత్వం ఈ ఫసల్‌బీమా పథకాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి నిర్ణయం తీసుకుంటూ, రైతులు కట్టవలసిన బీమా ప్రీమియాన్ని కూడా ప్రభుత్వమే చెల్లించేందుకు ముందుకువచ్చింది. రైతులను ఆదుకోవడానికి ముందుకొచ్చినట్లుగా ఈ ప్రభుత్వం అన్ని రంగాలలోని బీద ప్రజలను ఆదుకోవడానికి పథకాలను కూడా తీసుకురావడం జరిగింది.

(ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, ముఖ్యమంత్రి అహంకార పూరిత వైఖరి నశించాలి, మహిళలను

అవమానించిన ముఖ్యమంత్రి వైఖరి నశించాలి, ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ బిగ్గరగా పలు నినాదాలను ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు పదే పదే చేస్తుండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

నేను ఎమ్మెల్యే అయిన తరువాత, చెన్నూరు నియోజకవర్గంలో పర్యటించినప్పుడు, అక్కడి ప్రజలందరూ కూడా విద్య, వైద్యానికి సంబంధించిన అనేక విషయాలని అడగడం జరిగింది. మనందరికీ తెలుసు, కొవిడ్ టైమ్‌లో కేసీఆర్‌గారి ప్రభుత్వమున్నప్పుడు, చాలామంది పుస్తెలతాళ్ళు అమ్ముకుని హాస్పిటల్ బిల్లులు కట్టడం జరిగింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచి ప్రజలను ఆదుకోవడం జరిగింది. దానితోబాటు, రూ. 10 లక్షల కన్నా ఎక్కువ హాస్పిటల్ బిల్లులు అయితే, వాళ్ళందరికీ కూడా చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవడం జరుగుతుంది.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల పలు నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది.)

అంటే, బీద ప్రజల హాస్పిటల్ ఖర్చులను భరించడానికి ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆరోజులలో కోవిడ్ టైమ్‌లో కేసీఆర్‌గారు పారాసెటమాల్ ఇస్తే కోవిడ్ పోతుందని చెప్పారు. కానీ, రూ. 3 లక్షలు, రూ. 4 లక్షల హాస్పిటల్ బిల్స్ కట్టుకుని చాలామంది నష్టపోవడం జరిగింది. ఈసారి రాజీవ్ ఆరోగ్యశ్రీలోకి 163 కొత్త వ్యాధులను కూడా తీసుకురావడం ద్వారా, హాస్పిటల్స్ ప్యాకేజీలో 20 శాతం ఛార్జెస్ పెంచడం ద్వారా బీద ప్రజలు ఎక్కడా కూడా నష్టపోకుండా వారికి మంచి వైద్యం అందేలా చూడాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కొనసాగింపు)

దానితోపాటు 7 వేలమంది నర్సుల ఎంప్లాయ్‌మెంట్‌ని రాష్ట్ర ప్రభుత్వం చేయడమూ, ఇంకా డాక్టర్లను కూడా ఎక్కువగా రిక్రూట్‌చేయడం ద్వారా బీద ప్రజలందరికీ వైద్యం అందేలా ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు చేయడం జరిగింది. అదేవిధంగా విద్యాశాఖలో కూడా రూ. 22 వేల కోట్లు కేటాయించడం జరిగింది. మన పిల్లలు మంచిగా చదువుకోవాలి, డా. బీ.ఆర్. అంబేద్కర్ గారు 'మంచిగా చదువుకోవాలనీ, మంచిగా చదువుకుంటే దానికే ఆర్థికంగా కంటే ఎక్కువ పవర్ ఉంటుందని' చాలాసార్లు చెప్పడం జరిగింది. డి.ఎస్సీ. ద్వారా 11 వేల మంది టీచర్లను రిక్రూట్‌చేసి, ఈ రాష్ట్రంలో విద్యను నేర్పించేందుకు మన రాష్ట్రప్రభుత్వం ముందడుగు వేయడం జరిగింది. దానితోపాటు 45 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు రూ. 100 కోట్లు కేటాయించారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ కె. తారక రామారావు ..సార్ మూడ్ ఆఫ్ ది హౌస్ తీసుకోండి. మిగతా పక్షాలను కూడా అడగండి, మాకు మైకివ్వండి సార్...అన్నారు)

**మిస్టర్ స్పీకర్**:- (పోడియం వద్ద నుండి నినాదాలు చేస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులనుద్దేశిస్తూ) అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడతామని మీరే చెప్పారు. నేను మైకిస్తాను, మీరు కూర్చోండి. దయచేసి, మీ సీట్లలోకి వెళ్ళి కూర్చోండి. అప్రాప్రియేషన్ బిల్లు చాలా ముఖ్యమైనదని కేటీఆర్ గారే చెప్పారు... మరి, ఈ ప్రాక్టీసు మంచిదా? మీరే ఆలోచన చేయండి.

(సార్ మూడ్ ఆఫ్ ది హౌస్ తీసుకోండి సార్ అంటూ పదే పదే బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ కె. తారక రామారావు గౌరవ సభాపతిని కోరసాగారు)

మీరు ఈ సభలో జెంటిల్‌మ్యాన్. ఈ విధంగా చేయడం మీకు న్యాయమనిపిస్తోందా? మీరు కూర్చోండి ముందు, మీరు కూర్చోండి.

**శ్రీ జి.వివేక్ వెంకట్ స్వామి**:- విద్యారంగంలో గర్ల్స్‌కు టాయిలెట్స్ కట్టాల్సిన అవసరముంది. నేను ఎంపీగా ఉన్నప్పుడు ఎంపీ లాడ్స్ ద్వారా మా పెద్దపల్లి నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ కట్టేందుకు నిధులు కేటాయించడం జరిగింది.

కాబట్టి, గర్ల్స్ టాయిలెట్స్ కొరకు ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దానివల్ల ఇంకా ఎక్కువగా బాలికలు పాఠశాలలకు, కాలేజీలకు వెళ్ళి.., తద్వారా వారికి కూడా మంచి విద్యావకాశాలందాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇరిగేషన్. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైనింగ్ పేరుతో..., అంతకు ముందు ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టును చేపట్టడం వల్ల కరీంనగర్, ఆదిలాబాద్, చేవెళ్ళ వరకు నీళ్ళొచ్చి రైతులకు మంచి జరుగుతుందనే ఉద్దేశంతో, అప్పట్లో రూ. 36 వేల కోట్లతో కాకా వెంకటస్వామి గారు ప్రాణహిత–చేవెళ్ళ ప్రాజెక్టును ప్రారంభం చేయడం జరిగింది. సుమారు రూ. 11 వేల కోట్లను కూడా ఆ ప్రాజెక్టు కొరకు ఖర్చు చేయడం జరిగింది. మరో రూ. 24 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆ ప్రాజెక్టుని పూర్తి చేస్తే, తుమ్మిడిహట్టి ద్వారా నీళ్ళు వచ్చే అవకాశమున్నప్పటికీ, కేవలం ఈ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కమీషన్లు దోచుకోవడానికి, ఈ ప్రాజెక్టుని రీడిజైన్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టడం జరిగింది.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల పలు నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది.)

కానీ, ఈ కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ కూడా, చేయవలసిన 1200 టీఎంసీల నీళ్ళకంటే తక్కువగా కేవలం 400 టీఎంసీల నీళ్ళను మాత్రమే పంప్ చేయడం జరిగింది. అంతేకాక, ఈ కాళేశ్వరం ప్రాజెక్టు వలన బ్యాక్‌వాటర్ వచ్చి చెన్నూరు, మంథని, మంచిర్యాల నియోజకవర్గాలలో రైతులు చాలా నష్టపోవడం జరిగింది. స్పీకర్ గారూ, కొద్దిగా హౌస్‌ని ఆర్డర్‌లో పెట్టండి. నేను తరువాత మాట్లాడతాను.

(పోడియం వద్ద గుమిగూడి ఉన్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు చప్పట్లు కొడుతూ బిగ్గరగా..

'నహీ చలేగా నహీ చలేగా – తానాషాహీ నహీ చలేగా' అంటూ పదే పదే చేస్తున్న నినాదాలు హోరెత్తడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది)

**శ్రీమతి దనసరి అనసూయ** :- సార్, వాళ్ళే పదేళ్ళ క్రితం అధికారంలోకి రాగానే రూల్స్ అన్నీ ఫ్రేమ్ చేసి, ఇక్కడికి రావొద్దు, కూర్చోవద్దు, ప్లకార్డులు పట్టొద్దని అన్నారు. కానీ, కౌశిక్‌రెడ్డి డైరెక్టుగా అసెంబ్లీలో ఫోటో తీసిండు. మరి ఇది వర్తించదా వాళ్ళకు? అదేవిధంగా, ముఖ్యమంత్రిగారు వాళ్ళ పేర్లు తీయలేదు. వెనక అన్నారు, బయట కావచ్చు, లోపల కావచ్చు, సభలో అని కూడా అనలేదు, వెనక అన్నాడు. దాన్ని పట్టుకొని వాళ్ళిష్టమొచ్చినట్లు చేస్తున్నారు. ఇదే...వీళ్ళు, మహిళా గవర్నరును ఎమ్మెల్సీ విషయంలో ఘోరంగా బూతులు మాట్లాడితే, అప్పుడు ఈ నాయకులు ఎందుకు క్షమాపణ చెప్పలేదు? ఎందుకు మాట్లాడలేదు?

(పోడియం వద్ద గుమిగూడి ఉన్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు చప్పట్లు కొడుతూ బిగ్గరగా పదే పదే చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

ఢిల్లీదాకా పోయి కమిషన్ ముందు అటెండయ్యి వచ్చిండు. ఒక మహిళా గవర్నరుని మాట్లాడితే..., మరి ఈ నాయకులెవరూ ఆరోజు మాట్లాడలేదు. ఎటుపోయింది? నన్ను కూడా మొన్న పట్టుకొని.., సమాచారలోపం అనలేదు, నాలెడ్జి లేదన్నారు. క్షమాపణ చెప్పిండా, అధ్యక్షా, వాళ్ళకొక తీరు, మాకొక తీరా అధ్యక్షా. అంటే, ఏంటిదిది? వాళ్ళిష్టమొచ్చినట్లు చేయొచ్చు. ఒక్కరోజైనా దాటి రానిచ్చారా మమ్మల్ని? చప్పట్లు కొడుతున్నారు, రోడ్ల మీద ఆటాడుతున్నారా? ఇది అసెంబ్లీయా మరోకటా? ఇష్టమున్నట్లు చేస్తారు. వీళ్ళ దురహంకారం చూసే ప్రజలు ఈడ కూర్చోబెట్టారు. అయినా కూడా బుద్ధి రాలేదు.

(చప్పట్లతో ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కొనసాగింపు)

3.50 సా. **మిస్టర్ స్పీకర్**:- Discussion is over, reply by Deputy Chief Minister.

('నహీ చలేగా నహీ చలేగా, తానాషాహీ నహీ చలేగా', అంటూ బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద చెప్పట్లు కొడుతూ, పలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మహిళా సభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి కోవా లక్ష్మి, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి గార్లు వెల్

ముందు ఫ్లోర్‌పై కూర్చొని నిరసన వ్యక్తపరుస్తూ సభకు అంతరాయం కొనసాగించారు.)

(ఎం.ఐ.ఎం. మరియు బీజేపీ పార్టీల సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి బిల్ పాస్ చేసే ముందు బిల్‌పై మాట్లాడే అవకాశమివాల్సిందిగా కోరారు)

**శ్రీ మల్లు భట్టి విక్రమార్క** :- అధ్యక్షా, ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేటటువంటి రూ.2,91,159 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైన ప్రజలంతా హర్షాన్ని వ్యక్తపరుస్తుంటే, అది చూసి తట్టుకోలేక పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సభా మర్యాదలు పాటించకుండా, సభా సాంప్రదాయాలు పాటించకుండా, సభలో విలువలు పాటించకుండా ఈ రకంగా వెల్‌లోకి వచ్చి అల్లరి చేస్తూ, గొడవ చేస్తూ, చప్పట్లు కొడుతూ ఈ సభ మర్యాదను మంటగల్పుతున్నందుకు నేను చాలా చింతిస్తున్నాను అధ్యక్షా. పదేళ్ళు అటు సి.ఎల్.పి. లీడర్‌గా, ఎల్.ఒ.పి.గా నేను అవతల కూర్చొని ఉన్నాను. అనేక అవమానాలు చేసినా, అనేకసార్లు మా మైక్ కట్ చేసినా, మా గొంతు నొక్కినా, ఏ ఒక్క రోజు కూడా వెల్‌లోకి వచ్చి ఈ రకంగా మేము ప్రవర్తించలేదు. ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? ప్రజా వ్యతిరేకంగా తయారైనటువంటి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మరొకసారి నేను విజ్ఞప్తి చేస్తున్నాను, దయచేసి మీరు కూర్చోండి, ఇంకా చాలా విషయాలు చెప్పాలి. మీకు చెప్పి చెప్పి అలిసిపోయి గొంతు పోతోంది అధ్యక్షా.

('ఉప ముఖ్యమంత్రిగారు తక్షణమే క్షమాపణ చెప్పాలి', 'మహిళలను కించపరచిన ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి' అంటూ బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు)

## THE TELANGANA APPROPRIATION (No.2) BILL, 2024 (L.A. BILL No.5 OF 2024)

**MR. SPEAKER:-** I shall now request the Minister for Finance to move the Motion for Consideration of the Bill.

**SRI MALLU BHATTI VIKRAMARKA , DEPUTY CHIEF MINISTER (FINANCE & PLANNING, ENERGY):-** Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, No.2 Bill , 2024, (L.A. Bill No.5 of 2024) be taken into Consideration."**MR. SPEAKER:-** Motion moved. The question is:

"That the Telangana Appropriation Bill, No.2 Bill , 2024, (L.A. Bill No.5 of 2024) be taken into Consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

"Ayes have it, Ayes have it"

The Motion is carried and the Bill is Considered.

## CLAUSES 2 & 3, THE SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

**MR. SPEAKER:-** I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 & 3, he Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2&3 , the Schedule, Clause 1, Enacting Formula and Long Title" do stand part of the Bill.

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

"Ayes have it, Ayes have it"

The Motion is carried and "That the Clauses 2 & 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title" do stand part of the Bill.

**MR. SPEAKER:-** I shall now request the Minister for Finance to move the Motion for passing the Bill.

**SRI MALLU BHATTI VIKRAMARKA, DEPUTY CHIEF MINISTER (FINANCE &PLANNING, ENERGY):-** Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) BILL, 2024 (L.A. Bill No.5 of 2024) be passed."

**MR. SPEAKER:-** Motion moved. The question is:

"That the Telangana Appropriation (No.2) BILL, 2024 (L.A. Bill No.5 of 2024) be passed."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

"Ayes have it, Ayes have it"

The Motion is carried and the Bill is passed.

## వాయిదా ప్రతిపాదన

శ్రీ కూనంనేని సాంబశివరావుగారు.. రాష్ట్రవ్యాప్తంగా రంగారెడ్డి జిల్లా పెద్దంబర్‌పేట్, కుంట్లూరు, మేడ్చల్‌జిల్లా, వరంగల్ జిల్లా, హన్మకొండ, నర్సంపేట, పరకాల, జనగామ, చెన్నారావుపేట, ఎల్కతుర్తి, భూపాలపల్లి మండలాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఇళ్ళు లేని నిరుపేదలందరికీ పట్టాల మంజూరు గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరిస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

గురువారం ఆగష్టు 1వ తేదీ, 2024న ఉదయం గం.10.00లకు తిరిగి సమావేశమగుటకు సభను వాయిదా వేస్తున్నాను.

**(గురువారం, ఆగష్టు 1, 2024వ తేదీన ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమగుటకు సభ సాయంత్రం 3.55 గంటలకు వాయిదా వేయబడింది).**

***

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."